తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA,NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 130, పేజీలు : 12 వెల : 6.50





ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


మణిపూర్ బిజెపి ఎమ్మెల్యే ఇంటిపై బాంబు దాడి 5లో

అక్రమ బొగ్గు గని కూలి ముగ్గురు మృతి

# ఉద్యోగులే కీలకం



## వారు ప్రభుత్వంలో భాగస్వాములు

## వారి సహకారంతోనే ప్రజలకు సంక్షేమం

## ఉద్యోగులతో భేటీలో సిఎం జగన్

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:**ప్రభుత్వం సంక్షేమ పథకాలను విజయవంతంగా ముందుకు తీసుకుని వెళ్తున్నామంటే అందుకు ఉద్యోగులు అందిస్తున్న సహకారమే కీలకంగా నిలిచిందని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రభుత్వ నిర్వహణలో ఉద్యోగులు భాగస్వాములన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రభుత్వంనుంచి జరగాల్సిన మంచి ఏదైనా ఉద్యోగులకు చేస్తామన్నారు. ఉద్యోగులు బాగుంటేనే ప్రజలు బాగుంటారని విశ్వసించిన ప్రభుత్వం తమదన్నారు.మీ మనసులో కష్టం ఉండకుండా చూడాలన్నదే తమ ఉద్దేశం ఉన్నారు. ప్రతి ఉద్యోగి చిరునవ్వుతో ఉండాలన్నారు. తాడేపల్లిలోని సీఎం జగన్ మజిలీ కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఆయనను కలుసుకున్నారు.కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్,జీపీఎస్ ప్రకటించడం పట్ల వారు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులతో సీఎం జగన్ సమావేశమయ్యారు.వారితో ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల విషయంలో రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను 60రోజుల్లోగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం అందరి సంక్షేమానికి కృషిస్తోందన్నారు.ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వం కీలక లక్ష్యమన్నారు.ఉద్యోగుల ప్రభుత్వాన్ని అన్ని పరిస్దితుల్లోను అండగా నిలుస్తున్నారన్నారు.సంక్షేమ కార్యక్రమాలను అడ్డంకులు లేకుండా ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు.వారికి ప్రభుత్వం అభినందనలు తెలుపుతుందన్నారు.వారి సమస్యలు పరిష్కరించడం తమ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.ఎన్నికల సమయంలో తాను వాగ్దానం చేసినట్లు ఉద్యోగుల సమస్యలపై పూర్తి దృష్టి పెట్టామన్నారు.సీపీఎస్ పెన్షన్ విధానం వలన ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ పాదయాత్ర సందర్భంలో తాను విన్నానన్నారు. వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీని ఇచ్చానన్నారు.సీపీఎస్‌ను రద్దు చేస్తే,పాత పెన్షన్ విధానానికి సమాంతరమైన విధానాన్ని అమల చేయాలని భావించామన్నారు.అందుకే పెన్షన్‌తో సహా కొన్ని సమస్యలు పరిష్కారాల కోసం రెండేళ్ళుగా తపన పడ్డామన్నారు.గతంలో ఎవ్వరు కుడా ఈ సమస్యలకు పరిష్కారం చూపించడానికి తపనపడ్డ సందర్భాలు లేవన్నారు. ఉద్యోగులకు పరిష్కారం దొరకాలి,అంతే కాకుండా భావితరాలకు కుడా దృష్టిలో ఉంచుకుని ఆ పరిష్కారం ఉండాలనుకున్నామన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకుని జీపీఎస్ విధానాన్ని తీసుకుని వచ్చామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల జీవన ప్రమాణాలను కుడా నిలబెట్టేదిగా జీపీఎస్‌ను రూపొందించామన్నారు. 62 యేళ్ళకు రిటైర్ అయితే 82 యేళ్లలో కూడా అదే ≫2



శుక్రవారం గుంటూరులో అల్ట్రా, టిఫా స్కానింగ్ సేవలను ప్రారంభించిన మంత్రి రజని

## 'ఆరోగ్యశ్రీ' ద్వారా గర్భిణులకు

# అల్ట్రా స్కానింగ్ ఉచితం

### గుంటూరు నుంచి ప్రారంభించిన ఆరోగ్య మంత్రి రజని

**గుంటూరు, జూన్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల్లో గర్భిణీలకు అల్ట్రా, టిఫా స్కానింగ్ సేవలు ఉచితంగా అందిస్తున్నామని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి విడదల రజని అన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చబడిన రెండు అల్ట్రాసౌండ్, ఒక టిఫా స్కాన్ గర్భిణీలకు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా గుంటూరులోని వేదాంత ఆసుపత్రి నుంచి మంత్రి రజనీ, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ నివాస్, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్టు సిఇఒ హరింధర్ ప్రసాద్,ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధర్‌తో కలిసి ప్రారంభించారు. తొలుత మంత్రి గర్భిణీలకు, అల్ట్రా,టిఫా స్కానింగ్ సేవలను అధికారికంగా ప్రారంభించారు. స్కానింగ్‌లు చేస్తున్న తీరును దగ్గరుండి పరిశీలించారు.గర్భిణీలతో ప్రత్యేకంగా ముచ్చటించారు. వారికి పౌష్టికాహార కిట్‌లను అందించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రజని మాట్లాడారు. ఎంతో ఖరీదైన ఈ సేవలను ఇప్పటి వరకు రోగులు డబ్బులు చెల్లించి చేయించుకోవాల్సి ఉండేదని, ఇపుడు ప్రభుత్వమే ఈ ఖర్చును భరిస్తుందని తెలిపారు. యేటా 64వేల మందికిపైగా టిఫా స్కానింగ్ అవసరం ఉంటుందని భావిస్తున్నామన్నారు.అందుకు దాదాపు రూ.7కోట్లు ఖర్చవుతుందని, ఆ మొత్తాన్ని ఇకపై ప్రభుత్వంమే భరిస్తుందని అన్నారు.. ఈ రాష్ట్రంలో పేద రోగులకుసిఎం జగన్ ఎంతో మేలు చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలోకాన్పులకు ఆరోగ్యశ్రీ వర్తించేదికాదని, ఇపుడు ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని ≫2



# అమరావతే ఏకైక రాజధాని

### అధికారంలోకి రాగానే నిర్మాణ పనులు: చంద్రబాబు

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఏకైక రాజధానిగానే కొనసాగుతుందని విషయంలో ఎవ్వరు ఆందోళన పడనవసంలేదని ఏపీ విపక్షనేత నారా చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మళ్లీ తెలుగుదేశం అధికారంలోకి వస్తోందన్నారు.అధికారం రాగానే రాజధాని నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగిస్తామని స్పష్టం చేసారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఐటీడీపీ కార్యకర్త సదస్సును నిర్వహించారు.ఈ సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన ప్రతి విషయం చాలా విలువైందన్నారు. ప్రతి ఒక్కరికి వీటిని చేరువ చేయాలని ఐటీడీపీ కార్యకర్తలకు సూచించారు. ప్రజలకు పార్టీ సిద్దాంతాలను చేరవేసే విధానం మారుతోందన్నారు. ఐ-టీడీపీ ఆర్గనైజెషన్ పనితీరు బాగుందని కితాబిచ్చారు. ఏ సందేశమైనా కార్యకర్తలకు వెంటనే చేరిపోతుందన్నారు.పార్టీ సభ్యత్వ నమోద కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించారన్నారు.ఐటీడీపీ కృషి వల్ల 21లక్షల మంది సభ్యత్వం నమోదైందని ప్రశంసించారు. ఏ కంటెంట్ ఎవ్వరికి పంపాలో వారికి చేరేలా కృషి చేస్తున్నారన్నారు.18నుంచి 59యేళ్ళ మహిళలకు ఆడబిడ్డ నిధి ప్రకటించామన్నారు. అమ్మకు వందనం పథకం కింద రూ.15000లు ≫2

# మరింత ముందుకు నైరుతి

### మూడు రోజుల పాటు వర్ష సూచన

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** కేరళలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు కదులుతున్నాయి. రాబోయే 12 గంటల్లో దేశంలోని పలు ప్రాంతాల్లోకి రుతుపవనాలు ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. మరో నాలుగు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ≫2

# విద్యార్థులపైనే దేశభవిష్యత్

## టెక్నాలజీకి అనుగుణంగా ముందున్న సవాళ్లను అధిగమించాలి

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపు



శుక్రవారం గుంటూరు ఆర్వీఆర్ అండ్ జెసి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**గుంటూరు విద్య, జూన్9, ప్రభాతవార్త:** దేశ భవిష్యత్ విద్యార్థుల మీదనే ఆధారపడి ఉందని, అందుకు విద్యార్థులు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ ముందున్న సవాళ్లను అధిగమించాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. శుక్రవారం ఆర్‌విఆర్ అండ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కళాశాల 8వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ పాల్గొన్నారు. కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, అంకుర పరిశ్రమల స్థాపనలో ప్రపంచంలోనే భారతదేశం 3వ స్థానంలో నిలవటం ఆనందదాయక మన్నారు. ప్రథమ స్థానానికి చేరే విధంగా విద్యార్థులు కృషిచేయాలన్నారు. ప్రపంచం వేగంగా ముందుకు దూసుకుపోతున్న తరుణంలో భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాల్లో చాటే విధంగా విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. విద్యార్థులు మాతృభాషను ≫2

## వివేకానంద రెడ్డి హత్య కేసు

# భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ డిస్మిస్

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి సిబిఐ కోర్టు డిస్మిస్ చేసింది. ఈ మేరకు శుక్రవారం నాడు సిబిఐ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గత ఏప్రిల్ నెల 16వ తేదీన భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు కడపలో అరెస్టు చేయడం తెలిసిందే. అంతకు ముందు పలుమార్లు ఆయనను సిబిఐ విచారించడం విదితమే. అప్పటి నుంచి చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా వున్న భాస్కర్ రెడ్డి వివేకా హత్య కేసులో ఏ7గా వున్నారు. విచారణ తరువాత భాస్కర్ రెడ్డిని ఎ8గా మార్చారు. అయితే తనను అకారణంగా సిబిఐ అరెస్టు చేసిందని, తన ఆరోగ్య కారణాల రీత్యా బెయిల్ మంజూరు చేయాలని భాస్కర్ రెడ్డి గత వారం సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే భాస్కర్ రెడ్డి బెయిల్ పిటి షన్‌ను సిబిఐ తరపు న్యాయవాదులు విబేధించారు. ఈ కేసులో భాస్కర్ రెడ్డి కీలక నిందితుడని, ఆయనకు అన్ని విషయాలు తెలుసునని, కేసు విచారణ కీలకదశలో వున్న తరుణంలో భాస్కర్ రెడ్డికి బెయిల్ ఇవ్వడం మంచిది కాదని, ఒకవేళ బెయిల్ లభిస్తే సాక్ష్యాలు తారుమారయ్యే ప్రమాదం వుందని సిబిఐ తరపు న్యాయవాదులు వాదించారు. ఇదే అభిప్రాయాన్ని వివేకా తనయ డాక్టర్ సునీతారెడ్డి తరపు న్యాయవాదులు కూడా వెల్లడించారు. దీనిపై భాస్కర్ రెడ్డి, సిబిఐ, సునీతా రెడ్డి తరపు న్యాయ వాదుల వాదనలు గత వారం విన్న సిబిఐ కోర్టు తీర్పును శుక్రవారానికి వాయిదా వేయడం తెలిసిందే. కాగా భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై తీర్పు విషయమై శుక్రవారం ఉదయం నుంచి ఉత్కంఠ నెలకొంది. ఈ పిటిషన్‌పై సిబిఐ కోర్టు సిబిఐ తరపు న్యాయవాదుల వాదనలు, వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి తరపు న్యాయవాదుల వాదులతో ఏకీభవించి భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. భాస్కర్ రెడ్డికి బెయిల్ ఇవ్వరాదన్న సిబిఐ వాదనలతో పాటు సునీతా రెడ్డి తరపు న్యాయవాదు ల వాదనలతో ఏకీభవిం చినట్లు సిబిఐ కోర్టు స్పష్టం చేసింది.

**అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్‌పై సుప్రీం కోర్టులో సునీతా రెడ్డి సవాల్: మంగళవారా నికి విచారణ వాయిదా:** ఇదిలావుండగా వివేకా హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని ≫2

# రూ.8వేల కోట్లతో వైద్య కళాశాలలు

### అందుబాటులోకి రానున్న 750 ఎంబిబిఎస్ సీట్లు: ఎం.టి.కృష్ణబాబు

**విజయనగరం, జూన్ 9 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైద్య కళాశాలల్లో అన్ని రకాల ఆధునిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు చెప్పారు. రాష్ట్రంలో సుమారు రూ.8వేల కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాలలను దశలవారీగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. తొలివిడతగా నిర్మిస్తున్న విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల వైద్య కళాశాలలను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాలకు అనుగుణంగా జులై 15 నాటికే ఈ కళాశాల తరగతి గదుల నిర్మాణ పనులను పూర్తి చేసి, ఆగస్టు నాటికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎపిఎంఎస్ఐడిసి ఎండి మురళీధరరెడ్డి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఇతర అధికారులతో కలిసి, విజయనగరం గాజులరేగ వద్ద నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల పనులను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మీడియాతో మాట్లాడుతూ వైద్య,ఆరోగ్య రంగంలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని చెప్పారు. ప్రతీ పార్లమెంటు నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ వైద్య కళాశాల ఉండాలన్నదే ప్రభుత్వ నిర్ణయమని చెప్పారు. దీనిలో భాగంగా తొలివిడత ఐదు కళాశాలలను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తున్నామని చెప్పారు. వీటిలో నాలుగు కళా శాలలకు ఇప్పటికే అనుమతి లభించిందని, రాజమండ్రి వైద్య కళాశాలకు మాత్రం కొద్ది రోజుల్లో అనుమతులు రానున్నాయని తెలిపారు. పాడేరు, పులివెందుల, ఆదోని వైద్య కళాశాలలు 2024-25 విద్యా సంవత్స రంలో, మరో 9వైద్య ప్రభుత్వ వైద్య కళాశాలలు 2025-26లో ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్రతీ ఆసుపత్రికి అవసరమైన అన్ని రకాల వసతులతో పాటుగా, లక్షా, 20వేల చదరపు అడుగుల విస్తీర్ణం గల భవన సముదాయం, 330 పడకలతో నిర్వహణలో ఉన్న ఆసుపత్రి కావాలన్నారు. కొత్తగా ప్రారంభం కానున్న ఐదు వైద్య కళాశాలల వల్లరాష్ట్రంలో అదనంగా 750ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులోకి ≫2




VISAKHAPATNAM: VARUN MOTOR: 9966739777 | JAYABHERI: 8919907003, 7780636899 | PENDURTHI: VARUN MOTOR: 7799224440 | GAJUWAKA: VARUN MOTOR: 9642225148 | MURALINAGAR: VARUN MOTOR: 9885555857 | SRIKAKULAM: VARUN MOTOR - PEDDAPADU: 8886521999 | VIZIANAGARAM: JAYABHERI-BALAJI JUNCTION: 8886662205 | RAJAHMUNDRY: SB MOTOR: 9701681124 | VARUN MOTORS: 9885808444 | KAKINADA: SB MOTOR: 8886661920.



శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఉద్యోగుల సంఘ నాయకులతో సమావేశమైన సీఎం జగన్

# ఉద్యోగులే కీలకం

స్థాయిలో జీవన ప్రమాణాలు ఉండాలన్నారు.అందుకే ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకుని డీఆర్లు ఇచ్చేలా జీపీఎస్ పొందుపరిచామన్నారు.ఉద్యోగులకు న్యాయం జరగాలన్నారు. మరో వైపు నడవలేని పరిస్థితులు కూడా రాకుండా ఉండాలన్నారు. సీపీఎస్‌లో లేనివి జీపీఎస్‌లో ఉన్నాయన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపైనా కూడా మంచి ఆలోచన చేసామన్నారు. సుప్రీం కోర్టు తీర్పులను కూడా పరిగణనలోకి తీసుకున్నామన్నారు.ఉద్యోగులకు మంచి చేయాలన్న ఆలోచనతో అడుగులు ముందుకేసామన్నారు.వైద్య విధాన పరిషత్ ఉద్యోగులను కూడా ప్రభుత్వంలో విలీనం చేసామన్నారు.వారి సమస్యలకు పరిష్కారం చూపించే దిశగా చాలా చర్యలు తీసుకుంటున్నారు.సుదీర్ఘకాలం నుంచి పర్మినెంట్ కోసం ఎదురు చూస్తున్న 10వేల మందికిపైగా కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించామన్నారు. క్రమం తప్పకూడదనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని 12 పీఆర్సీకి అమలుకు సంబంధించి చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఉద్యోగులు వైద్య ఆరోగ్య సేవలు విస్తృతం చేస్తున్నామన్నారు. గ్రామ సచివాలయాల ఉద్యోగుల విషయంలోనూ ప్రభుత్వం ఒక క్రమ విధానాన్ని అమలు చేస్తోందన్నారు.ఈ సమావేశంలో సీఎం జగన్ ఉద్యోగుల సమస్యల పట్ల తీసుకుంటున్న శ్రద్ధకు పలు ఉద్యోగ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఆయా శాఖల్లో ముఖ్యంగా వైద్య ఆరోగ్య రంగంలో సీఎం జగన్ తీసుకున్న సంస్కరణలు గత నాలుగు దశాబ్దాలుగా ఎవ్వరు తీసుకోలేదన్నారు.డీపీ పెంపు తదితర శాఖల్లో సీఎం తీసుకున్న చర్యలు హర్షణీయం అన్నారు.ఆర్థికంగా సంక్లిష్ట పరిస్థితులున్నాయనుకున్న దశలో సంక్షేమ పథకాలు సీఎం అమలు చేస్తున్న విధానం అద్భుతమన్నారు.ప్రభుత్వరంగ వ్యవస్థలంటే ఒక గౌరవ భావాన్ని సీఎం జగన్ ప్రజల్లో కలిగించారన్నారు.దీని వలన తమకు మంచి గుర్తింపు వస్తుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాల మద్దతు ఉంటుందన్నారు.ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంలో సీఎం జగన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంబంధించిన కొన్ని విషయాల్లో లోతైన అధ్యయనం చేయాల్సి వచ్చిందన్నారు.ఈ ప్రభుత్వానికి వాగ్దానం చేసి, అమలు చేయకుండా వదిలి వేయడం ఇష్టంలేదన్నారు.ఉద్యోగులకు ఆయా అంశాల అమలుపై ఒక స్పష్టతకు వచ్చిన తరువాతే కార్యరూపం దాల్చుతామన్నారు.ఏపీ గ్యారెంటీడ్ పెన్షన్ బిల్లు-2023 కొత్త పెన్షన్ విధానం ఉద్యోగులకు మేలు చేకూర్చుతుందన్నారు. ఉద్యోగుల సమస్యలన్నింటిని ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామనే వాగ్దానానికి కట్టుబడి సమస్యలను లేకుండా చేసామన్నారు.ఇతర సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

## భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ డిస్మిస్

వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. ఈ మేరకు ఆమె తరపు న్యాయవాదులు శుక్రవారం నాడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని వారు తప్పుపట్టారు. అనేక విషయాల ను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదని, ఈ నేపథ్యంలో ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని వారు కోరారు. అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ లభించడంపై సిబిఐ కూడా వ్యతిరేకిస్తోందని వారు సుప్రీం కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వాదనలను మంగళవారం వింటామని ప్రకటించిన ధర్మాసనం కేసు విచారణను ఆ రోజుకు వాయిదా వేసింది.

# అల్ట్రా స్కానింగ్ ఉచితం

ఆసుపత్రుల్లో ఉచితంగా కాన్పులు చేస్తున్నారని తెలిపారు. ఇపుడు వైద్యులు సిఫార్సు చేసిన ప్రతి ఒక్కరికి టిఫా స్కానింగ్ కూడ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేస్తారని చెప్పారు. ఈస్కానింగ్ కోసం ఒక్కొక్కరికి రూ.3వేలకు పైగా ఖర్చవుతుందని అన్నారు. పేద గర్భిణీలకు ఇకపై ప్రభుత్వమే ఉచితంగా చేస్తుందని తెలిపారు. ఈ టిఫా స్కానింగ్ ద్వారా జన్యు లోపాలు, శిశువు అవయవ లోపాలు, పిండంలో లోపాలు, పిండం ఎదుగుదల వంటి వాటిని పూర్తిస్థాయిలో తెలుసుకుంటారని పేర్కొన్నారు. పిండం ఎదుగుదలలో ఏవైనా అనుమానాలు ఉన్నా, గర్భిణీ కుటుంబ నేపథ్యం, వారి మెడికల్ హిస్టరీ ఇలా పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ టిఫా స్కానింగ్‌ను వైద్యులు సిఫార్సు చేస్తూ ఉంటారని వెల్లడించారు. అల్ట్రా స్కానింగ్ ప్రతి గర్భిణీలకు రెండు సార్లు చేయాల్సిన అవసరం ఉంటుందని , ఈ స్కానింగ్‌లను కూడ పూర్తి ఉచితంగా ఆరోగ్యశ్రీ ద్వారా అందించేలా సిఎం జగన్‌నిర్ణయం తీసుకున్నారని మంత్రి రజిని తెలిపారు. ఇవాళ్టి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల్లో గర్భిణీలకు ఉచితంగా ఈ సేవలు అందుతాయని తెలిపారు. సిఎం జగన్ పాలనలో ఆరోగ్యశ్రీ పూర్తిగా బలోపేతం అయ్యిందని అన్నారు. 2019కి ముందు టిడిపి పాలనలో కేవలం 1,059 చికిత్సలకు మాత్రమే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందేదని, ఇపుడు ఆసేవలను సిఎం జగన్ ఏకంగా 3,257కు పెంచారని అన్నారు. ఆరోగ్యశ్రీద్వారా 2022-23 సంవత్సరంలో ఏకంగా రూ.3,400 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేశామని తెలిపారు. 2022-23 లో ఆరోగ్యశ్రీ కింద ఏకంగా 2.32 లక్షల కాన్పులు ఉచితంగా చేశామని, కేవలం గర్భిణీలకు చికిత్స అందించేందుకే రూ.247 కోట్లు వెచ్చించామని తెలిపారు.. సంపూర్ణ పోషణ, పోషణ ప్లస్ లాంటి పథకాల ద్వారా గర్భిణీలకు నాణ్యమైన ఆహారాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.. ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానాన్ని సిఎం జగన్ తీసుకొచ్చారని, ఈ విధానం ద్వారా ప్రతి గ్రామంలో గర్భిణీలకు ప్రత్యేకంగా వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రభుత్వ వైద్యులు గ్రామాలకు వెళ్లి చికిత్స అందించే సమయంలో గర్భిణీలను పూర్తిస్థాయిలో పర్యవేక్షిస్తారని వెల్లడించారు. ఏదో ఒక రోజు ఈ దేశం మొత్తం ఆరోగ్యశ్రీ ఆసరా పథకాన్ని అమలు చేయటం ఖాయమని అన్నారు. దివంగత సిఎం వైఎస్ ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, 104, 108 వాహనాలు ఇపుడు దేశవ్యాప్తంగా ఎలా అమలవుతున్నాయో,అలాగే ఆరోగ్య ఆసరా పథకం కూడ ప్రభుత్వాలు అమలు చేసి తీరుతాయని వెల్లడించారు. ఈ పథకం కింద రోగి కోలుకునే సమయంలో ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని చెప్పారు. ఈపథకం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటి వరకు 17,54,000 మందికి పైగా ఆర్థిక ఆసరా అమలు చేశామని తెలిపారు. అందుకోసం ఏకంగా రూ.1075 కోట్లు వెచ్చించామని తెలిపారు. గుంటూరు సర్వజన ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ముస్తఫా అభ్యర్థన మేరకు క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. నాడు-నేడు కింద జిజిహెచ్‌కు రూ.500 కోట్లు కేటాయించామన్నారు. ఇప్పటికే రూ.40కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. జిజిహెచ్‌లో ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణానికి అనుమతి ఇచ్చామని,శరవేగంగా భవన నిర్మాణం జరుగుతోందన్నారు. త్వరలోనే ఈబ్లాక్‌ను ప్రారంభించబోతున్నామని తెలిపారు. రాష్ట్రకుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నివాస్ మాట్లాడుతూ దేశంలోఎక్కడా లేని విధంగా గర్భిణీలకు అత్యంత అవసరమైన అల్ట్రా, టిఫా స్కాన్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా అందించి దీనికి అయ్యే ఖర్చు నుంచి పేదలకు విముక్తిని ప్రభుత్వం కల్పించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి,డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సిఇఒ హరీంధ్రప్రసాద్, గుంటూరు తూర్పు, పశ్చిమఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధర్, జిడిసిసి చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, నగరపాలకసంస్థ డిప్యూటీ మేయర్ సజీల, వైద్యఆరోగ్యశాఖ అదనపు సంచాలకులు డాక్టర్ అనిల్‌కుమార్, సంయుక్త సంచాలకులు డాక్టర్ హనుమంతరావు, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రావణబాబు, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ జయరామకృష్ణ, డిసిహెచ్ డాక్టర్ సుబ్బ రత్నమన్మోహన్, వేదాంత ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ రామకృష్ణ, వైద్యఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా అల్ట్రాసౌండ్, టిఫా స్కాన్ గర్భిణీలకు ఉచితంగా అందించే కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్లను మంత్రి రజిని విడుదల చేశారు.

## రూ. 8వేల కోట్లతో వైద్య కళాశాలలు

రానున్నాయని చెప్పారు. సుమారు రూ.500 కోట్లతో నిర్మితమవుతున్న ఒక్కో వైద్య కళాశాలలో మొత్తం 722 మంది ఉద్యోగులను నియమిస్తామని, వీరే కాకుండా మరో 280 అదనపు సిబ్బందిని నియమించేందుకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించామని తెలిపారు.



ఇంటర్నేషనల్ ఆర్కివ్స్‌డే సందర్భంగా శుక్రవారం న్యూఢిల్లీలో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి మీనాక్షి లేఖి

# అమరావతే ఏకైక రాజధాని

అందిస్తామన్నారు. దక్షిణ భారతంలో జనభా తగ్గిపోయే పరిస్థితి ఉందన్నారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసే వారికి ఇద్దరు పిల్లలు కంటే ఎక్కువ మంది ఉంటే వారు పోటీకి అనర్హులు అని తెలిపారు, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ చట్టాన్ని తొలిగిస్తామన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. సంపద సృష్టించి ఉద్యోగాలు కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. పేదలకు సంపద పంచడం తెలిసిన పార్టీ అన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3వేల భృతి అందిస్తామన్నారు. రూ.20లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. బీసీల కోసం భద్రత చట్టం తీసుకుని వస్తామన్నారు. ప్రతిఇంటికి సురక్షితంగా మంచినీరు అందిస్తామన్నారు. ఏపీ సీఎం జగన్‌కు కోర్టులో మేలు జరగాలని దేవాదాయశాఖ మంత్రి పూజలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి మతానికి కొన్ని సంప్రదాయాలుంటాయని, వాటిని దెబ్బతీసేలా ప్రవర్తించడం మంచిది కాదన్నారు. వైకాంగ్రెస్‌లో అంతాజోకర్లు అన్నారు. ఎన్నికలకు కార్యకర్తలు అస్త్రాలు సిద్దంచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి శక్తివంతమైన ఐటి సాధనంగా మారాలన్నారు. కార్యకర్తలు సొంత ఊరిలోంచే పని చేసేందుకు వారికి ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తామన్నారు. ప్రతి కార్యకర్త ఐటిడీపీలో క్రియాశీలకం కావాలన్నారు.

# విద్యార్థులపైనే దేశభవిష్యత్

ప్రేమించాలని, భారతదేశంలో నూతనంగా 14 కళాశాలల్లో మాతృభాషలో విద్యా కోర్సులను ప్రవేశ పెట్టటం జరిగిందన్నారు. విద్యార్థులు తాము ఎంచుకున్న కోర్సులను ఇష్టంగా కష్టపడాలని అపుడే విజయాలు సులభతరం అవుతాయన్నారు.. భారతదేశ కుటుంబ వ్యవస్థకు సంస్కృతీ సంప్రదాయాలకు విదేశాల్లో ఒ క ప్రత్యేక గౌరవస్థానం కలిగి ఉందని తెలిపారు. తానూ విద్యార్థి దశ నుంచే కష్టపడుతూ సమాజంలో ఉన్నత విలువలు కలిగిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లటం వలనే దేశంలో అతు న్నత స్థానాలకు చేరుకోగలిగామన్నారు.. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున వర్సిటీ విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఆధునిక రంగంలో మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నూతన ఆవిష్కరణలు చేయాలని, వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల 2019-23 సంవత్సరంలో 35వ బ్యాచ్‌కు చెందిన 1177 మంది విద్యార్థుల్లో డిగ్రీ పూర్తిచేసుకున్న 991 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలు, సివిల్, మెకానికల్, కెమికల్, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ బిజినెస్ సిస్టమ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగాల్లో అత్యధికమార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలను అతిథుల చేతులమీదుగా అందజేశారు.

**ఐటిబిఐ ప్రాజెక్టు ప్రారంభం:** కళాశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన 'ఇంక్లూసివ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యూబేటర్' ప్రాజెక్టును వెంకయ్యనాయుడు ప్రారంభించారు. నూతన ఆలోచనల ఆవిష్కరణలకు, అవసరమైన అవగాహన సదస్సులు, శిక్షణను అందించటం జరుగుతుందని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ తెలిపారు. కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్‌మాట్లాడుతూ, డిగ్రీ పట్టాలు చేపట్టిన విద్యార్థులు తలిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా వచ్చిన అవకాశాలను సద్వినియోగంచేసుకోవాలన్నారు.. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షుడు జాగర్లమూడి మురళీమోహన్,. డాక్టర్ జగదీష్ కుమార్, మద్దినేని కళాశాల పాలక మండలి సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, గద్దె మంగయ్య, పి.గోపీచంద్, వి.కుప్పుస్వామి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, కళాశాల అకాడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్‌వి శ్రీనివాసరావు, కళాశాల డీన్స్, వివిధ శాఖల విభాగాధిపతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:09/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 132459
2nd Prize Rs.7000/- 36490
3rd Prize Rs.3500/-
10076 14097 24629 25630 26715
38203 47981 59569 77953 83111
4th Prize Rs.200/-
0562 0605 2812 4180 5192 5632 8387
8548 9647 9924
5th Prize Rs.100/-
1562 2674 3026 3171 4367 6077 7374
8730 9266 9672
6th Prize Rs.50/-
0032 1463 3251 4262 5498 6973 8805
0491 1532 3345 4417 5743 7109 8878
0644 1578 3405 4454 5813 7226 9163
0743 1755 3408 4635 5882 7299 9256
0762 1884 3432 4817 5883 7609 9297
0899 1907 3602 4850 6004 7794 9467
0956 2275 3651 4890 6018 8052 9543
0982 2403 3729 4917 6131 8152 9878
1008 2450 3776 4982 6218 8404 9920
1061 2561 3811 5055 6546 8454 9948
1136 2729 3903 5144 6598 8455
1141 2770 3942 5176 6617 8508
1159 3200 3976 5248 6760 8527
1221 3219 4118 5415 6938 8766
1236 3248 4168 5481 6955 8790

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 836836
2nd Prize Rs.7000/- 78997
3rd Prize Rs.3500/-
04206 11851 23360 26939 29470
35797 70184 70737 74100 98394
4th Prize Rs.200/-
0324 0664 2186 2783 6269 7364 7571
8279 8909 9912
5th Prize Rs.100/-
0797 1249 2168 3107 3658 4887 5199
6522 7368 9287
6th Prize Rs.50/-
0008 1636 3759 4508 5880 7324 9033
0080 1797 3773 4514 5920 7633 9039
0172 2264 3943 4576 6028 8029 9063
0393 2343 3982 4592 6030 8085 9106
0425 2349 3988 4652 6053 8154 9331
0445 2414 4053 4695 6063 8250 9402
0515 2434 4086 4745 6274 8319 9493
0704 2492 4212 4772 6306 8341 9582
0747 2609 4286 4803 6370 8440 9638
0856 2742 4326 5257 6443 8545 9986
0886 2749 4358 5472 6725 8588
1047 3096 4369 5525 6776 8590
1359 3263 4396 5734 6790 8804
1447 3282 4409 5827 6918 8840
1629 3676 4440 5870 7214 8854

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:09/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 717767
2nd Prize Rs.7000/- 66470
3rd Prize Rs.3500/-
28913 38813 48926 49460 54705
62326 63630 77456 82838 97464
4th Prize Rs.200/-
0276 0729 1121 1628 3386 4905 4926
5452 8154 9596
5th Prize Rs.100/-
1003 1230 1669 1818 2379 3675 4280
7226 8451 9811
6th Prize Rs.50/-
0073 2140 3678 4949 6553 7530 9005
0100 2191 3784 4970 6587 7608 9036
0306 2277 3786 5280 6678 7678 9271
0602 2278 3873 5344 6813 7681 9416
0622 2289 3915 5346 6866 7808 9604
0881 2314 3948 5596 6903 8222 9647
0988 2647 3982 5608 6988 8304 9767
0994 3017 4150 5680 7007 8338 9781
1083 3094 4421 5815 7069 8488 9880
1097 3180 4489 5850 7072 8538 9952
1266 3220 4512 5871 7082 8585
1361 3455 4545 5941 7164 8804
1627 3501 4680 5972 7212 8953
1927 3538 4743 6381 7373 8987
2088 3669 4899 6427 7529 8998

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 485321
2nd Prize Rs.7000/- 08886
3rd Prize Rs.3500/-
07488 33096 35578 40928 54814
72385 77381 91692 97326 98270
4th Prize Rs.200/-
0903 2698 3361 4436 4714 7098 7525
7642 9646 9760
5th Prize Rs.100/-
0130 0186 2394 3912 4115 4467 5598
6595 7820 8900
6th Prize Rs.50/-
0018 1614 3371 4645 6017 7409 8679
0346 1881 3392 4996 6094 7480 9101
0349 1916 3433 5021 6157 7503 9233
0552 2291 3437 5074 6302 7583 9422
0575 2369 3547 5084 6310 7604 9434
0601 2568 3672 5206 6489 7786 9717
0855 2647 3727 5425 6523 7926 9860
1033 2735 3985 5450 6600 7927 9926
1073 2796 4057 5502 6649 7985 9936
1134 2984 4187 5559 6661 7989 9960
1197 3053 4309 5711 6718 8115
1258 3165 4325 5738 6805 8380
1263 3254 4425 5744 6934 8514
1293 3308 4430 5791 7235 8575
1466 3345 4497 5806 7402 8587

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:09/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 597487
2nd Prize Rs.7000/- 15428
3rd Prize Rs.3500/-
25083 29219 34895 44223 55902
56642 56878 64691 76951 90628
4th Prize Rs.200/-
0770 1101 1152 1735 2157 2720 3138
3958 8573 9937
5th Prize Rs.100/-
2614 3139 3974 4355 4922 4945 5800
6534 7683 8729
6th Prize Rs.50/-
0066 1221 2721 4870 6111 7521 8935
0105 1258 2793 5073 6117 7791 9186
0220 1418 3137 5132 6368 7832 9194
0280 1525 3241 5212 6587 7841 9265
0284 1637 3308 5270 6614 7920 9293
0414 1667 3537 5285 6630 8054 9328
0467 1716 3551 5346 6707 8251 9349
0479 1736 3955 5697 6947 8291 9388
0490 1871 4179 5701 6963 8500 9772
0517 1982 4198 5771 7037 8523 9989
0565 2207 4228 5779 7131 8547
0590 2318 4325 5781 7157 8621
1127 2340 4594 5812 7207 8657
1142 2375 4674 5911 7375 8801
1157 2443 4740 6000 7519 8859

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 229548
2nd Prize Rs.7000/- 75990
3rd Prize Rs.3500/-
07462 08235 16310 22966 24636
49690 53581 68101 74098 83219
4th Prize Rs.200/-
0187 1922 2494 3306 3957 4591 5787
6631 6777 7945
5th Prize Rs.100/-
0238 0952 1008 1412 4416 4502 4739
7025 7101 9481
6th Prize Rs.50/-
0010 1249 2927 4642 6482 7656 8925
0030 1281 2946 4772 6507 7827 8959
0121 1293 3147 5009 6565 7861 8979
0231 1563 3712 5014 6596 7962 9079
0367 1775 3727 5379 6625 7985 9310
0382 1938 3810 5404 6651 8014 9382
0560 1965 3837 5580 6946 8158 9388
0600 1985 3846 5606 7024 8248 9405
0628 2001 4059 5704 7112 8304 9648
0767 2155 4173 5830 7373 8393 9748
0822 2187 4182 5935 7392 8394
0903 2554 4260 5963 7455 8472
1099 2644 4287 6240 7527 8623
1176 2645 4457 6343 7596 8670
1207 2751 4625 6438 7612 8679

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:09/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 719267
2nd Prize Rs.7000/- 13391
3rd Prize Rs.3500/-
20120 25194 34891 37957 62240
75858 80957 89764 92820 94109
4th Prize Rs.200/-
1062 3532 4552 5512 5575 5648 6318
8259 8492 8790
5th Prize Rs.100/-
2654 2735 5735 6695 7752 8194 8981
9345 9852 9988
6th Prize Rs.50/-
0158 2031 3333 4681 6326 7645 8474
0161 2227 3605 4696 6366 7668 8710
0567 2283 3715 4831 6430 7734 8756
0635 2286 3720 4929 6443 7770 8786
0665 2369 3749 5063 6454 7771 8868
0829 2605 4010 5129 6680 7846 9107
0863 2659 4033 5301 6844 7931 9119
0969 2726 4097 5459 7109 7954 9236
1009 2770 4122 5678 7132 8241 9628
1025 2871 4331 5809 7205 8260 9989
1159 2915 4335 5959 7211 8344
1468 3093 4416 6030 7227 8364
1621 3160 4525 6214 7343 8375
1746 3224 4651 6222 7484 8402
1864 3256 4659 6272 7528 8456

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 536346
2nd Prize Rs.7000/- 91785
3rd Prize Rs.3500/-
08633 10501 21113 37401 47088
54967 68523 97037 99337 99424
4th Prize Rs.200/-
0543 1977 2340 3477 3700 4604 5693
8158 8313 9225
5th Prize Rs.100/-
1516 2190 3871 4740 5280 5397 7811
7880 9214 9892
6th Prize Rs.50/-
0024 2119 3352 4928 6115 7339 9054
0110 2139 3438 5206 6195 7371 9124
0170 2184 3621 5229 6323 7381 9293
0219 2336 3706 5265 6327 7397 9446
0370 2391 3889 5299 6353 7399 9538
0868 2582 3930 5357 6368 7595 9568
0936 2778 4138 5443 6378 7711 9643
1036 2837 4166 5617 6402 7882 9667
1064 2900 4212 5650 6488 7935 9843
1111 3068 4305 5683 6710 8006 9967
1125 3086 4439 5760 6933 8330
1173 3223 4573 5791 6961 8960
1701 3228 4601 5885 7108 8984
1773 3256 4823 5915 7170 8997
1932 3262 4828 6071 7292 9041

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:09/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 558626
2nd Prize Rs.7000/- 49407
3rd Prize Rs.3500/-
14121 27673 30113 39589 39930
43288 43315 68835 75260 94348
4th Prize Rs.200/-
0555 0807 1177 1671 3586 5699 5706
6331 6485 7747
5th Prize Rs.100/-
2444 2522 2816 4132 4293 4931 6468
6573 6997 8759
6th Prize Rs.50/-
0007 1273 3244 4735 6516 8143 9302
0436 1379 3329 4840 6628 8203 9548
0440 1514 3425 4847 6649 8253 9613
0446 1625 3445 5066 6734 8304 9636
0572 1778 3529 5163 6985 8335 9674
0624 1799 3657 5179 7023 8433 9703
0690 1824 3844 5281 7175 8475 9824
0709 1892 3860 5334 7199 8536 9851
0710 1992 4094 5447 7369 8544 9854
0785 2104 4147 5553 7518 8580 9859
0832 2273 4327 5689 7589 9079
0875 2416 4382 5904 7833 9103
0964 3055 4418 5918 7875 9155
0983 3068 4478 6232 7933 9185
1088 3111 4557 6314 8041 9245

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 667714
2nd Prize Rs.7000/- 38645
3rd Prize Rs.3500/-
00914 01353 16226 23227 32197
35107 37546 51546 74831 89262
4th Prize Rs.200/-
1106 1413 1936 2653 3402 4095 6317
6585 7142 8021
5th Prize Rs.100/-
0745 2293 3116 4241 5072 6105 7101
7855 8065 8280
6th Prize Rs.50/-
0111 1573 2599 3911 5196 6680 8751
0262 1664 2603 3919 5202 6726 8977
0269 1704 2836 4059 5287 6974 9058
0273 1719 2923 4150 5681 7051 9067
0294 1823 3123 4380 5742 7067 9166
0316 1828 3126 4464 5951 7155 9322
0785 1837 3246 4571 5978 7442 9476
0902 1844 3389 4681 6056 7667 9557
1226 1954 3432 4691 6096 7747 9798
1277 2036 3487 4711 6117 8020 9976
1340 2084 3518 4719 6153 8060
1390 2117 3722 4812 6161 8165
1403 2144 3763 4851 6316 8253
1497 2226 3806 4861 6399 8434
1508 2363 3819 5044 6674 8640

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:09/06/23

SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 417907
2nd Prize Rs.7000/- 52993
3rd Prize Rs.3500/-
17609 28429 28898 39806 41337
52417 63504 74791 85452 96560
4th Prize Rs.200/-
0706 2259 3116 3711 5027 5635 6097
6417 6720 8895
5th Prize Rs.100/-
0320 0374 2788 3478 4132 4711 4893
5430 7315 9486
6th Prize Rs.50/-
0038 2152 3271 4654 5656 7343 8876
0046 2254 3339 4842 5853 7438 8922
0241 2307 3387 4899 5877 7569 9085
0510 2355 3410 4951 5918 7573 9378
0603 2386 3584 5026 6115 7925 9428
0850 2412 3653 5030 6420 8021 9498
0910 2516 3681 5063 6652 8184 9619
1130 2523 3846 5138 6832 8208 9621
1176 2566 3865 5185 6863 8368 9837
1183 2699 3874 5246 6912 8403 9898
1282 2810 4030 5284 6982 8584
1416 2811 4044 5429 7052 8772
1442 3018 4118 5431 7123 8803
1443 3043 4144 5501 7160 8809
1520 3171 4227 5554 7258 8814

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 351326
2nd Prize Rs.7000/- 62437
3rd Prize Rs.3500/-
16304 27256 38189 49820 51894
62657 73275 84495 95320 95987
4th Prize Rs.200/-
1570 2476 2642 3014 4548 4963 5233
5502 8513 8585
5th Prize Rs.100/-
1638 2159 2708 3639 4282 6224 6962
7693 8557 9071
6th Prize Rs.50/-
0077 0909 2554 4397 5628 7341 8727
0104 1093 2732 4463 5761 7412 8745
0230 1142 2842 4541 5962 7583 8909
0271 1261 2973 4946 6056 7723 8984
0358 1331 3053 5003 6140 7910 9036
0394 1404 3292 5082 6268 7975 9189
0409 1668 3495 5278 6290 7993 9290
0414 1713 3540 5283 6629 8030 9757
0419 1885 3963 5286 6697 8122 9930
0463 1946 3987 5305 6732 8309 9993
0470 2015 4195 5321 6749 8455
0506 2336 4241 5404 6788 8534
0698 2369 4285 5428 6887 8579
0750 2434 4314 5465 6987 8586
0860 2469 4328 5466 7108 8660

## మరింత ముందుకు నైరుతి

రాష్ట్రాల్లోకి నైరుతి రుతుపవనాలు విస్తరించనున్నాయి. కాగా తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకావం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో రెండు రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇదే సమయంలో గంటలకు 30 నుండి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే ఛాన్సు ఉందని తెలియచేసింది. మరోపక్క దక్షిణ చత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లోని ఒడిశాలో ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుండి 1.5 కిలో మీటర్ల ఎత్తు వరకూ వ్యాపించి ఉంది. దిగువ స్థాయిలోని గాలులు ముఖ్యంగా వాయువ్య మరియు పశ్చిమ దిశల నుండి తెలంగాణ రాష్ట్రం వైపునకు వీస్తున్నాయని వివరించింది. దీంతో తెలంగాణలో అక్కడక్కడ రేపు, ఎల్లుండి కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

## ఈటలకు బిజెపి హైకమాండ్ నుంచి పిలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్9:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై బిజెపి ఫోకస్ చేయనుంది. బిజెపి నేత, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఢిల్లీకి బయలుదేరారు. ఈటల రాజేందర్‌కు బిజెపి హైకమాండ్ నుంచి పిలుపు వచ్చింది. రాజేందర్‌కు ప్రచార కమిటీ చైర్మన్ పదవి ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం చేరికల కమిటీ చైర్మన్‌గా ఆయన ఉన్నారు. ఈటలతో పాటు డికె అరుణకు కూడా కీలక పదవి దక్కనున్నట్లు సమాచారం. మొత్తంగా తెలంగాణ బిజెపిలో కీలక పరిణామం చోటు చేసుకునే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

### వారం - వర్జ్యం

10-6-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
సప్తమి సా.05-47; శతభిషం రా.07-34
వర్జ్యం రా.01-34 ల 03-04
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# ప్రియురాలిని హత్య చేసిన పూజారి

### పెళ్లి చేసుకోమని పట్టుబట్టడంతో హత్య
### వివాహేతర సంబంధమే కారణం
### హత్య శంషాబాద్‌లో చేసి సరూర్‌నగర్ సెప్టిక్ ట్యాంక్‌లో వేశాడు
### తహసిల్దార్ కార్యాలయం వెనక వెలికి తీసిన మృతదేహం

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్) జూన్ 9 ప్రభాతవార్త :** ఓ యువతితో అక్రమ సంబంధం పెట్టుకున్న పూజారి ఆమెను హత్య చేశాడు. వివాహితుడైన పూజారి మరో యువతితో ప్రేమాయణం సాగించగా వివాహం చేసుకోవాలని యువతి పట్టుబట్టడంతో పూజారి హత్య చేసేందుకు బరితెగించాడు. ప్రతిరోజు దేవాలయానికి వచ్చే ఓ యువతిపై పూజారి కన్నేశాడు. చాలాకాలంగా ఆమెతో చనువుగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఇరువురి బంధం బలపడి స్నేహంగా మారింది. స్నేహం కాస్త వివాహేతర సంబంధంగా మారింది. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సరూర్‌నగర్ బంగారు మైసమ్మ దేవాలయంలో వెంకటసాయికృష్ణ(37) పూజారిగా పనిచేస్తున్నాడు. వెంకటసాయికృష్ణకు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే సరూర్‌నగర్ డివిజన్ వెంకటేశ్వరకాలనీలో నివాసం ఉంటున్న అప్సర(30) ప్రతిరోజు దేవాలయానికి వచ్చేది. దీంతో వీరి ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడి అది కాస్త ప్రేమగా మారింది. పూజారి నిత్యం అప్సర నివాసానికి కూడా వెళ్లేవాడు. స్నేహం కాస్త ప్రేమగా మారడంతో అప్సర తనను వివాహం చేసుకోవాలని కోరింది. దీంతో ఇద్దరి మధ్య భేదాభిప్రాయాలు వచ్చి గొడవ పడ్డారు. అప్సర తరచు తనను పెళ్లి చేసుకోవాలని తీవ్రంగా వత్తిడి తీసుకురావడంతో వెంకటసాయికృష్ణ ఆమెను ఎలాగైనా అంతం అందించాలనే నిర్ణయానికి వచ్చాడు. కాగా ఈనెల మూడో తేదీన తన స్నేహితులతో కలిసి భద్రాచలం వెళ్తున్నానని తనను శంషాబాద్ వద్ద వదిలి పెట్టాలని వెంకటసాయికృష్ణను కోరడంతో అతను కారులో అప్సరను తీసుకొని సుల్తాన్‌పల్లి వద్ద వదిలిపెట్టాడు. సుల్తాన్‌పల్లి వద్ద తనను వివాహం చేసుకోవాలని అప్సర ఒత్తిడి తేవడంతో ఇరువురి మధ్య వాగ్వాదం పెరిగింది. ఈ క్రమంలో కోపోద్రిక్తుడైన వెంకటసాయికృష్ణ బండరాయితో అప్సర తలపై మోదడంతో ఆమె తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే అప్సర మృతదేహాన్ని తన కారులో పెట్టి ఈనెల 4వ తేదీన సరూర్‌నగర్ మండల కార్యాలయం వద్ద ఉన్న సెప్టిక్ ట్యాంకులో అమృతదేహాన్ని పడేశాడు.

కురుగంటి అరుణ, శ్రీధర్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. తండ్రి కాశీలో ఉంటుండగా, పెద్ద కుమార్తె తన భర్తతో చెన్నైలో స్థిరపడగా, చిన్నకుమార్తె అప్సర తల్లితో కలిసి సరూర్‌నగర్ వెంకటేశ్వరకాలనీ రోడ్‌నంబర్ 15లోని బంగారు మైసమ్మ ఆలయ సమీపంలోని ఓ అద్దె ఇంట్లో ఉంటుంది. అప్సర పుట్టింది నగరంలోనే అయినా విద్యాభ్యాసంఅంతా చెన్నైలో కొనసాగింది. నటనపై ఉన్న ఆసక్తితో చిన్న తనంలోనే కొన్ని సీరియల్స్‌లోనూ నటించింది. షేర్‌మార్కెటింగ్‌లో కొంతకాలం పాటు పని చేసింది. ప్రస్తుతం ఖాళీగా ఉంటుంది.

**గోశాలకు వెళ్లివస్తామని చెప్పి...**ఈ నెల మూడో తేదీన స్నేహితులతో కలిసి శంషాబాద్ సమీపంలోని సుల్తాన్‌పల్లి గోశాలకు వెళ్తున్నట్లు చెప్పి, అప్సరను కూడా వెంట తీసుకెళ్లాడు. మరుసటి రోజు ఉదయం ఇంటికి వచ్చి అప్సర స్నేహితుల కారులో వెళ్లిందని ఆమె తల్లితో నమ్మబలికాడు. అలాఎలా పంపిస్తావని తల్లి నిలదీసి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు ఆమెతో కలిసి శంషాబాద్‌కు వెళ్లాడు. అప్సర కనిపించడం లేదని ఫోన్ కూడా పనిచేయడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా వెంకటసాయికృష్ణపైనే పోలీసులకు అనుమానం వెంకటకృష్ణసాయి అప్సర ఫోన్‌లను, సిసి కెమెరా పుటేజీలను కూడా పోలీసులు పరిశీలించారు. పోలీసులు సాయికృష్ణను విచారించగా అసలు విషయం బయటపడింది.సరూర్నగర్ మండల కార్యాలయం వెనక భాగంలో ఉన్న సెప్టిక్‌ట్యాంకు వద్ద అప్సర మృతదేహాన్ని ఉంచినట్లు నిందితుడు చెప్పడంతో మృతదేహాన్ని వెలికి తీసేందుకు పోలీసులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. సరూర్‌నగర్ తహసిల్దార్ జయశ్రీ సమక్షంలో పంచనామా నిర్వహించి సెప్టిక్‌ట్యాంకును జెసిబి సహాయంతో తవ్వి మృతదేహాన్ని బయటకు తీశారు. **వెంటనే ఉరితీయాలి: మృతురాలి తల్లి అరుణ:** అభం శుభం తెలియని నా బిడ్డకు మాయమాటలు చెప్పి మోసం చేశాడు. చివరకు పొట్టన పెట్టుకున్నాడు. వాడిని బహిరంగంగా ఉరి తీయాలని మృతురాలు అప్సర తల్లి అరుణ డిమాండ్ చేశారు.

### వార్తాఫలం

**మేషం:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**వృషభం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సమస్యలుంటాయి. ధన లాభం.

**మిథునం:** క్రయ-విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**సింహం:** ధార్మిక చింతన అలవడుతుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**కన్య:** వ్యాపారులకు లాభం. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**తుల:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**వృశ్చికం:** ఉద్యోగం లభిస్తుంది. కుటుంబంలో శుభ కార్య ప్రస్తావన వస్తుంది.

**ధనుస్సు:** సాహస నిర్ణయాలు అమలు చేస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మకరం:** ఉన్నతాధికారం లభిస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**కుంభం:** ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది. వ్యాపారులకు యథాతథం.

**మీనం:** తీర్థ యాత్రలు చేస్తారు ఆర్థికంగా బాగుంటుంది. పనులు సకాలంలో పూర్తి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ప్రజాప్రతినిధి కూడా కాని లోకేష్‌కు బ్లాక్ కమాండో భద్రత కావాలా?: మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,జూన్ 9,ప్రభాతవార్త ప్రతినిధి:** నారా లోకేష్ కనీసం ప్రజా ప్రతినిధి కాకుండానే ,తనకు భద్రత కరువైందంటూ డ్రామాలాడటం ఏమిటనీ ఏపీ మాజీ మంత్రి, ఎంఎల్ఏ పేర్ని వెంకట్రామయ్య (నాని) ప్రశ్నించారు.ఆయన పాదయాత్ర చేస్తూ నోటికొచ్చినట్లు భద్రతా సిబ్బందిని ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారన్నారు. సెల్ఫీ దిగనివ్వలేదని ఆయన పార్టీ కార్యకర్త కోడిగుడ్డు విసిరితే భద్రత కల్పించాలని గవర్నర్ ఫిర్యాదు చేయడం విడ్డూరమన్నారు.ఇటువంటి చవకబారు ట్రిక్కులతో జనాన్ని నమ్మించలేరన్నారు.పది మనుషులు కనబడితే ఇష్టం వచ్చినట్లు మాట్లాడే సంస్కారం లేని వ్యక్తి లోకేష్ అన్నారు.ఆయన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కొడుకు మాత్రమేనన్నారు. కనీసం పవన్ కళ్యాణ్, కేఏ పాల్ మాదిరిగా ఏ పార్టీకి అధ్యక్షుడు కాదన్నారు.శుక్రవారం నాని మీడియాతో మాట్లాడుతూ ఏ హోదాలో నారా లోకేష్‌కు బ్లాక్ కమాండోలు ఇవ్వాలన్నారు. పోలీసులను అరేయ్,ఒరేయ్, పోరా అని అగౌరవంగా మాట్లాడే లోకేష్‌ను ఎవ్వరు గౌరవిస్తారన్నారు. సీఎం జగన్ మచిలీపట్టణం దగ్గరలో పాదయాత్ర చేస్తున్నప్పుడు ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేస్తానని వాగ్దానం చేసారన్నారు.అన్నట్లుగానే సీపీఎస్ రద్దు చేసి,వారికి మంచి చేసే రీతిలో జీపీఎస్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను రెగ్యులర్ చేస్తున్నారన్నారు.12వ పీ ఆర్సీని వేసారన్నారు. ఉద్యోగుల పట్ల ఇంత సానుకూల నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం గతంలో ఏదీ లేదన్నారు. రాజకీయం కోసం తెలంగాణలో ఎవరో సీఎం చేసారని ఇక్కడ చేయడం లేదని స్పష్టం చేసారు. వైద్యవిధాన పరిషత్‌లో పనిచేసే ఉద్యోగులు గతంలో చాలా కష్టాలు పడేవారన్నారు. వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు పెన్షన్ రావాలంటే నరకం చూసేవారన్నారు.రాష్ట్రంలో 13వేల మంది వైద్య విధాన పరిషత్ ఉద్యోగులను ప్రభుత్వంలో కలిపారని వెల్లడించారు. సీఎం జగన్ ఎన్నిక ప్రణాళికను పవిత్ర గ్రంథంగా భావిస్తామన్నారు. ప్రణాళికలోని వాగ్దానాలన్నింటిని అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. 98శాతం వాగ్దానాలను నేరవేర్చామన్నారు.

## ధర్మకర్తల మండలి సమావేశం అంటే ఆలయ సిబ్బందికి ఇంత నిర్లక్ష్యమా?

### ఇఒకు అస్వస్థత? ఎంఎల్ఏ అందుబాటులో లేకనా?

**శ్రీకాళహస్తి,జూన్ 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సమావేశం వాయిదా పడింది.కారణం చెప్పే దిక్కులేదు. శుక్రవారం మూడు నెలల తరువాత ఏర్పాటు చేసిన సమావేశం కూడా జరగలేదు. 40 అంశాలతో భారీగా అజెండాను తయారు చేసారు. ఏప్రిల్ 15న ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రాతపూర్వకంగా ఇఒను కోరారు.అయితే సుహూర్తమే కుదరదన్నట్లు పట్టించుకోలేదు. విమర్శలు రావటంతో ఎట్టకేలకు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసారు. ఇందుకు ధర్మకర్తల మండలి సభ్యులు సమాయత్తమయ్యారు.



కానీ శుక్రవారం ఉదయమే సమావేశం కోసం కార్యాలయానికి ఇఓ వచ్చినట్లు సమాచారం. అయితే ఆయనకు అస్వస్థతగా ఉండటంతో ప్రాథమికంగా స్థానికంగా పాత నెల్లూరుబస్టాండు వద్ద ఉన్న ఓ డాక్టర్ వద్దకు వెళ్ళగా ఆయన తన వల్ల కాదని తిరుపతికి వెళ్ళాలని సూచించినట్లు ఇఓ చైర్మెన్‌కు సమాచారం ఇచ్చినట్లు చర్చించుకుంటున్నారు.

**బోర్డు సభ్యుల్లో తీవ్ర అసంతృప్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సమావేశం వాయిదా పడటంపై పలు విమర్శలు చోటు చేసుకున్నాయి.సరైన కారణాల్లేకుండానే సమావేశం వాయిదా పడటం బోర్డు సభ్యుల్లో తీవ్ర అసంతృప్తిపోటు చేసుకుంది.కనీసం సమావేశం ఎందుకు వాయిదాపడిందో కూడా ఎవరికి తెలియదు. కానీ మధ్యాహ్నం 12 గంటల నుంచి 3గంటల వరకు సభ్యులున్నారు. ఎంచక్కా చైర్మెన్‌తో కలసి భోజనం చేసి ఎవరికి వారు వెళ్లారు. అధికారుల తీరుపై సభ్యులు చైర్మెన్ వద్ద అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. తాము పేరుకుమాత్రమే సభ్యులమనే అసంతృప్తిని చైర్మెన్ వద్ద వ్యక్తం చేసారు.ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత 15 నెలల్లో కేవలం అధికారికంగా మూడే మూడు సమావేశాలు మాత్రమే అధికారులు జరిపారు. శుక్రవారం సమావేశంలో తాము ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అధికారులను నిలదీయటానికి సిద్ధమయ్యారు. ప్రధానంగా ఓ బెబెక్ సోర్టింగ్ ఉద్యోగి పెత్తనంపై గుర్రుమన్నారు.

**అసలు కారణమేమిటి?:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సమావేశం వాయిదా పడటానికి అసలు కారణమేమిటి? అని చర్చించుకుంటున్నారు.ఇఓకు అస్వస్థత అనే కుంటి సాకులతో సమావేశం వాయిదా వేయటంలో అసలు రహస్యమేమిటనే చర్చ చోటు చేసుకుంది. ఇఓకు అస్వస్థత? లేక శాసనసభ్యుడు అందుబాటులో లేకపోవటమా? అనేది చర్చనీయాంశంగా మారింది.సమావేశాలను నాయకుల అనుమతితోనే ఏర్పాటు చేస్తారని జరుగుతోంది సత్యమే. నెలల తరబడి నిర్లక్ష్యం చేసి ఏర్పాటు చేసిన సమావేశం వాయిదా పడినట్లు కూడా అధికారులేవరో ఒకరు లేదా చైర్మెన్ ప్రకటించాల్సి ఉంది. కానీ ఎందుకో ఆ దిశగా ఆర గలేదు. సమావేశానికి కనీసం అధికారి కాదు కదా అటెండర్‌కూడా హాజరు కాలేదంటే అధికారుల జవాబుదారి తనం ఏమిటో? అర్థమౌతుంది.

## టిడిపి హయాంలోనే సీమ ప్రాంతానికి అన్యాయం

### ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లా లోకేష్ పాదయాత్ర: ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**కడప కార్పొరేషన్, జూన్ 9, ప్రభాతవార్త:** రాయలసీమ ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది తెదేపా పాలనలోనే అని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. బాబు పాలనలో ఎటువంటి అభివృద్ది రాయలసీమలో చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు యువగళం పాదయాత్ర పేరుతో తెదేపా యువనేత నారా లోకేష్ రాయలసీమ డిక్లరేషన్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. శుక్రవారం కడప వైకాపా కార్యాలయంలో పాత్రికేయులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ 14 సంవత్సరాలు సీఎంగా పని చేసిన చంద్రబాబునాయుడు రాయలసీమలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాయలసీమ వాసులను ఫ్యాక్షనిస్టులుగా, రౌడీలుగా, గూండాలుగా చిత్రీకరించారని తెదేపా నేతలపై మండి పడ్డారు. కర్నూలు హైకోర్టు, నెల్లూరులేదని, తాగునీటి ప్రాజెక్టుల ఊసే లేదన్నారు. కేవలం శంకుస్థాపనలకే జలాశయాలు పరిమితం చేశారని విమర్శించారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సీఎం అయ్యాక సాగునీటి ప్రాజెక్టులను 85% పూర్తి చేశారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగు గంగ ప్రాజెక్టును వైఎస్సార్ పూర్తి చేయడం జరిగిందన్నారు. గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేశారన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచిన ఘనత వైఎస్‌ఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేశామన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని కీర్తించారు. తెదేపా యువనేత నారా లోకేష్ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని విమర్శించారు. ఈవెంట్ మేనేజ్‌మెంట్ మాదిరిగా పాదయాత్ర కొనసాగుతోందని కేవలం సాయంత్రం పూట మాత్రమే పాద యాత్ర చేస్తున్నారని ఎద్దేవాచేశారు. ఆయన పాదయాత్ర సెల్ఫీలకే పరిమితమైందన్నారు.సంఘాల నాయకుల మాటాడి కులసంఘాల మద్దు చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పులి సునీల్‌కుమార్,వైకాపా నాయకులు కోలా కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం కడప కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

## సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ సంఘాల నేతలు

**విజయవాడ,జూన 9,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ఎన్జీవోస్‌తో సహా వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు శుక్రవారం సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని కలుసుకున్నారు. 12వ పీఆర్సీ ఏర్పాటు,సీపీఎస్ రద్దు, జీపీఎస్‌ను అందుబాటులోకి తీసుకుని రావడం కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం,పలురాయితీలు కల్పన తదిత రంశాల పరిష్కారం చేసేందుకు నిర్ణయం తీసుకున్నందుకు సీఎం జగన్ ఉద్యోగ సం ఘాల నాయకులు కృతజ్ఞతలను తెలిపారు. ఆయనను సత్కరించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు బండి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ కేబినేట్‌లో కొత్త వేతన సవరణ కమిటీని ప్రకటించినందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలి పారు.కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించడంలో కృషి చేసిన మంత్రుల కమిటీ సభ్యులకు,సీఎస్ కెఎస్ జవహర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కాంట్రాక్ట్ ఉద్యో గులు 25 యేళ్ళుగా పనిచేసినా చనిపోతే మటి ఖర్చులు ఇవ్వలేని పరిస్థితి గతంలో ఉందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించినందుకు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. జీపీఎస్ ద్వారా ఫించన్ ఇస్తామని సీఎం చెప్పారన్నారు. ఉద్యోగసంఘాలు అమ్ముడు పోయాయని కొందరు విమర్శలు చేసారన్నారు.వారందరు ఒక్కటి గుర్తుంచుకోవాలన్నారు.సమస్యలపై ఉద్యోగసంఘాలు అంకితభావంతో పనిచేస్తాయన్నారు.తాము సమస్యలపరిష్కారంకోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమ న్నారు. ఉద్యోగులసంఘం నాయకులు శివారెడ్డి,సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి తదితర నాయకులు సిఎంకు ధన్యవాదాలు తెలిపారు.



శుక్రవారం సీఎం జగన్‌తో ఉద్యోగ సంఘాల నాయకులు

## నో ఫ్లైజోన్..నిబంధనలు హుష్!

### పదిరోజుల్లో మూడు సార్లు తిరుమల ఆలయంపై విమానం చక్కర్లు: ఆందోళనలో భక్తులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఉన్నతాధికారుల ఉదాసీనత, నిబంధనలు అతిక్రమించినా పట్టించుకునేవారే లేకపోతుండటం, పైకి ధర్మోపన్యాసాలు చేస్తూ లోలోపల వైఖానస ఆగమాలకు తిలోదకాలిచ్చేస్తున్నా కఠినంగా ప్రశ్నించేవారే సాహసం చేయలేకపోవడం వెరసి కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్న ఆలయంపైభాగన పదిరోజుల్లో మూడుసార్లు విమానం చక్కర్లు కొట్టడం దుమారం రేపుతోంది. తిరుమల ఆలయంపై భాగాన విమానాలు,హెలికాప్టర్లు ప్రయాణించడం మాటల్లో నిషేధించినా ఆచరణలో అమలుకు నోచుకోలేకపోతోంది. అయితే తరచూ విమానాలు కడప,తిరుపతి రేణిగుంట విమానాశ్రయాల నుంచి టేకాఫ్ అయ్యి హైదరాబాద్, విజయవాడ, చెన్నైవైపుకు ప్రయాణించే సమయంలో దిశమార్చి తిరుమల ఆలయం మీదుగా వెళుతున్నాయి. ఇదీ పూర్తిగా ఆలయ నిబంధనలకు విరుద్ధం. అంతేగాక ప్రసిద్ధ హిందూపుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ఆనందనిలయం ఉత్తరంవైపు సాక్షాత్తు స్వామి వారు విమానవేంకటేశ్వరుడుగా కొలువై ఉండటం ఒకటయితే తిరుమల ఆలయ భద్రత దృష్ట్యా విమానాలు ఆలయం పైభాగాన ప్రయాణించడం పూర్తిగా నిషేధించారు. ఇదే నేపథ్యంలో రెండు దశాబ్ధాల క్రిందట కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తిరుమల ఆలయంపై నోఫ్లైజోన్‌గా ప్రకటించాయి. అయితే కొంతకాలం ఈ నిబంధనలు పక్కాగా అమలయ్యాయి. ఆ తరువాత తరచూ విమానాలు తిరుమలేశుని ఆలయంపైభాగాన చక్కర్లు కొడుతుండటం భద్రత వైఫల్యాలను కొట్టొచ్చినట్లు తెలియజేస్తోంది. ఇప్పటికే తిరుమల ఆలయంలోపల ఏకంగా ఓ భక్తుడు సెల్‌ఫోన్‌తో ఆనందనిలయంలో బంగారువాకిలి దాటుకుని జయవిజయుల వరకు రావడం, ఆ తరువాత ఆనందనిలయాన్ని పూర్తిగా సెల్‌ఫోన్‌లో వీడియోచిత్రీకరించడం తెలిసిందే. ఈ ఘటన 24గంటల తరువాత వెలుగుచూడటంతో అప్పట్లో పెద్ద సంచలనం కలిగించింది. అంతేగాక ఏకంగా ఓ కాంట్రాక్టు పారిశుధ్యకార్మికుడు ఏకంగా 40 గ్రాముల గంజాయిని తీసుకుని వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్‌లోనికి జొంబడ్డాడు. తరచూ తిరుమలకొండపై మద్యం,మాంసం,గంజాయి పట్టుబడుతు న్నాయి. ఈ నేపథ్యంలో విమానాలు ఆలయంమీదుగా చక్కర్లు కొట్టడం కూడా కలవరపరిచే అంశంగా మారింది. దీనిపై పలు దఫాలుగా టిటిడి ఉన్నతా ధికారులు తీవ్రంగా స్పందించి కేంద్రంలోని విమానయానశాఖ,హోంశాఖలను సంప్రదించి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఉన్నా తమ పబ్బం గడుపుకునేందుకు సమయం సరిపెట్టేస్తున్నారనే విమర్శలు టిటిడి ఉద్యోగవర్గాల్లో,అర్చకుల్లో బహిరంగంగా వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఒకేసారి మూడు హెలికాప్టర్లు ఆలయం గగనతలంపై చక్కర్లు కొట్టాయి. తరచూ విమానాలు దిశ మార్చుకుని ఆలయంమీదూగా వెళుతున్నాయి. ఇవన్నీ ఆందోళన కలిగించే విషయాలు. హిందూ ఆలయం తిరుమల వేంకటేశ్వర స్వామి వారి పవిత్రతను, ఖ్యాతిని పరిరక్షిస్తామని ప్రకటనలు చేస్తున్న అధికారులు మాత్రం అందుకు భిన్నంగా పనితీరుసాగిస్తున్నారనేది స్పష్టమవుతోంది. ఇప్పటికైనా టిటిడి ఉన్నతాధికారులు, ధర్మకర్తలమండలి తిరుమలపై నోఫ్లయింగ్ జోన్ చట్టం తీసుకు వచ్చేదిశగా కృషి చేస్తారేమో వేచిచూడాల్సిందేనని వెంకన్న భక్తులు అభిప్రాయ పడుతున్నారు.

## తొమ్మిదేళ్లలో సాధించిన ప్రగతిని చెప్పేందుకే బహిరంగ సభలు

### తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తిలో నేడు బహిరంగ సభ

### ఏర్పాట్లను పరిశీలించిన సోమువీర్రాజు

**శ్రీకాళహస్తి,జూన్ 9 ప్రభాతవార్త:** భారత దేశ చరిత్రలో గతంలో ఏ ప్రధాని హయాంలోనూ సాగని అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రజలకు వివరించటానికి దేశ వ్యాప్తంగా బహిరంగ సభలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు సోమూ వీర్రాజు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో శనివారం పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా హాజరౌతారని వివరించారు.ఈ మేరకు శ్రీకాళహస్తిలోని బేరివారి మండపం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభా స్థలిని, అలాగే వేదికను పరిశీలించారు.ఆయన ఇక్కడే రెండు రోజులుగా బస చేసి ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నారు. అలాగే పట్టణంలో బహిరంగసభకు సంబంధించిన ప్రచారాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. బహి రంగసభను విజయవంతం చేయటానికి రాష్ట్ర మీడియా ప్రతినిధి, శ్రీకాళహస్తి ఇన్‌చార్జి కోలా ఆనంద్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు. ఆయన తనదైన శైలిలో ఏర్పాట్లు, ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పట్టణంలో బిజెపి జెం డాలు,బ్యానర్లు, ఇంటింటికి బిజెపి అందిస్తున్న పథకాలకు సంబంధించిన కరపత్రాలను చేర్చారు.

**9ఏళ్ళలో ప్రపంచ దేశాల్లో భారత దేశానికి గుర్తింపు:** 9 సంవత్సరాల నరేంద్రమోదీ ప్రధానిగా భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాల అగ్రభాగాన చేర్చారని సోమూ వీర్రాజు వివరించారు. దేశంలో సాధించిన ప్రగతిని ప్రతి ఇంటికి తెలియజేయటానికి భారత దేశంలోని అన్ని పార్లమెంటు నియోజకవర్గాల్లో బహిరంగసభలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. దేశ వ్యాప్తంగా సాధించిన ప్రగతి, సంక్షేమ కార్యక్రమాలను బహిరంగసభల్లో వివరిస్తున్నట్లు తెలిపారు. భారత దేశాన్ని ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి చేపట్టిన పథకాలు,కృషిని వివరించారు.భారత దేశంలోని సామాన్యులకు అందిస్తున్న విద్యా, వైద్య,సామాజిక రంగాల్లో సాధించిన ప్రగతిని ఆంధ్ర రాష్ట్రంలోని 26జిల్లాలో బహిరంగ సభల ద్వారా తెలియజేయటానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. కేంద్రమంత్రి భారతీ పవార్ గుంటూరు, కృష్ణాజిల్లాలో సభలను నిర్వహించామన్నారు. పుణ్యక్షేత్రాలకు నిలయమైన తిరుపతి జిల్లాలో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తిలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పాల్గొననున్నట్లు వివరించారు.



శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సోము వీర్రాజు

**దేశవ్యాప్తంగా బహిరంగ సభలు:** 9 సంవత్సరాల్లో భారత ప్రధాని సాధించిన ప్రగతి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించటానికి బహిరంగ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి జిల్లాలో జెపి నడ్డా, ఈ నెల 11న విశాఖపట్టణంలో అమిత్‌షా, అలాగే మురళీధరన్ మూడు జిల్లాల్లో బాధ్యత వహిస్తున్నట్లు సోమూ వీర్రాజు వివరించారు.ఈ నెల 20నుంచి 30 వరకు ప్రతి ఇంటికి మోదీ సంక్షేమ పథకాల వివరాలను తెలుపుటకు కరపత్రాలను సిద్ధం చేసామన్నారు. పరిపాలనపై అభిప్రాయం తెలుసుకోవటానికో మిస్ కాల్ వస్తుందని వివరించారు. 26జిల్లాలో 50లక్షల మందికి సమాచారం ఇవ్వటానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రతి అసెంబ్లీ పరిధిలో 500 మందితో బహిరంగ సభలు నిర్వహణకు మరో ప్రక్రియ సాగుతుందన్నారు. అలాగే పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలో వేయ్యి మంది కార్యకర్తలను ఎంపిక చేసి పార్టీ ప్రముఖులు వచ్చినపుడు వారితో మమేకం కావటానికి రూపకల్పన చేసామన్నారు.శనివారం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జెపి నడ్డా బహిరంగ సభ సాయంత్రం 5గంటలకు ఏర్పాటు చేసామన్నారు.ఈ బహిరంగ సభకు రాష్ట్ర ప్రతినిధులు హాజరౌతారని తెలిపారు.

## అంచనాలకు మించి భక్తులు: బస సదుపాయాల్లేక తిప్పలు

### సమాచారం ఇవ్వటంలో దేవస్థానం విఫలం



పట్టణ నడిబొడ్డులోని కృష్ణారెడ్డి మండపం

**శ్రీకాళహస్తి,జూన్ 9 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో అంచనాలకు మించి భక్తులకు వస్తున్నారు.శుక్రవారం భక్తులు ఓ మోస్తరుగా వచ్చారు. భక్తుల సమస్యలపై చర్చించుటకు ఏర్పాటు చేసిన ధర్మకర్తల మండలి సమావేశం ఆలయ కార్యనిర్వహణాధికారికి అస్వస్థతతో వాయిదా పడింది. అయితే ధర్మకర్తల మండలి సమావేశం కు కనీసం ఏ ఒక్క సిబ్బంది రాకపోవటం చర్చనీయాంశంగామారింది. సాధారణంగా శాసనసభ్యుడు ముఖ్య అతిధిగా జరిగే సమావేశంలో శుక్రవారం ఎంఎల్ఏ అందుబాటులో లేకపోవటంతోనే సమావేశం వాయిదా పడిందనే విమర్శలు చోటు చేసుకున్నాయి.

**అధికార యంత్రాంగం విఫలం:** వారికి బస సదుపాయం కల్పించటంలో అధికార యంత్రాంగం విఫలమౌతుంది. అయితే దేవస్థానం కు సంబంధించిన బస సదుపాయాల కల్పనలోనూ, సమాచారం ఇవ్వటంలో విఫలమౌతున్నారు.దాంతో వచ్చిన భక్తులు తిప్పలు పడుతున్నారు.ముఖ్యంగా చెన్నై నుంచి శనివారం తమ కార్యాలయాల పనులు ముగించుకొని భక్తులు ఆదివారం స్వామిఅమ్మవార్లసేవల్లో పాల్గొనటానికి పరుగులు తీస్తున్నారు.ఈ మేరకు తమిళనాడు ఆర్‌టిసి శుక్రవారం రాత్రి నుంచి కంటిన్యూగాబస్సులు నడుపుతుంది. అయితే వచ్చిన వారికిసమాచారంఅందించటంలోదేవస్థానంవిఫల మౌతుంది.

**కృష్ణారెడ్డి మండపంలో సెంట్రల్ రిసెప్షన్‌కు అభ్యంతరాలేమిటి?:** శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డులో ఇటు తిరుపతి, అటు నెల్లూరు, ఇంకోక వైపు చెన్నై మరోవైపు కర్నాటక నుంచి వచ్చే బస్సులు వెళ్లే బస్సులకు కృష్ణారెడ్డి మండపం కేంద్రం.సువిశాలమైన మండపం ఉంది. గతంలో ఇక్కడ దేవస్థానం సమాచార కేంద్రంతో పాటు భద్రతా వలయంను ఏర్పాటు చేసారు.మరమ్మత్తుల పేరుతో అన్ని ఖాళీ చేయించారు. తరువాత తాళాలు తగిలించి పెట్టారు. ఇక్కడ దేవస్థానం సెంట్రల్ రిసెప్షన్ ఏర్పాటు చేస్తే భక్తులకు ఎంతో సదుపాయంగా ఉంటుంది. కానీ ఎందుకో దేవస్థానం అధికారులు,పాలకులు ఆ దిశగా స్పందించటం లేదు. ఇందులో ఆంతర్యమేమిటన్నది చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ సెంట్రల్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే దేవస్థానంకు సంబంధించి నలుమూలల ఉన్న బస సదుపాయాలకు సంబంధించి ఇక్కడే బుక్ చేయవచ్చు. దేవస్థానంకు సుమారు 300 గదులు సత్రాల్లో ఉన్నాయి. కానీ అవి ఎక్కడ ఉన్నాయి? అనేది వినియోగదారులకు తెలియదు.దాంతో నాలుగుమాడా వీధుల్లోని ప్రైవేటు లాడ్జిల్లో దిగుతున్నారు. వారంతంలో ఇక్కడ లాడ్జిల రేట్లు సామాన్యులకు అందుబాటులో ఉండటం లేదు.దేవస్థానం పట్టించుకోదు. పాలకులు స్పందించరు. భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఇక్కకు వచ్చే భక్తులకు ఓ వైపు బస సదుపాయం మరో వైపు ఆలయంలో దర్శనాలకు దళారుల ఇష్టారాజ్యంగా మారింది. మరో వైపు పూజలకు అవసరం లేని సామగ్రిని అందించి నిలువుదోపిడి చేస్తున్నారు. ఇలా భక్తి భావంతో శ్రీకాళహస్తికి వచ్చే భక్తులు నిరాదరణతో, నిర్లక్ష్యంతో దోపిడికి గురౌతున్నారు.



శంకర మఠంలోకి పీఠాధిపతికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

## కంచి కామకోటి పీఠాధిపతుల ఆధ్వర్యంలో విజయయాత్ర

**కర్నూలు కలెక్టరేట్,జూన్ 9,ప్రభాతవార్త:** కంచి కామకోటి పీఠం పీఠాధిపతులు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతీ శంకరాచార్య స్వామి వారు సంకల్పించిన విజయయాత్ర శుక్రవారం కర్నూలుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్వామి వారికి జిల్లా బ్రాహ్మణ సంఘం, అఖిల భారత కరివేణ నిత్యాన్నదాన సత్రం వారు స్వామి వారికి పూర్ణకుంభంతో కర్నూలులోని శంకరమఠంలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా జిల్లా బ్రాహ్మణ సంఘం సెక్రటరీ రాజశేఖర్‌రావు మాట్లాడుతూ విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామి వారు జూన్ 8వ తేదీ నుండి సెప్టెంబరు 29వ తేదీ వరకు విజయయాత్ర బెంగళూరు నుండి వారణాసి వరకు జరుగుతుందని తెలిపారు. స్వామి వారు 25సం॥ల క్రితం కర్నూలుకు విచ్చేశారని మళ్లీఇప్పుడు వచ్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారన్నారు. స్వామి వారి విజయ యాత్రలో భాగంగా కర్నూలులో మొదట గోరక్షణశాలను సందర్శించి గోపూజ నిర్వహించారు. అనంతరం ఉదయం 10గంటల నుండి శ్రీ మహాత్రిపుర సుందరి సమేత చంద్రమౌళేశ్వర స్వామి పీఠం పూజ అలాగే సాయంత్రం 6గంటలకు పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.

**విజయయాత్ర సాగేది ఇలా...:-** జూన్ 10,11వ తేదీల్లో జుండిగల్ మహావిద్య పీఠం నందు,11 నుండి 13వరకు వరంగల్ శ్రీ విద్యాసరస్వతి దేవాలయంలో,14 నుండి 17వ తేదీ వరకు నిజామాబాద్ కన్యకాపరమేశ్వరి దేవాలయం,18న నిర్మల్ బ్రాహ్మణ సేవా సంఘం కళ్యాణ మండపంనందు, 19 నుండి 20వరకు అదిలాబాద్ రామాలయంనందు స్వామివారు తెలంగాణలో పర్యటించడం జరుగుతుంది. స్వామి విజయయాత్ర తెలంగాణ, మహారాష్ట్ర,మధ్యప్రదేశ్,ఉత్తరప్రదేశ్ మీదుగా కొనసాగుతుంది.అలాగే జూలై3న ప్రయాగ్ రాజ్ క్షేత్రంలో వ్యాసపూజ నిర్వహి స్తున్నారు. సెప్టెంబరు 29న చతుర్మాసంపూజా కార్యక్రమం వారణాసిలో జరుగుతుం దని అఖిలభారత కరివేణ నిత్యాన్నదాన సెక్రటరీ డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు.

## నిర్దిష్టమైన లక్ష్యాలతో ఉన్నతస్థానం

### తిరుపతిలో అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి రజని



**తిరుపతి,జూన్ 9ప్రభాతవార్తప్రతినిధి:** నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకుని, ఉన్నతస్థానాలకు చేరుకునేందుకు విద్యార్థిదశ నుంచే అలవరచుకోవాలని అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి రజని నిర్దేశం చేశారు. విజయం సాధించేదాకా విరామం ఇవ్వరాదని ఆమె హితవు పలికారు. తిరుపతిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ ఆర్ట్సు కళాశాల,పద్మావతి మహిళ జూనియర్ కళాశాల విద్యార్థులతో శుక్రవారం ఉదయం తిరుపతిలో 'ఇంటరాక్షన్ విత్ రజని' కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఉన్నతస్థానాలకు చేరుకునేందుకు నిర్దిష్టమైన లక్ష్యాలు అలవరచుకోవాలన్నారు. తాను తిరుపతిలోనే చదివి నిరంతర శ్రమతో అనేక పరాజయాల నడుమ అంతర్జాతీయ క్రీడాకారిణిగా విజయం సాధించానని చెప్పారు. శ్రీవేం కటేశ్వరస్వామి దయతో తాను ఈ స్థాయికి చేరుకోగలిగానని విశ్వాసం వ్యక్తం చేశారు.జీవితంలో సమస్యలు ఎన్నివచ్చినా లక్ష్యసాధన దిశగా ముందుకుపోవాలని పిలుపునిచ్చారు. మహిళలు మానసికంగా అత్యంత ధైర్యంగా ఉండి సమస్యలను ఎదిరించాలన్నారు. తన జీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగిన విధానాన్ని, హాకీలోని మెళకువలను,క్రీడల వల్ల లభించే కీర్తిని విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం కలసి అంతర్జాతీయ హాకీక్రీడాకారిణి రజనిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిఇఒ భాస్కర్‌రెడ్డి, ఎస్వీఆర్ట్సు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణమ్మ, పద్మావతి మహిళ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భువనేశ్వరి, ఎస్వీఆర్ట్సు కళాశాల పిడి డాక్టర్ మస్తాక్ అహ్మద్, అధ్యాపకులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ భీమన్న, కిరణ్‌కుమార్,రామ కృష్ణారెడ్డి,విజయశ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాగుంట బెయిలు 5రోజులకు కుదింపు

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితుడుగా వున్న వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన రెండు వారాల మధ్యంతర బెయిల్‌ను సుప్రీం కోర్టు ఐదు రోజులకు కుదించింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయడంతోపాటు జూన్ 12వ తేదీన రాఘవ లొంగిపోవాలని ధర్మాసనం ఆదేశించింది. తన అమ్మమ్మకు అనారోగ్య కారణాలు చూపుతూ తనకు ఆరు వారాల మధ్యంతర బెయిల్ కావాలని రాఘవ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. దీనిపై విచారించిన హైకోర్టు రాఘవకు రెండు వారాల మధ్యంతర బెయిల్‌ను గురువారం మంజూరు చేయడం విదితమే. అయితే రాఘవకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన రెండు వారాల మధ్యంతర బెయిల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికారులు సుప్రీం కోర్టులో గురువారంసవాల్ చేశారు.రాఘవపై వున్న అభియోగాలు తీవ్రమైనవైనందున ఆయనకు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను వెంటనే రద్దుచేయాలని కోరారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్
నెం.244/డిబి/2022-2023, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 07.06.2023
కాకినాడ జిల్లా, కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, కాకినాడ శాఖలో 1 పని, మొత్తం అంచనా విలువ: రూ.10.00 లక్షలకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ల తేదీ: 15.06.2023, సా.4.30గం. నుండి. ఇ-మార్కెట్ ప్లేస్ https://tender.apeprocurement.gov.in లో చూడవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్.ఐ.డివిజన్, కాకినాడ.
DIPR.No. 9774/CL/Advt/1/1/2022-23 తేది: 09.06.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
నెం. 2/TO/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 06.06.2023
EE (R&B) కాకినాడ వారు రూ.8.00 లక్షల విలువతో "A విజయనగరం (వయా) దురాడ K.N.F రోడ్ యొక్క 3/140 కిమీ వద్ద పైప్ కల్వర్ట్ పునర్నిర్మాణానికి అత్యవసర మరమ్మతులు" పనికి టెండర్‌లు కోరుతున్నారు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేదీ మరియు స్వీకరణ 14.06.2023 ప.3.30గం. నుండి 28.06.2023 సా.4.00గం. వరకు. వివరాలకు www.eprocurement.gov.in దర్శించండి ఫోన్ నం: 0884-2367626.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) డివిజన్, కాకినాడ.
DIPR.No. 9771/CL/Advt/1/1/2022-23 తేది: 09.06.2023


వార్త

కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు
కాని, నటించే మిత్రుడు శత్రువుకన్నా
ప్రమాదకరం.
-జాన్‌గే

# మాటలతో ధరలు తగ్గవు!

'పదాల కన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు, మనసు కన్నా గొప్పది సంకల్పం, మన పాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగానే ప్రజలకు ఇక్కట్ల మీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తున్నది. ఇతర సమస్యల మాట ఎలావున్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోనికి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ త్రికరణశుద్ధిగా జరగడంలేదేమోననిపిస్తున్నది. ధరల నియంత్రణకు సమీక్షలు, సమావేశాలకు కొరతలేదు. కమిటీల మీద కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, అక్రమంగా నిల్వ చేసే దళారులపై చర్యలు తీసుకుంటాం, అవసరమైతే ఎస్మాచట్టాన్ని ప్రయోగిస్తామంటూ హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలుతెచ్చారు. బ్లాక్ మార్కెటర్లను జైళ్లకు పంపించారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. అవి రానురాను తగ్గిపోతున్నాయి. అధికారులను, వారి వారి విధులను స్వేచ్ఛగా చేయనివ్వడం లేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయజోక్యం, తమ సిఫార్సులకు రాజకీయ ఒత్తిడిలకు లొంగని సమర్థవంతమైన అధికారులను బదలీవేటుతో శంకరగిరి మాన్యాలు పట్టించడం ఏనాటి నుంచో ఆరంభమైంది. అందుకే అప్పటి భయభక్తులు ఇప్పుడు లేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పొచ్చు. బిల్లు,బెల్లు అనే తీరులోనే వ్యవహరించేవారే ఎక్కువైపోయారు. దీనికితోడు రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు మరికొందరు అక్రమ వ్యాపారస్తులతో మమేకమవుతున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇదేమీ కొత్త విషయం కాదు. ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. రాజకీయమే ఒకవ్యాపకంగా జీవించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బుసంపాదనే ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలా రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంతవరకు ఉందని చెప్పకతప్పదు. కొందరు బడా వ్యాపారులతో మరికొందరు రాజకీయ నాయకులు అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. చివరకు ఈ భారమంతా ప్రజలు భరించకతప్పడం లేదు.దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేవనే ధీమా అక్రమవ్యాపారుల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి ముఖ్యకారణాల్లో ఇదొకటి. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం కూడా ఉందనేది నిర్వివాదం. పప్పుదినుసులే కాదు పేదలు నిత్యంవాడే కారం, ఉప్పు,నూనెలు వంటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పప్పుదినుసుల సాగు వివిధ కారణాలతో తగ్గిపోతున్నమాట వాస్తవమే. చీడపీడలుపెద్ద ఎత్తున నష్టంచేసి ఉత్పత్తులను గణనీయంగా తగ్గిస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో దిగుబడులు తగ్గుతాయని ముందుగానే ఊహించిన కొందరు దళారులు పావులు కదిపి సరుకులను అక్రమంగా నిల్వ చేసుకుంటున్నారు. కానీ ఈ విషయంలో పాలకులకు ముందుచూపులేకపోవడం దురదృష్టకరం. దీంతో దళారులు కృత్రిమ కొరత సృష్టించి ధరలను పెంచుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు పటిష్టమైన ఒక వ్యవస్థను ఎంతో ముందుచూపుతో మన పెద్దలు ఏర్పాటు చేశారు. కానీ ఆ వ్యవస్థ కూడా రానురాను నిర్వీర్యమైపోతున్నది. ప్రజలకు నిత్యం అవసరమయ్యే సరుకుల కొరత ఏర్పడినప్పుడు సామాన్యులకు అందుబాటులో లేకుండా ధరలు పెరుగుతున్నప్పుడు ఒక పద్ధతి ప్రకారం ప్రజలకు కొంతలో కొంతమేరకైనా సరుకులు అందించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటుచేశారు. కాలక్రమేణ అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. అటు రైతులకు నష్టం లేకుండా, ఇటు వినియోగదారులకు భారంలేకుండా సమన్వయ పరుస్తూ ఈ వ్యవస్థ కొంతకాలం ఎంతో సమర్థవంతంగా పనిచేసింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. అటు రైతుకు గిట్టుబాటుకాక అల్లాడుతుంటే ఇటు మార్కె ట్లో చూస్తే వినియోగదారులు కొనలేక నానాయాతలు పడుతున్నారు. ఆ ఉత్పత్తులన్నీ ఏమవుతున్నాయి? ఎక్కడె క్కడ గోదాముల్లో ఉంటున్నాయి?అవి ఎవరివి? నిబంధన లను అతిక్రమించి దాచిన అక్రమ నిల్వలు ఎన్ని? తదితర వివరాలు అధికారులకు తెలియకుండా పోయే అవకాశం ఏమాత్రం లేదు.వాటిని బయటపెట్టి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురాగలిగితే కొంతమేరకైనా ధరలు తగ్గే అవకాశాలు ఉంటాయి. అంతేకాదు కొన్ని రాష్ట్రాల్లో రైతుల కోసం కట్టిన గోదాములు కొందరు దళారులకు కల్పతరువుగా మారిపోయాయి. రైతుల పేరుమీదనే ఆ గోదాములలో రైతుల సరుకులు నింపి బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని రేట్లు బాగా పెంచుకొని అమ్ముకుంటు న్న సంఘటనలు కోకొల్లలు. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి, నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు కానీ కూలీనాలి చేసుకునేవారు రెక్కాడితేకానీ డొక్కాడని వారు, నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి వారు, పరిమితివర్గాలదే సమస్య అంతా. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్రాల పాలకులు అదుపులేకుండా పెరిగిపోతున్న ధరల విషయంలో మాటలు, హెచ్చరికలతో కాకుండా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

శాస్త్ర పండితుడైనప్పటికి,
లోకజ్ఞానం లేకుంటే
మూర్ఖునితో సమానమే.



చాణక్యుడు

ఎవరినీ నొప్పించకుండా మంచిని
సాధించగలిగిందే ఉత్తమ
విధానం.



పుల్లర్

## ప్రజావాక్కు

### నామమాత్రపు క్రీడా ప్రాంగణాలు ఎందుకు?

ఈ మధ్యకాలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసింది. కానీ అది పూర్తిస్థాయిలో దాని లక్ష్యాన్ని చేరేందుకు చాలా దూరంలో ఉంది. క్రీడా ప్రాంగణం అనేబోర్డు ఉన్నకమాన్లు మాత్రమేమనకు ప్రతి గ్రామంలో కనిపిస్తాయి. కానీ ఆ బోర్డు వెనుక గుట్టలు బండలు చెట్లు ఇటువంటి వాటి ముందు క్రీడా ప్రాంగణం అనే బోర్డు పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. దీనివల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు.ఇలాంటిప్రాంగణాలు గ్రామానికి ఒకటిఅవసరం లేదు. మండల స్థాయిలో అన్ని సదుపాయాలతో అన్ని ఆటలకు అవసరమైన వస్తువులను ఇచ్చి అన్ని సౌకర్యాలను కల్పించి గ్రామగ్రామాల నుంచి ఆసక్తిగల యువకులకు వివిధ స్థాయిల్లో పోటీలు నిర్వహించి వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసి అలా జిల్లాస్థాయినుంచి జాతీయస్థాయివరకు క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఉన్నప్పుడే వాటికి సరైన అర్థం ఉంటుంది.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేటజిల్లా

### కేంద్రం నిర్ణయాలు భేష్!

ప్రధాని మోడీ నేతృత్వంలో బుధవారం జరిగిన ఆర్థిక కేబినెట్ సమావేశం ఈ ఖరీఫ్‌లో 14 పంటలకు సంబంధించిన కనీస మద్దతు ధరలు 5.3 శాతం నుండి 10.35 శాతం వరకు పెంచింది. దీనివలన రైతులకు లాభం చేకూరనుంది. అలాగే ఈ సమావేశంలో ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బి.ఎస్.ఎన్.ఎల్‌కు ఇప్పటివరకు 3,22,000 కోట్ల మొత్తాన్ని పునరుద్ధరణ ప్రణాళికగా ప్రకటించడం, అధీకృత మూలధనం పెంపు 4జి, 5జి స్పెక్ట్రమ్ కేటాయింపు వంటి నిర్ణయాలు తీసుకోవడం వలన దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు మరిన్ని మెరుగైన సేవలు అందుతాయి. ఈ రెండూ హర్షణీయాలే.

-డి.జె. మోహనరావు, శ్రీకాకుళంజిలా

### మనసులో మాట

గడప, గడపకు కార్యక్రమంలో గుంటూరు తూర్పు శాసన సభ్యులు మహిళలు సర్వనాశనం అవ్వాలని శాపనార్థాలు పెట్టారు. నిజానికి నాలుగు సంవత్సరాలుగా అదే కార్యక్రమం అమరావతితో మొదలై రాష్ట్రమంతా నిర్విఘ్నంగా కొనసాగుతున్నది.గౌరవ శాసనసభ్యులుమనసులోని మాట నర్మగర్భంగా చెప్పారు.ఒక్క ఛాన్స్ ఇచ్చి ఇప్పటికే సర్వనాశనం అయ్యారు. ఇంకా కసి తీరక శాపనార్థాలు పెట్టడం భావ్యంకాదు. పై నుంచి కింది వరకు ఒకే భావజాలంతో క్రమశిక్షణతో అమలు జరుగుతున్న ఈకార్యక్రమానికి పై వాళ్ల సహకారం కూడా తోడవడం కొసమెరుపు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### జెవికె కిట్లు స్కూల్ పాయింట్‌కే చేర్చాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వస్కూళ్లలో చదివేవిద్యార్థులకు జగనన్న విద్యాకానుకద్వారా షూస్, యూనిఫామ్,సాక్స్,బెల్ట్, టెక్స్ట్ బుక్స్, వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్ ఉచితంగా పంపిణీ చేయడం హర్షణీయం. ఈ విధంగా విద్యాసామాగ్రి పేద పిల్లలకు ఇవ్వడంద్వారా వారికి నాణ్యమైన విద్యను అందచేయడానికి తోడ్పడుతుంది. జెవికె కిట్లను ప్రభుత్వం స్కూళ్ల తెరిచే రోజు నాటికే స్కూల్‌పాయింట్ వద్దకు చేరుస్తామని చెబుతోంది. కానీ కాంప్లెక్స్ స్కూళ్ల వద్దకు మాత్రమే చేరుస్తున్నారు. అక్కడి నుండి ఉపాధ్యాయులు తమతమ స్కూళ్లకు తీసుకొని పోవాల్సి వస్తుంది. గత రెండు ఏళ్లలో ఉపాధ్యాయులు స్కూళ్లకు తీసుకొనిపోవడంలో ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులకు ఇబ్బంది అవుతుంది. గతంలో ఉపాధ్యాయులు వీటిని తమ సొంతబైకుల మీద తీసుకొని వెళ్తూ ప్రమాదాలకు గురయ్యారు. కనుక జెవికె కిట్లలోని అన్ని ఐటమ్స్ ఒకేసారి స్కూల్ పాయింట్ వద్దకు చేర్చాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### అన్ని పాఠశాలలను అభివృద్ధి చేయాలి

మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా తెలంగాణలో మూడో వంతు ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం పాఠశాలలను అభివృద్ధి చేయాలి. ప్రభుత్వరంగంలో మరిన్ని ఐఐటి, ఇతర పరిశోధనసంస్థలు, ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటుకు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు చొరవచూపాలి. విద్యారంగంలోని ఖాళీలన్నిటినీ భర్తీ చేసి తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలి. విద్యారంగ అభివృద్ధికి నిధులు కేటాయించాలి. విద్యారంగానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు జరపాలి. నూతనంగా ఏర్పాటుచేసిన జిల్లాల్లో ప్రభుత్వరంగంలో డైట్, బిఈడి, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఫార్మసీ, వ్యవసాయ కళాశాలలు, నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### బోగీల సంఖ్య పెంచాలి

రైళ్లు భారత ప్రజల జీవనాడులుగా పేరు గావించినవి. మొన్నటి కరోనా లాక్‌డౌన్ ఎత్తివేసిన తరువాత క్రమక్రమంగా అన్ని రైళ్లను పునరుద్ధరించారు. కానీ ఉన్నత తరగతి ప్రజలు ప్రయాణించే ప్రీమియం రైళ్లుఎక్కువగా అన్ని మార్గాల్లో ప్రవేశపెడుతున్నారు.సాధారణ మెయిల్, ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లను పూర్తిస్థాయిలో నడుపుటలేదు. ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసి అవే రైళ్లను ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చి సాధారణ బోగీలను తగ్గించడంతో పేద ప్రజలు రైళ్లలో ప్రయాణించడం కష్టదాయకంగా ఉంది.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

ఒక్క మాట

# ప్రజారోగ్యానికి పొంచివున్న ప్రమాదం

**ఇరవైశాతానికిపైగా డాక్టర్లు, స్పెషలిస్టులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. అక్కడ తమ నైపుణ్యాన్ని మరింత పెంచుకొని అక్కడే స్థిరపడేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక్కడి ప్రజల డబ్బుతో చదివి స్వదేశాన్ని, బంధుమిత్రులను వదిలి వేలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న విదేశాలకు చేరుకొని అక్కడి ప్రజలకు సేవచేయాలని ఎందుకు ఆరాటపడుతున్నారో పాలకులు మనస్సు పెట్టి ఆలోచించాలి. వారికి అక్కడ లభిస్తున్న సదుపాయాలు, జీతభత్యాలు ఇక్కడ మన పాలకులు ఇవ్వలేకపోవడం వల్లనే అక్కడికి పోతున్నారనేది అందరికి తెలిసిందే. ఇన్ని లోపాలతో వైద్యఆరోగ్య వ్యవస్థ కొట్టుమిట్టాడుతున్న తరుణంలో కొవిడ్ లాంటి మరో ఉపద్రవం ఏది వచ్చినా తట్టుకునే పరిస్థితుల్లో భారత్ లేదు.**

దామెర్ల సాయిబాబ

'అప్పిచ్చువాడు వైద్యుడు... ఎప్పుడూ ఎడతెగక పారు ఏరు...'లాంటి వసతులు ఉన్న చోటునే నివాసానికి ఎంపిక చేసుకోవాలని సుమతీశతకకారుడు ఏనాడో చెప్పారు. వైద్యానికి ఎంత ప్రాముఖ్యత ఉందో ఇంతకుమించిన ఉదాహరణ చెప్పక్కర్లేదు. ఆరోగ్యమే మహాభాగ్యమంటూ ప్రజారోగ్యమే తమ ధ్యేయమని పాలకులు ఎంతగా చెపుతున్నా, స్వాతంత్య్రం వచ్చిన తరువాత కూడా వైద్యరంగానికి అంతగా ప్రాముఖ్యత ఇవ్వలేదనే చెప్పొచ్చు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు అందించే దిశలో పాలకులు అడుగులు వేయలేదనే విషయం అటు కేంద్ర పాలకులు కానీ, ఇటు రాష్ట్రాల అధినేతలు కానీ వైద్యరంగానికి కేటాయించిన నిధులే వెల్లడిస్తున్నాయి. 140 కోట్లకుపైగా జనాభా కలిగిన భారత్ తన జిడిపిలో కేవలం ఒకటిన్నరశాతం ఆరోగ్యసేవలకు వ్యయం చేస్తున్నదంటే అర్థం చేసుకోవచ్చు. కొన్ని రాష్ట్రాలు కేవలం తమ డిఎస్‌డిపిలో ఒక్కశాతం కూడా నిధులు జనారోగ్యానికి కేటాయించలేకపోతున్నారంటే ఏ మాత్రం ప్రాధాన్యత ఇస్తున్నారో బోధపడుతున్నది. అలాని ఏమీ చేయలేదని చెప్పడం లేదు. ప్రజారోగ్యం కోసం దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టారు, పెడుతున్నారు. డాక్టర్లు, సిబ్బంది ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్న మాట కూడా కాదనలేం. కానీ పెరుగుతున్న రోగాలు, జనాభాకు అనుగుణంగా అది సరిపోవడంలేదనే విషయం కూడా పాలకులకు తెలియందికాదు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థత బయటపడుతుందంటారు. మొన్న కరోనా మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్నదనే విషయం ఎంతో ముందుగానే సమాచారం ఉంది. చైనాలో ఆ రక్కసి ఆవిర్భావం తరువాత భారత్‌లోకి ఆ రాక్షసి ప్రవేశించడానికి కొంతసమయం ఉన్నా ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమయ్యారు. ఒక దశలో దాన్ని నియంత్రించేందుకు ప్రయత్నాలు చేసినా, అందుకు తగిన అవసరమైన వనరులు లేక చతికిలపడాల్సి న పరిస్థితులు ఏర్పడ్డాయి. కరోనా వైరస్‌ను నియంత్రించడంలో కానీ, చివరకు కరోనా సోకిన వారికి కనీస వైద్యం అందించి ఆదుకోవడంలో డొల్లతనం బయటపడింది. అవసరం మేరకు పడకలు లేవు. సిబ్బందిలేరు. మందులు లేవు, చివరకు రోగనిర్ధారణ పరీక్షలను కూడా సమయానికి చేయలేని నిస్సహాయస్థితి. మెడికల్ హబ్‌గా దేశంలోనే గుర్తింపు తెచ్చుకున్న హైదరాబాద్‌లోనే ఈ పరిస్థితి నెలకొన్నదంటే దేశంలో మారుమూలఉన్న గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. వ్యాధిబారిన పడినవారి చికిత్స సంగతి దేవుడెరుగు. రోగనిర్ధారణకు అవసరమైన పరీక్షలు చేయించుకోవడం కూడా గగనమైపోయింది. పడకలు కావాలన్నా, పరీక్షలు చేయించుకోవాలన్నా ముందుగా రిజర్వు చేసుకోవాలని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు సూచించాయి. కరోనాపై చేస్తున్న యుద్ధంలో ముందువరసలో ఉన్న డాక్టర్లు ఇతర సిబ్బందిని ఆవైరస్ రక్కసి వదిలిపెట్టలేదు. దేశవ్యాప్తంగా ఎందరో డాక్టర్లు ఆ రక్కసికి బలైపోయారు. చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్న రోగుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోయింది. చెస్ట్ ఆస్పత్రిలో శ్వాస ఆడడం లేదని, ఆక్సిజన్ పెట్టడం లేదని, ఒక యువకుడు వాట్సాప్ వీడియో ద్వారా తన తండ్రికి తెలియచేసిన మరో గంటలోనే ప్రాణంవదిలాడు. మరొక ఇంజినీర్ శ్వాసకోశ సమస్యతో ఏ ఆస్పత్రికి వెళ్లినా చేర్చుకునేందుకు నిరాకరించారు. ఆ తర్వాత కార్పొరేట్ ఆస్పత్రుల చుట్టూ తిరిగాడు. ఒకటికాదు, రెండుకాదు అరడజన్ ఆస్పత్రుల మెట్లెక్కి ప్రాణాలు కాపాడాలంటూ ప్రాధేయపడ్డాడు.చివరకు తిరిగి తిరిగి ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి చేరుకోవడంతో అక్కడ చికిత్స అందిస్తుండగా ప్రాణాలు వదిలాడు. గుండెను పిండిచేసే హృదయవిదారకమైన ఇలాంటి సంఘటనలు దేశంలో కోకొల్లలుగా జరిగాయి.ఇక మరొకపక్క కొవిడ్ బాధితులకు చికిత్స పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసిన కొన్ని కార్పొరేట్ ఆస్పత్రుల యాజమాన్యాల తీరుపై నేటికీ కథలుకథలుగా చెప్పుకుంటున్నారు. కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులు ప్యాకేజీలు ప్రకటించారు. బీదాబిక్కేకాదు మధ్యతరగతి ప్రజలు కూడా అటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితులు ఆనాడు దాపురించాయి. దేశంలో నేటికీ అనేక ప్రాంతాల్లో అదే పరిస్థితి కొనసాగుతున్నది.డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదు. అవసరం మేరకు సిబ్బంది లేరు.ఒకవేళ వారంతా ఉన్నా మందులు ఉండవు. ప్రాణాపాయం నుండి కాపాడే అత్యవసర మందులు సరేసరి. కనీసం మామూలు మందులు కూడా కొన్ని ఆస్పత్రుల్లో అందుబాటులో ఉండడం లేదు. బయటకువెళ్లి కొనితెచ్చుకోమని చీటీలు రాసి ఇవ్వడం పరిపాటిగా మారిపోయింది. దీనికితోడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇచ్చేమందులు వాడితే పనిచేయవని,రోగాలు తగ్గవనే అనుమానాలు పెరిగిపోతున్నాయి. ఇంకొక పక్క నకిలీ, నాసిరకం మందులు విజృంభించి పోతున్నాయి. వీటిని నియంత్రించడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కోట్లాది కుటుంబాలకు వైద్యం అందుబాటులో లేదు.భారత్ జనాభాలో 30 శాతానికి ఆరోగ్యబీమా సౌకర్యం లేదని నీతిఆయోగ్ ఏనాడో వెల్లడించింది. సర్వజన ఆరోగ్య రక్షణ కోసం 2018 సెప్టెంబరులో ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జనారోగ్య పథకాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోనే ప్రభుత్వ రాయితీ మీద నడిచే అతిపెద్ద పథకం ఇది.అయినా నేటికీ ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో కనీస వైద్యానికి నోచుకొని కోట్లాది మంది నిరుపేదలున్నారు. గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ సమస్యను కొందరు మరింతగా పెంచుతున్నారు. ఆస్పత్రుల్లో అటెండర్లుగా, వార్డుబాయ్‌లుగా పనిచేస్తున్న వారు గ్రామాల్లో డాక్టర్లుగా బాహాటంగా బోర్డుపెట్టుకొని వైద్యులుగా చెలామణి అవుతున్నారు. కనీసం మందుల పేర్లు కూడా స్పష్టంగా రాయలేనివారు ఈ డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్న చిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు; ఇలాంటి వారు కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులకు రోగులకు మధ్య దళారులుగా వ్యవహరిస్తున్నారు. ఎలాంటి అర్హతలు లేని ఇలాంటి వైద్యులు చేసే చికిత్సతో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.ఈ పరిస్థితి దేశవ్యాప్తంగా అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించేఅంశం. నేటికీ భారత్ ప్రజారోగ్యవ్యవస్థ కొవిడ్ వంటి ఉపద్రవాలను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజారోగ్యాన్ని కాపాడే పరిస్థితుల్లో లేదని చెప్పొచ్చు. నగరాల్లో జనాభా పెరగడానికి అనారోగ్య సమస్యలు కూడా కారణాలవుతున్నాయి. గ్రామాల్లో వైద్యం అందుబాటులో లేకపోవడంతో నగరాలకు వలసబాట పట్టి అక్కడే ఏదో జీవనోపాధి చూసుకొని కాలం గడుపుతున్న నిరుపేదలు పెద్దసంఖ్యలోనే ఉన్నారు. రానురాను నగరాలకువలసలు పెరిగిపోతున్నాయి.డాక్టర్ల కొరతతీవ్రంగా ఉంది. అల్లోపతితోపాటు హోమియోపతి,ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగ తదితర అన్నివిభాగాల్లో కలిపి భారతదేశంలో లక్ష మంది జనాభాకు ఎనభైమంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టాకలిగిన అర్హులు లక్షకు ముప్పైఆరుమంది మాత్రమే. ప్రమాణాల ప్రకారం రోగుల నిష్పత్తి ప్రతి వెయ్యి మందికి ఒక డాక్టర్ ఉండాలి. కానీ భారత్‌లో లక్షాపదహారువేల మందికి ఒక డాక్టర్ ఉన్నాడు. ప్రతియేటా దేశవ్యాప్తంగా దాదాపు అరవైవేల మందికిపైగా ఎంబిబిఎస్ పట్టాతో డాక్టర్లుగా బయటకు వస్తున్నారు. ఇందులో అధికశాతం మంది ప్రైవేట్ విద్యాకళాశాలలో చదివినవారే. భారీగా రుసుము చెల్లించి, ఇతర ఖర్చులు పెట్టి డిగ్రీలు పొందినవారే. ప్రభుత్వరంగంలో కానీ, గ్రామీణ ప్రాంతాల్లో కానీ పనిచేయడానికి అంతగా ఇష్టపడడం లేదు. ఇరవైశాతానికిపైగా డాక్టర్లు, స్పెషలిస్టులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. అక్కడ తమ నైపుణ్యాన్ని మరింత పెంచుకొని అక్కడే స్థిరపడేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక్కడి ప్రజల డబ్బుతో చదివి స్వదేశాన్ని, బంధుమిత్రులను వదిలి వేలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న విదేశాలకు చేరుకొని అక్కడి ప్రజలకు సేవచేయాలని ఎందుకు ఆరాటపడుతున్నారో పాలకులు మనస్సు పెట్టి ఆలోచించాలి. వారికి అక్కడ లభిస్తున్న సదుపాయాలు, జీతభత్యాలు ఇక్కడ మన పాలకులు ఇవ్వలేకపోవడం వల్లనే అక్కడికి పోతున్నారనేది అందరికి తెలిసిందే. ఇన్ని లోపాలతో వైద్యఆరోగ్య వ్యవస్థ కొట్టుమిట్టాడుతున్న తరుణంలో కొవిడ్ లాంటి మరో ఉపద్రవం ఏది వచ్చినా తట్టుకునే పరిస్థితుల్లో భారత్ లేదు. క్షేత్రస్థాయిలో వాస్తవికతను దృష్టిలోఉంచుకొని వైద్య,విద్యరంగాలకు అవసరమైన ప్రాధాన్యత ఇవ్వాలి. అంతేకానీ దాహమైనప్పుడు బావి తవ్వుకున్నట్లుగా ఇలాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడు ఏదో హడావుడి చేస్తే ప్రయోజనం ఉండదనే విషయాన్ని పాలకులు గుర్తించాలి. ●

# ఎన్ని చట్టాలు తెచ్చినా ఆగని అఘాయిత్యాలు!

బి. మధుసూదన్‌రెడ్డి

ఈ మధ్యకాలంలో బాలికలపై జరుగుతున్న పైశాచిక హత్యాచారాలు అత్యంత హృదయవిదారకం. ప్రతి ఒక్కరి మనస్సుల్ని తీవ్రంగా గాయపరిచేవే! ఈ మధ్యకాలంలో అన్నెంపున్నెం ఎరుగని బాలికపై జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యాచారాలు, సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయి. అయితే ఈ ఘోర, కిరాతక, దుర్మార్గపు చర్యలకు పాల్పడింది ఎక్కువ శాతం టీనేజ్ కుర్రాళ్లు కావడం, అందులో పెద్ద పెద్ద హోదాలలో ఉన్న వారి పిల్లలు సైతం ఉండడం ఏమాత్రం జీర్ణించుకోలేని విషయం. దీన్నిబట్టి ఈ సమాజంలో డబ్బు, గొప్ప పేరు ప్రతిష్టలు ఉన్న కొంతమంది తల్లిదండ్రులు విపరీత, విచ్చలవిడి స్వేచ్ఛను తమ పిల్లలకు ఇవ్వడం కూడా చేజేతులారా తమ పిల్లలను పెడద్రోవలో పయనించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లయింది. ఒక విధంగా చెప్పాలంటే దిశ వంటి కఠిన చట్టాలను ఎన్ని తీసుకువచ్చినా ఆడపిల్లల భద్రత రోజురోజుకు తీవ్ర ప్రశ్నార్థకంగా మారుతుండటం అత్యంత ఆందోళన కలిగించే విషయం. దీనికంతటికి ప్రధానకారణాలు ఒక్కసారి పరిశీలిస్తే తల్లిదండ్రులు తమతమ పనుల్లో తీరిక లేకుండా ఉంటూ తమ పిల్లల పర్యవేక్షణ విషయాన్ని గాలికి వదిలేయడం, కొంత మంది తల్లిదండ్రులు పట్టించుకున్నా పిల్లలు వినకపోవడం, ఏదోలా వేలాది రూపాయల ఫీజులు కట్టి కాలేజీలకు పంపిస్తే తమ బాధ్యత తీరిపోయిందని భావించి, తమ పిల్లల వ్యవహారశైలి, చెడు నడవడిక పట్ల అత్యంత అశ్రద్ధగా వ్యవ హరించడంతో టీనేజ్ కుర్రాళ్ల అదుపుతప్పి చెడు స్నేహాల బారినపడి, మత్తుపదార్థాలకు వివిధ రకాల వ్యసనాలకు అల వాటుపడి ఇలాంటి పైశాచిక హత్యాచారాలకు తెగబడుతున్నారు అనేది ఎవరు కాదనలేని వాస్తవం. అదే విధంగా యూట్యూబ్ వంటి ఛానెళ్లు, సినిమాలు, సీరియల్స్‌లో చూపించే అత్యంత అసభ్యకరమైన జుగుప్సాకరమైన సన్నివేశాలు, అగ్రవేశాలు,ఉద్రేకం, హింసాకాండతో కూడిన ఎపిసోడ్లు కూడా టీనేజ్ కుర్రాళ్లపై విపరీత ప్రభావం చూపి వారు తమ విలువైన జీవితాలను ఇలా సర్వనాశనం చేసుకోవడానికి కేంద్ర బిందువుగా నిలుస్తున్నాయి అనేది అక్షర సత్యం. ఏదిఏమైనా ప్రస్తుత సమాజంలో ప్రతిరోజూ ఏదో ఒక నిర్మానుష్యమైన ప్రదేశంలో ఆడపిల్లలపై అఘాయిత్యాలు పేట్రేగిపోతూ, నిరాటంకంగా యధేచ్ఛగా కొనసాగుతూ ఆడపిల్లలు గల తల్లిదండ్రులకు ఎనలేని తీవ్ర గర్భశోకాన్ని తీరని ఆవేదనను మిగుల్చుతున్నాయనే చేదువాస్తవం మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరి హృదయాలను తీవ్రంగా గాయపరిచేదే. ఏమైనా అత్యంత రక్షణాత్మక బ్రహ్మాస్త్రం వంటి శక్తివంతమైన దిశ యాప్‌ను ప్రతి ఇంటిలోని ఆడపిల్లలు డౌన్‌లోడ్ చేసుకునే విధంగా మరింతగా చైతన్యం, అవగాహన తీసుకురావాల్సిన గురుతర బాధ్యత పోలీసు డిపార్టుమెంట్ వారిపై ఎంతైనా ఉంది. అదే విధంగా చెడు దోవలో, వక్రమార్గాన పయనిస్తూ, ఆడపిల్లల పట్ల అసభ్యంగా, నీచంగా ప్రవర్తించే టీనేజ్ కుర్రాళ్లపై పోలీసు డిపార్ట్‌మెంట్ వారు అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ, వారిపై కొరడా ఝుళిపించాల్సిన అవశ్యకతతోపాటు చట్టం అంటే తమ చుట్టం కాదని, అది ఒక చెలగాటం అని, దానితో పెట్టుకుంటే తమ జీవితాలకు నామరూపాలు ఉండవని, తమ బతుకులు అధోగతి పాలు అవ్వడం, జైలు ఊచలు లెక్కబెట్టడం తథ్యం అనే భయాన్ని మన పోలీసు డిపార్టుమెంట్, న్యాయవ్యవస్థ ఈ టీనేజ్ కుర్రాళ్లకు కలిగించేలా చేయడం తక్షణ కర్తవ్యం, బాధ్యత వారిపై ఎంతైనా ఉంది. ఈ సందర్భంగా ఆడపిల్లలపై జరిగే అఘా యిత్యాలకు పూర్తిస్థాయిలో సంపూర్ణంగా ఫుల్‌స్టాప్ పడాలి. వారి రక్షణ ప్రశ్నార్థకం కాకుండా వారికి అన్ని విధాలా స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు కల్పించేలా ప్రతి ఒక్క ప్రజానీకం యుద్ధ ప్రాతిపదికన అవిరళ కృషి సల్పాలి. ●

# మావోయిస్టుల మనసు మారదా?



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

మావోయిస్టు అగ్రనాయకుడు కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్ అనారోగ్యంతో ఇటీవల కన్నుమూశారు. ఈ మేరకు ఆ పార్టీ మీడియా ప్రతినిధి అభయ్ ఒక ప్రకటనలో తెలిపారు. కోటి రూపాయల రివార్డుగల కామ్రేడ్‌ను కోల్పోయిన ఆ పార్టీకిది తీరని నష్టం. కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యుడిని పోగొట్టుకోవడమంటే వారి ఉద్యమానికిది పెద్ద దెబ్బ. దండకారణ్యంలో సెంట్రల్ రీజినల్ బ్యూరో కార్యదర్శిగా ఎన్నో దాడులకు వ్యూహరచన చేసి అనేక మంది పోలీసులు,రాజకీయ నాయకుల హత్యల వెనుక ఆయన హస్తముందని బలంగా విశ్వసిస్తున్నారు. ఆ రకంగా పార్టీలో ఆయనకు గుర్తింపు లభించింది. ఏకంగా అలా పొలిట్‌బ్యూరోలో స్థానం సంపాదించారు. గత సంవత్సరం తెలంగాణ మావోయిస్టుపార్టీ కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యుడు నారాయణ అలియాస్ హరిభూషణ్, మరో ప్రముఖ నాయకురాలు భారతక్క కొవిడ్ మహమ్మారి బారినపడి అనారోగ్యంతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. వాస్తవానికి కొవిడ్‌కు గురై అసువులు బాసిన మావోయిస్టులు చాలా మందే ఉన్నారు. బయట ప్రపంచానికి తెలియని ఇంకా ఎందరో అనారోగ్యంతో దండకారణ్యంలో కాలం చేశారు. తాజాగా కటకం సుదర్శన్ దండకారణ్యంలో గుండెపోటుకు గురై మరణించాడు. మూడేళ్ల క్రితం రామన్న అనే మరో మావోయిస్టు నాయకుడు సైతం గుండెపోటుతో మరణించాడు. అంతకుముందు సంవత్సరం మరో మావోయిస్టు అగ్రనేత అక్కిరాజు హరగోపాల్ అలియాస్ ఆర్కే దండకారణ్యంలోనే అనారోగ్యంతో కన్నుమూసిన విషయం విదితమే. అంతకు పూర్వం మలేరియా కారణంగా మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులతోపాటు మరికొందరు ముఖ్యులు మరణించారన్న సంగతి మరవరాదు.ఇలా అన్నీ దుర్వార్తలే తప్ప ప్రజలు గొప్పముందడుగు వేశారని గాని, వారి జ్ఞానస్థాయి పెరిగి ఆర్థికంగా ఎదిగారని గాని మంచి వార్తలేవీ లేవు. దశాబ్దాల తరబడి ఇలా అడవుల్లో అరణ్యాలలో మావోలు కన్నుమూస్తే ఏమిటి ప్రయోజనం? ఏ ప్రజలకు ఉపయోగం?అన్న ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతుంది. కాని సమాధానం కనిపించదు. 2021 సంవత్సరంలోనే తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో గడ్చిరోలి జిల్లా అడవుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మహారాష్ట్రకు చెందిన కేంద్ర కమిటీ ముఖ్యనాయకుడు మిలింద్ తేల్‌తుమ్డే మరణించాడు. అతనితోపాటు మరో 15 మంది ముఖ్య మావోయిస్టులు మృతి చెందారు. అనేక అత్యాధునిక ఆయుధాలను కోల్పోయారు. కోలుకోలేని భారీ నష్టం చవిచూశారు. ఇదంతా దేనికి సంకేతం? మావోలు యుద్ధం చేస్తున్నారనడానికి ఇంతకన్నా బలమైన ఉదా



హరణ ఇంకేముంటుంది? దశాబ్దం క్రితం ఉత్తర తెలంగాణ నుంచి మావోయిస్టుపార్టీలో ఉన్నతస్థాయికి ఎదిగిన కీలక నాయకుడు మల్లోజులకోటేశ్వరరావు అలియాస్ కిషన్ దశాబ్దం కిందట పశ్చిమబెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కన్నుమూశాడు.మరో కీలక నాయకుడు రాజ్‌కుమార్ అలియాస్ ఆజాద్ సైతం ఆదిలాబాద్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఇలా చెప్పుకుంటూపోతే అన్నీ నిరాశజనకమైన సంగతులే. ఇలా ఒక్కొక్కరు అసువులు బాస్తే, కొత్త తరం నాయకత్వం మృగ్యమవుతూ ఉంటే ఎక్కడికీ ప్రస్థానం? అన్న ప్రశ్న తప్పని సరిగా ప్రతి చైతన్యవంతమైన పౌరుడు వేసుకోవలసిన సమయమిది. విచిత్రమేమిటంటే ఛత్తీస్‌గఢ్‌లో పార్టీలో ఆధిపత్యం కోసం, విరోధంతో మావోయిస్టు నాయకులనే కిందిస్థాయి వారు కాల్చిచంపిన సంఘటనలు కోకొల్లలు చోటుచేసుకున్నాయి. ఎన్‌కౌంటర్లలో మావోయిస్టులు మరణించిన ప్రతిసారి ఇది ఇన్‌ఫార్మర్ల పనే అంటూ అమాయక ఆదివాసీ యువకులను మావోయిస్టులు హతమార్చారు. ఒకేసారి పదుల సంఖ్యలో ఆదివాసీలను ఛత్తీస్‌గఢ్‌లోనే చంపి మరణ మృదంగం మోగించారు. విప్లవమంటే ఇలా ఉంటుందా? ప్రజల సమాధులు పెంచడమే విప్లవమా? అన్న అనుమానం కలిగేలా మావోయిస్టుల కార్యక్రమాలుంటే ఇదంతా దేనికి సంకేతం? అద్భుతశక్తిసామర్థ్యాలు,ఆలోచనల బలిమి గలవారు ఇలా నిరర్థక, నిష్ఫల మార్గంలో ప్రయాణిస్తూ అభివృద్ధిని ఆటంకపరచడం, జరిగిన కొద్దిపాటి అభివృద్ధిని ధ్వంసం చేయడం వల్ల ఒరిగిందేమిటి? ఒరగబోయేదేమిటి అన్న ప్రశ్న మావోయిస్టు సైతం ఆత్మవిమర్శ చేసుకోవలసిన సందర్భమిది. ప్రజాస్వామ్యయుగంలో తుపాకి ద్వారా రాజ్యాధికారం కల్ల అని గమనించాలి. ఓవైపు భారతదేశం గొప్ప ఆర్థికశక్తిగా సాంకేతికరంగంలో అగ్రగామిగా నిలుస్తూ ప్రపంచాన్నే ఆశ్చర్యపరుస్తున్న సందర్భంలో వృద్ధిరేటు ఎవరూ ఊహించని రీతిలో దూసుకుపోవడాన్ని అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, నిపుణులు అభినందిస్తుంటే, చైనాను కాదని అనేక ఆధునిక పరిశ్రమలు, సంస్థలు భారతదేశంలో భారీగా పెట్టుబడులు ఉపాధిని పెంచగా మొత్తం సమాజం ఉన్నతీకరణ దిశగా బలంగా అడుగులు వేస్తున్న దృశ్యం స్పష్టంగా కనిపిస్తున్నది. మావోయిస్టులు సాయుధ పోరాటమంటూ, తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారమంటూ నినాదాలు చేస్తూ జనారణ్యానికి దూరంగా, ఉత్పత్తి శక్తులకు బహుదూరంగా దండకారణ్యంలో మకాం వేస్తే ఒరిగేది ఏమిటి? ఇంత అహేతుక పద్ధతిని అనుసరిస్తే ఎలా? అమెరికా, ఆస్ట్రేలియా జర్మనీ, జపాన్ దేశాధినేతలే భారత పలుకుబడికి, వృద్ధి తీరుకు ఫిదా అవుతుంటే మావోల మాటలకు మాన్యత లభిస్తుందా? 19-20వ శతాబ్దపు సిద్ధాంతాలు, ప్రాపంచిక దృక్పథం 21వ శతాబ్దపు కృత్రిమ మేధ ఆధారంగా సమాజం పురోగమిస్తున్న తరుణంలో అన్వయమవుతుందని విశ్వసించడం అందుకుగాను రక్తపుటేరులు పారించడం దారుణం, దుర్మార్గం. ప్రజల సాధికారత పెంచే వ్యక్తులు,శక్తులు, పార్టీలకే చరిత్రలో స్థానంలో ఉంటుంది తప్ప విప్లవం పేర విధ్వంసాలను, నరమేధాలకు పాల్పడే వారికి కాదు. మావోయిస్టులు వర్తమానాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకుని జీర్ణించుకుని కొత్త కార్యాచరణతో ముందుకొస్తారని ఆశిద్దాం. ●

# వారాహీ యాత్ర..బహిరంగ సభలు విజయవంతం చేయండి



**అన్నవరం జూన్9 (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా పత్తిపాడు నియో జవర్గం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధి నుండి జూన్ 14న జనసేన రాష్ట్ర అధ్యక్షుడుచే ప్రారంభమయ్యే వారాహి యాత్రకు జిల్లాలో పలుచోట్ల జరిగే బహిరంగ సభలకు పెద్ద ఎత్తున జనసైనికులు, వీర మహిళలు తరలివచ్చి విజయవంతం చేయాలని పత్తిపాడు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి వరుపుల తమ్మయ్య బాబు పిలుపు ఇచ్చారు. అన్నవరంలో గల శ్రీ రాఘవేంద్ర రెసిడెన్సిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వారాహి యాత్ర జూన్ 14న సాయంత్రం కత్తిపూడి, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్, ముమ్మిడివరం, పి గన్నవరం, రాజోలు, పాలకొల్లు, నరసాపురం మీదుగా భీమవరం బహిరంగ సభలలో పాల్గొంటూ యాత్ర కొనసాగుతుందన్నారు. సత్యనారాయణ స్వామి వారిని పవన్ కళ్యాణ్ దర్శించుకున్న అనంతరం వారాహి వాహనానికి కూడా ప్రత్యేక పూజలలో పాల్గొంటానన్నారు. జన సైనికులు మాట్లాడుతూ వారాహి యాత్ర ప్రత్యర్థులకు ఓ దండయాత్ర అని జన సైనికులకు అందరికీ ఉత్సాహ యాత్ర అని, పార్టీకి రాబోవు రోజులలో ఇది ఒక విజయ యాత్రగా అభివర్ణిస్తూ మాట్లాడు మాట్లాడారు. ఈ సమావేశంలో బండారు శ్రీనివాస్, బండారు రామారావు, నల్ల రామకృష్ణ, తుమ్మల సత్యేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# దహించు అగ్ని సేవలు అభినందనీయం : హెూం మంత్రి వనిత

**సీతానగరం, జూన్ 9 (ప్రభాత వార్త):** కాటవరం గ్రామంలో దహించు అగ్ని సేవలు అమూల్యమైనవని రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. దహించు అగ్ని ద్వారా పలు కార్యక్రమాలను ప్రారంభోత్సవం సందర్భంగా విచ్చేసిన హెూం మంత్రి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ పథకం ద్వారా 800 కుటుంబాలకు ప్రతిరోజు 20 లీటర్ల చొప్పున మినరల్ వాటర్ ఉచితంగా అందించనున్నారు. అనంతరం దహించు అగ్ని సంస్థ ఉచిత డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటుచేసి మూడు నెలల పాటు మారుమూల ప్రాంతాలలో ఉన్న వారికి ఉచిత డ్రైవింగ్ శిక్షణ అనంతరం ఉపాధి కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన డ్రైవింగ్ స్కూల్ ప్రారంభించారు. హెూంమంత్రి తానేటి వనితకు అమెరికన్ యూనివర్సిటీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెంట్ గోల్డెన్ అవార్డును, సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డును హెూం మంత్రి వనితకు బిషప్ డాక్టర్ థామస్, డాక్టర్ జయశీలన్ చేతుల మీదుగా బహుకరించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి వనిత మాట్లాడుతూ దహించు అగ్ని సేవలు అమూల్య మైనవని ఈ సంస్థ ద్వారా పేదలకు అనేక సహాయ సహకారాలు అందిస్తూ పేద యువతీ యువకులు స్వయం సమృద్ధి సాధించేలా డ్రైవింగ్, కుట్టు మిషన్లు, మ్యూజిక్ స్కూలు, అనాధలకు పెన్షన్, ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు ఎలాంటి అనేక కార్యక్రమాలు ఏళ్ల తరబడి చేస్తూ సమాజంలో అందరికీ ఆదర్శప్రాయంగా దహించు అగ్ని సేవలు ఉన్నాయని అన్నారు. ట్రస్ట్‌కి చెందిన బిషప్ డాక్టర్ థామస్, షీభా థామస్‌లు అభినందనీయులని హెూంమంత్రి తానేటి వనిత అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# సాంప్రదాయానికి తీర్మానం.. మావుళ్ళమ్మ తల్లికి పట్టు వస్త్రాలు





**అమలాపురం రూరల్, జూన్ 9 (ప్రభాత వార్త):** అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి గ్రామ దేవతగా పేరొందుతున్న శ్రీ మావుళ్ళమ్మ తల్లి అమ్మవారి తీర్థ మహెూత్సవాల్లో తెలుగు సాంప్రదాయానికి పెద్ద పీట వేశారు. తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవాల్లో స్వామివారికి రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు సమర్పించే మాదిరిగా గ్రామస్థాయిలో గ్రామ దేవత మావుళ్ళమ్మ తల్లి అమ్మావారికి గ్రామ సర్పంచ్ పట్టు వస్త్రాలు సమర్పించేలా పంచాయితీ తీర్మానం చేశారు. అందులో భాగంగానే అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు గ్రామ సర్పంచ్ చొల్లంగి శివాలిని అప్పాజీ దంపతులు ముందుకు వచ్చారు. సాంప్రదాయబద్ధంగా శుక్రవారం సర్పంచ్ దంపతులు పట్టు వస్త్రాలు తీసుకుని గ్రామ పెద్దలు, మేళతాళాల నడుమ స్థానిక పంచాయితీ కార్యాలయం నుండి భారీ ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి బయలుదేరారు. అమ్మవారు గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ కోరిన కోర్కెలు తీరుస్తున్నారన్న నమ్మకంతో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం వేదమంత్రాలు నడుమ పట్టు వస్త్రాలను మావుళ్ళమ్మ తల్లి అమ్మవారికి సర్పంచ్ చొల్లంగి శివాలిని అప్పాజీ దంపతులు సమర్పించారు. గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడడమే కాకుండా గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలంటూ అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సర్పంచ్ దంపతులను ఘనంగా సన్మానించారు. అమ్మవారి తీర్థ మహెూత్సవాల్లో పాల్గొనేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉర్రింక బుజ్జి, బండి సర్వేశ్వరరావు, ఆకెళ్ల నారాయణమూర్తి, గుత్తుల భగవాన్, మల్లుల పోలయ్య, పిల్లా భీమన్న, పిల్లా వెర్రియ్య, అడపా బుజ్జి, యాళ్ల ఆదినారాయణ, పొట్టుపోతు వెంకట కృష్ణారావు, చొల్లంగి బాలరాజు, సుధాకర్, జయరాం, వాసు, దొరబాబు, నాగు, శ్రీనివాసరావు, కార్యదర్శి కోడూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు విడతల్లో జరిగిన మెగా హెల్త్ క్యాంపులు విజయవంతం




**యానం, జూన్ 9 (ప్రభాత వార్త):** యానం నియోజకవర్గం యానం మహాత్మా గాంధీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉన్న చిల్డ్రన్ ఆడిటోరియంలో మెగా హెల్త్ క్యాంపుని నిర్వహించారు. ఓఎన్జిసి సంస్థ ద్వారా నిర్వహించిన నాలుగో విడత మెగా హెల్త్ క్యాంపుని స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రారంభించారు. ఈ మెగా హెల్త్ క్యాంపుకి 535 మందికి హెల్త్ చెకప్ మరియు కంటి పరీక్షలు నిర్వహించారు. 55 మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం రాజమహేంద్రవరంలోని పరమహంస యోగానంద నేత్రాలయ ఫౌండేషన్‌కి పంపించారు. 246 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ యానంలో ఇలాంటి ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు మేలు చేకూరుతుందని స్థానికులు మరియు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అతి త్వరలో చిన్నపిల్లలకు మెగా హెల్త్ క్యాంపుని నిర్వహిస్తామని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ పిల్లారయా ఆధ్వర్యంలో ఈ మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని మా క్లబ్ నుండి ఇలాంటి మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడతామని క్లబ్ అధ్యక్షుడు పులవర్తి శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ షణ్ముగం, విద్యుత్ శాఖ ఏ ఇ లంకా కృష్ణా రావు, హాస్పిటల్ ఏ. డి పలాష్ కుమార్ పాన్యల్, ఓ ఎన్ జి సి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సి ఎస్ ఆర్) సదా అన్వర్, ప్రజా పనులు శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీర సెల్వం, ఏఈ కాళ్ళ నాగ రాజు, జేఈలు జ్యోతి రాజు, భాస్కర్, నాయకులు పండు సిద్దార్థ్ కుమార్, ఎస్ ఆర్ ఎమ్ టి మూర్తి, కాకి నాగేశ్వరరావు, నాయకులు, మహిళ నాయకులు, గొల్లపల్లి అభిమానులు, మరియు యూత్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అందరూ దొంగలే...?

## -రికవరీ కానీ రూ. 10.70 లక్షలు
## - ఉద్యోగుల పాత్రపై అనుమానాలు
## - రాజకీయం పెత్తనం



**అమలాపురం రూరల్, జూన్ 9 (ప్రభాత వార్త):** మహిళలు ఆర్థికంగా స్థిరపడాలన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వం స్త్రీ నిధి బ్యాంక్ ద్వారా డ్వాక్రా సంఘాల సభ్యులకు అందించిన రుణాల్లో డిఆర్డీఏ సీసీ చేతివాటం ప్రదర్శించిన విషయం విధితమే. కానీ ఆ సీసీ నుండి ఒక్క పైసా కూడా అధికారులు రికవరీ చేయకపోవడంతో డిఆర్డీఏ ఉద్యోగులందరిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మీరు తీగలాగితే మేము డొంక లాగేస్తామన్న సంకేతాలు చక్కర్లు కొడుతున్నాయి. దాంతో మిగిలిన ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. చివరకు వీరంతా దొంగలే అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మింగేసిన శ్రీనిధి రుణాల సొమ్ములను వసూలు చేస్తామంటూ గాంభీర్యం ప్రదర్శించిన డిఆర్డీఏ అధికారులు మౌనం దాల్చేశారు. ఆ సొమ్మంతా ఆ సీసీ ఒక్కరే మింగేసారా అంటూ బండారులంక గ్రామానికి చెందిన ఒక కాంట్రాక్టర్ పెదవి విరుస్తున్నారు. దాంతో అందరూ దొంగలే అన్న పదానికి మరింత బలం చేకూరుతోంది. ఇందులో రాజకీయం పెత్తనం చేయడంతో మింగేసిన సొమ్ము రికవరీ కావడం లేదన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళితే... అమలాపురం రూరల్ మండలం బండారులంక క్లస్టర్ పరిధిలో రూ10.70 లక్షల శ్రీనిధి రుణాల సొమ్మును సీసీ మింగేసారంటూ డిఆర్డీఏ అధికారులు గుర్తించారు. అప్పటికప్పుడు పీడీ శివశంకర ప్రసాద్ సమక్షంలో విఓఎలు, సీసీలు, ఏపిఎం, ఏసిలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. అయితే ఈ సమావేశానికి బండారులంక గ్రామ విఓఏలు గైర్హాజరయ్యారు. సోమవారం సాయంత్రానికి 10.70లక్షలు తిరిగి చెల్లించాలంటూ సాక్షాత్తు డిఆర్డీఏ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశించారు. ఆయన ఆదేశించి వారం రోజులు కావస్తున్న నేటికి ఒక్క పైసా కూడా వసూలు కాలేదు. చివరకు ఆయన మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయినట్లు ప్రస్తుత పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆ సీసీని దోషిగా నిలబడితే మిగిలిన గ్రామాల్లో వారి బండారం కూడా బయటపెట్టేస్తామన్న హెచ్చరికలు బయటికి పొక్కడంతో మిగిలిన ఉద్యోగాల్లో భయం మొదలైందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందువల్లే మనకెందుకులే అన్నట్లుగా వారు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. దాంతో శుక్రవారం మరోసారి ముమ్మిడివరం పీడీ కార్యాలయానికి బండారులంక క్లస్టర్‌కు సంబంధించిన వివోఏలు, సీసీని పిలిపించి పీడీ సీరియస్‌గా క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. దాంతో జూన్ 15వ తేదీలోపు 10.70 లక్షలు తిరిగి చెల్లిస్తామని వ్రాతపూర్వకంగా హామీ ఇచ్చినట్లు సమాచారం. ఏది ఏమైనా అమలాపురం డిఆర్డీఏలో అవినీతి భాగోతాలు రాజ్యమేలుతున్నాయి. గతంలో పనిచేసిన ఏరియా కోఆర్డినేటర్ అవినీతికి పాల్పడడంతో ఆయనపై చర్యలు తీసుకుని సెర్ప్‌కు బదిలీ చేసేసారు. ఇప్పుడు మరల బండారులంక క్లస్టర్‌లో ఆ సీసీ రూ 10.70లక్షలు స్వాహా చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇంచుమించు ఇదే మాదిరి సమనస గ్రామంలో కూడా రుణాల వాయిదా సొమ్మును వాడేయడంతో స్థానిక గ్రామ సచివాలయంలో సర్పంచ్ వద్ద పంచాయితీ పెట్టినట్లు సమాచారం. అయితే ఇందులో కొందరు జోక్యం చేసుకొని ఆ సమస్యకు ఫుల్ స్టాప్ పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం.

# విద్యుత్ చార్జీల మోతతో ప్రభుత్వం సామాన్యుడు నడ్డి విరుస్తోంది



**కొత్తపేట, జూన్ 9 (ప్రభాత వార్త):** రాష్ట్రంలో ఎడాపెడా విద్యుత్ కోతలతో పాటు చార్జీలు మోత మోగుతుందని రాష్ట్ర టిడిపి ఉపా ధ్యక్షుడు బండారు సత్యానందరావు విమర్శించారు వాడపాలెం లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సగటు విని యోగదారుడు మూడు రెట్లు అధికంగా చార్జీలు చెల్లించవలసి రావడంతో ఆందోళన చెందుతున్నాడు ఈ ప్రభుత్వం విద్యుత్ సరఫరా అందించలేకపోతుంది, చార్జీలు భారం మోపుతుందన్నారు. ఇంధన చార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, ఇతర చార్జీలు అంటూ ఒకటికి మూడు రెట్లు చార్జీలు మోత మోగిస్తూ సామాన్య నడ్డి ఇరగదీస్తోంది. రాష్ట్రంలో ఎండ గాల్పుల బారినపడి ఆసుపత్రులు ఫాలవుతున్నారు రాత్రి, పగలు అనే తేడా లేకుండా విద్యుత్ కోతలు విధిస్తున్నారు. చిన్నపిల్లలు మొదలుకొని వృద్ధులు వరకు విద్యుత్ కోతలకు అల్లాడుతున్నారు. వేసవిలో వాడకం పెరుగుతుంది అని తెలిసినా విద్యుత్ అందించడానికి ముందస్తు చర్యలు ప్రభుత్వం చేపట్టలేకపోయిందని అన్నారు. సకాలంలో విద్యుత్తుని అందించలేని ప్రభుత్వం ఛార్జీలు పెంచడంలో మాత్రం ముందుంటని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో కొత్తపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బూసి భాస్కరరావు, జిల్లా టిడిపి కార్యదర్శి యల్లమిల్లి జగన్మోహన్రావు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, కొత్తపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు గుబ్బల మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యల చెరువులో పాయిజన్ కలిపారని ఫిర్యాదు

**కాట్రేనికోన, జూన్ 9 (ప్రభాత వార్త):** తన రొయ్యల చెరువులో పాయిజన్ కలిపారని చెయ్యేరుకు చెందిన నంద్యాల వెంకటేశ్వ రరావు శుక్రవారం కాట్రేనికోన పోలీసులకు ఫిర్యాదు చేసాడు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం జల్లగుంటలో రంగరాజు కొడుకు ఆనుకొని రెండు ఎకరాలు లీజుకు తీసుకొని రొయ్యల సాగు చేస్తున్నాడు. శుక్రవారం చెరువు వద్దకు వెళ్ళగా రొయ్యలు గట్టు పక్కలకు రావడంతో అనుమానం వచ్చింది. దీంతో రొయ్యలను, నీళ్ళను ల్యాబ్‌కు పంపించి పరీక్షలు చేయగా విషప్రయోగం జరిగినట్లు తేలిందని, తనకు రూ.ఐదు లక్షలు మేర నష్టం వాటిల్లిందని బాధితుడు పేర్కొన్నాడు. దీనికి కారకులైన వారిని శిక్షించాలని తెలిపాడు.

## తుప్పలు తొలగించండి మహాప్రభో



**అల్లవరం, జూన్ 9 (ప్రభాత వార్త):** ఎస్ పల్లి పాలెం బ్రిడ్జి నుండి కొమరగిరిపట్నం వెళ్లే ఆర్ అండ్ బి రహదారిలో తుప్పల పెరిగి ప్రయాణకులకు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధి హామీ పథకంలో తొలగించేలాగా చర్యలు చేపట్టాలని ప్రజల కోరుతున్నారు.

## పంట కాలువలకు నీరు విడుదల
## రైతాంగం సమస్యలు పరిష్కరానికి కృషి
## జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నాయకుడు రామారెడ్డి



**అనపర్తి , జూన్ 9 (ప్రభాత వార్త):** ఏటా ప్రకృతి వైపరీత్యాలు కారణంగా అనేక ఇబ్బందులు పడుతూ సాగు చేస్తున్న రైతాంగ సమస్యల పరిష్కరానికి తమ వంతు కృషి చేస్తునట్టు జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నాయకుడు రామారెడ్డి తెలిపారు. ఏటా కాలువలకు నీటిని విడుదల చేసే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండపేట, అనపర్తి నియోజకవర్గాల పరిధిలో లాకుల గేట్లు తెరచి పంట కాలువలకు రామారెడ్డి చేతుల మీదుగా నీరు విడుదల చేసారు. ఈ సందర్భంగా రామారెడ్డి మాట్లాడుతూ, మండపేట నియోజకవర్గ పరిధిలో తాపేశ్వరం, అర్త మూరు, రాయవరం, వెదురుపాక గ్రామాలు, అనపర్తి నియోజకవర్గ పరిధిలో పొలమూరు, మహేంద్రవాడ గ్రామాల మీదుగా పంట కాలువలు ద్వారా రైతాంగానికి ఏటా నీరు విడుదల చేయడం జరుగుతోందని తెలిపారు. నెంబర్ 4 ఛానల్ ద్వారా సుమారు 1500 ఎకరాలకు, వెదురుపాక ఛానల్ ద్వారా ఐదు వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతోందని తెలిపారు. గడచిన మూడు దశాబ్దాలకు పైగా ఇరిగేషన్ అధికారులతో కలిసి కాలువలకు నీరు విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ అజీజ్, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు భోజనం పంపిణీ



**రౌతులపూడి, జూన్ 9 (ప్రభాత వార్త):** ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ యోజన పథకంలో ప్రతి నెల 9వ తేదీన హాస్పిటల్ కి వచ్చే గర్భిణీ స్త్రీలకు భోజనం పంపిణీ జరుగుతుంది. దీనిలో భాగంగా శుక్రవారం రౌతులపూడి సిహెచ్సి లో గర్భిణీ స్త్రీలకు దాత పైల శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ కైసర్ల సత్యనారాయణ, వైద్యులు బివి సునీత, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## బైర్రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య సేవలు

**ముమ్మిడివరం, జూన్ 9 (ప్రభాత వార్త):** బైర్రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుండి 14వ తేదీ వరకు ముమ్మిడివరం మండలం చిన్న కొత్తలంక గ్రామంలో హెచ్‌పీ వావ్ కార్యక్రమం లో భాగంగా పలు కార్యక్రమాలు చేపట్టినట్లు ఆ గ్రామ బైర్రాజు ఫౌండేషన్ కన్వీనర్ పొత్తూరి విజయభాస్కర్ వర్మ తెలిపారు. గ్రామంలో అందరికీ హెల్త్ స్క్రీనింగ్ టెస్టు ఉదయం 7నుండి 11 గంటల వరకు బిపి షుగరు టెస్టులు చేయడం జరుగుతుందన్నారు. 12వ తేదీన బైర్రాజు ఫౌండేషన్ వద్ద, 13వ తేదీన అల్లూరి సీతారామరాజు సెంటర్, కాలవ గట్టు చిన్న వంతెన వద్ద 14వ తేదీన వాటర్ ట్యాంక్ వద్ద ఈ స్క్రీనింగ్ టెస్ట్‌లో చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చిరస్మరణీయుడు గొలుగూరి బాపిరాజు...ఘనంగా బాపిరాజు వర్ధంతి



**అనపర్తి, జూన్ 9 (ప్రభాత వార్త):** అనపర్తి జిబిఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు గొలుగూరి బాపిరాజు వర్ధంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని బాపిరాజు చిత్రపటానికి, విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే పేరుగాంచిన విద్యాసంస్థలలో జిబిఆర్ విద్యాసంస్థలు ఒకటని, గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులకు ముఖ్యంగా మహిళలకు మంచి విద్యను అందించాలనే ఆశయంతో గొలుగూరి బాపిరాజు ఈ విద్య సంస్థను స్థాపించడం జరిగిందని అన్నారు. విద్యాసంస్థల నిర్మాణానికి చుట్టు ప్రక్కల వ్యాపారవేత్తల నుండి పేద కుటుంబానికి చెందిన అనేకమంది తమ వంతు సహకారం అందించారని ఆ రోజున వారందరి కృషి వల్లనే జిబిఆర్ విద్యా సంస్థలు ఈనాటికి క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సెక్రెటరీ, కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు), గొలుగూరి రామారెడ్డి, పాలకవర్గ సభ్యులు, డైరెక్టర్లు ఈ. రత్నారెడ్డి, డివిఆర్‌ఏ పాపిరెడ్డి, కే. హరినాథ రెడ్డి, జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పిఆర్ఎల్ స్వామి, ఎన్.పి.అబ్బాయి రెడ్డి, జిబిఆర్ స్కూల్స్ డీన్ హరిప్రసాద్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**ముమ్మిడివరం, జూన్ 9 (ప్రభాత వార్త):** బీజేపీ కేంద్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తమ పథకాలుగా జగన్ ప్రభుత్వం స్టికర్ వేసుకుని ప్రజలను తప్పు దోవ పట్టిస్తూ పబ్బం గడుపుతోందని మహారాష్ట్ర బీజేపీ ఎంపీ మనోజ్ కోటక్ విమర్శించారు. బిజెపి 9 ఏళ్ల సుపరిపాలన లబ్ధిదారుల సమావేశం జిల్లా అధ్యక్షులు కర్రి చిట్టిబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మనోజ్ కోటక్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రధాని మోడీ చిత్తశుద్ధిని ప్రజలకు తెలియజేయాలన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నతీరు పరిశీలించడంవంటి కార్యక్రమాలు ద్వారా క్షేత్రస్థాయిలోకి కేంద్రప్రభుత్వం పథకాలు తీసుకెళ్లాలని అన్నారు. ఈసందర్భంగా పలువురు బీజేపీ లో జాయిన్ అవ్వగా వారికీ ఎంపీ మనోజ్ కోటక్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గొలకోటి వెంకటరెడ్డి కొప్పనాతి దత్తత్రేయ వర్మ కొడమర్తి వెంకటరత్న శర్మ దంతులూరి సాయిరాజు గ్రంధి సూర్యనారాయణ గుప్త, గోనెమడ తల రవికుమార్ బసవా శ్రీహరి బాబు కొయ్యల దుర్గారావు, పొతన్నూరి సత్యనారాయణ మూర్తిరాజు మట్ట బాలసూర్య సుబ్రహ్మణ్యేశ్వరరావు రాయపురెడ్డి భైరవమూర్తి, అల్లూరి వెంకట సత్యనారాయణ రాజు గ్రంధి నానిబాబు తాడి రామకృష్ణ రేవు రాజేంద్రప్రసాద్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల తోరణం సర్వసభ్య సమావేశం



**సీతానగరం, జూన్ 9 (ప్రభాత వార్త):** మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు కార్యదర్శులు పాల్గొన్నారు. పలు గ్రామాల సర్పంచులు తమ గ్రామంలో సమస్యలను సభ ముందు ఉంచారు. వంగలపూడి సర్పంచ్ కే అన్నపూర్ణ మాట్లాడుతూ తమ గ్రామంలో ప్రధాన పాఠశాలలో నాడు నేడు పథకం ద్వారా పనులు పూర్తికాలేదని త్వరలో పాఠశాలలో తెరిచిన సందర్భంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడతారని పాఠశాల యాజమాన్యం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు ఎంఈఓ కే స్వామి నాయక్ మాట్లాడుతూ పనులను జూన్ 12వ తేదీ లోపల పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని ఆ విధంగా చేయని వారిపై చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులకు తెలియజేస్తానని అన్నారు. వైస్ ఎంపీపీ సత్యం మదన్ బాబు మాట్లాడుతూ తమ గ్రామంలో మంచినీటి కొరత తీవ్ర ఇబ్బందిగా ఉన్నదని నాలుగేళ్లయిన సమస్య పరిష్కరించలేకపోయారని అధికారులను దుయ్యబట్టారు. సింగవరం సర్పంచ్ సంఘన చినపోసియ్య మాట్లాడుతూ సీతానగరం గ్రామానికి చెందిన స్మశాన వాటికలో విద్యుత్ లేక నీళ్లు లేక దహన సంస్కారాల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్య మండలంలో సుమారు 8 గ్రామాలకు సంబంధించినది కావున సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన సందర్భంలో అధికారులే తమ తమ గ్రామాల్లో ప్రధాన సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని సభముందుకు తీసుకువచ్చారు. మండలంలో గత 15 రోజులుగా ఏ విధమైన అనుమతులు లేని అక్రమ మట్టి తవ్వకాలపై ఇరిగేషన్ ఏ ఈ శివప్రసాద్ ని ప్రశ్నించగా తన వద్ద సమాచారం లేదని పరిశీలన జరిపి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఏటి గట్టు ఆక్రమణలకు గురవుతుందని ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న ప్రశ్నించగా పరిశీలిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చల్లమల్ల వెంకటలక్ష్మి, ఎంపీడీవో రమేష్, తాసిల్దార్ సత్యనారాయణ రాజు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భిణీలకు ఉచిత వైద్య పరీక్షలు



**గోకవరం, జూన్ 9 (ప్రభాత వార్త):** గోకవరం మండలం గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు పి ఎం ఎస్ ఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డా.వనజా కుమారి పాల్గొని వచ్చిన గర్భవతులకు వైద్య పరీక్షలు మరియు ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ వైద్యపరీక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో 44 మంది గర్భవతులు హాజరు కాగా వీరికి అందరికి రక్తపరీక్షలు మరియు 16 మందికి స్కానింగ్ పరీక్షలు నిర్వహించి శుక్రవారం హాజరయిన గర్భవతులుకు అందరికీ గోకవరం ఎలుకలదిబ్బ ప్రాతంలో నున్న పాస్టర్ డేవిడ్ పాల్ మరియు వారి బృంద సభ్యులు పాల్గొని భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.

డా.వనజాకుమారి మాట్లాడుతూ ఇటువంటి సేవాకార్య క్రమాలు ప్రజలకు అందించడం ఎంతో ఆనందకరమని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఎమ్.పి.హెచ్.ఈ. ఓ.రాయుడు, పి.హెచ్.ఎన్.భారతి, హెచ్.వి.సుజాత హెల్త్ అసిస్టెంట్లు పవన్, రమణ, ఝాన్సీ, మాధవి, మని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హిమాలయ వాసి, దేవదేవుడు భగవాన్ శ్రీ శ్రీ శ్రీ రామదూత స్వామివారి జన్మదిన వేడుకలు సందర్భంగా పాదపూజా కార్యక్రమం నిర్వహించబడును. 18-6-2023 అదివారం ఉదయం 10 గంటల నుండి స్థలం: కొత్తపేట మండలం మోడేకుర్రు మా ఇంటి ఆవరణలో జరుగుతుంది. వివరములకు వట్టికూటి గోవిందరావుని సంప్రదించండి: 9949557988, 8186878829. పాదపూజ అనంతరం భక్తులు అందరూ స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించవలెను.

ఇట్లు

**శ్రీమతి & శ్రీ వట్టికూటి లలిత గోవిందరావు**

## వికాస ఆధ్వర్యంలో ఈ నెల 12న జాబ్ మేళా

**కాకినాడ సిటీ, జూన్ 9 (ప్రభాత వార్త):** "వికాస" కార్యాలయంలో ఈ నెల 12వ తేదీ సోమవారం "జాబ్ మేళా" నిర్వహిస్తున్నట్టు వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.లచ్చారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఆషిక్ టెక్నో సొల్యూషన్స్ కంపెనీలో డేటా ఎంట్రీ, వీడియో ట్రాఫిక్, సర్వే వీడియో కౌంట్, ఐడిఎఫ్సి బ్యాంక్లో సేల్స్ ఆఫీసర్, యాక్సస్ బ్యాంక్ బి.డి.ఇ. సేల్స్ ఆఫీసర్, అసిస్టెంట్ మేనేజర్స్, జియో ఫైబర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, డిక్సాన్ కంపెనీలో టెక్నిషియన్, నిట్ (ఐసిఐసిఐ) బ్యాంక్ రిలేషన్ షిప్ మేనేజర్, డెక్కన్ కెమికల్స్ కంపెనీలో ట్రైనీ, సియాన్, ఇసుజు మోటార్స్ కంపెనీల్లో టెక్నిషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తునట్టు తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమో, డిగ్రీ & బి.టెక్ ఉత్తీర్ణులైన 35 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులని, వీరికి నెలకు 10 వేలు నుండి రూ.25 వేలువరకు జీతం, ఇన్సెంటివ్స్, భోజనం, వసతి రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 12వ తేదీ సోమవారం కాకినాడ కలెక్టరేట్ వికాస కార్యాలయం వద్ద ఉదయం 9 గంటల నుండి సర్టిఫికెట్స్ జెరాక్స్‌లతో హాజరు కావలెను. మరిన్ని వివరాలకు 7799376333 సంప్రదించవచ్చునని తమ ప్రకటనలో పేర్కొన్నారు.

## 30 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్ట్



**జగ్గంపేట, జూన్ 9 (ప్రభాత వార్త):** మండలంలోని రామవరం గ్రామంలో సారా విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ సిహెచ్ విద్యాసాగర్‌కు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో శుక్రవారం దాడులు నిర్వహించి సారా అమ్ముతున్న రామవరం గ్రామానికి చెందిన తోట వీరన్నను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 30 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. అతన్ని కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ తెలిపారు.

## గోదావరిలో మునిగి వ్యక్తి మృతి



**చాగల్లు, జూన్ 9 (ప్రభాత వార్త):** తూర్పుగోదావరి జిల్లా,చాగల్లు శివారు మీనానగరం గ్రామానికి చెందిన గంగవరపు అజయ్ బాబు (24) తన ఇద్దరు స్నేహితులతో పాటు వాడపల్లి ఇసుక ర్యాంపు వద్ద గోదావరి గట్టు పై గురువారం ఉదయం కొద్దిసేపు గడిపారు. అనంతరం బహిర్భూమి కోసం వెళ్లిన స్నేహితుడు ప్రమాదవశాత్తు గోదావరిలో మునిగిపోవడంతో అప్రవత్తమైన తోటి మిత్రులు చాగంటి వీర వెంకట సత్యనారాయణ, తణుకు లక్ష్మీ శశికుమార్‌లు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. అప్పటికే నదిలో పూర్తిగా మునిగిపోయిన అజయ్ విగతజీవిగా మారి శవమై తేలారు. తండ్రి గంగవరపు బాబు రాజేంద్రప్రసాద్ ఫిర్యాదు మేరకు కొవ్వూరు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతుడు ప్రస్తుతం అద్దంకి వద్ద ఏ పి డి ఎం సి ఇసుక ర్యాంప్ నందు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఉదయం 10 గంటలకు విధి నిర్వహణలో భాగంగా బయటకు వెళుతున్నట్లు చెప్పిన అజయ్ ఇక లేదన్న వార్తతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో అందరితో సందడిగా ఉండే అజయ్ అకాల మరణంతో మిత్రులు మరియు గ్రామస్తులలో విషాదఛాయలు అలముకున్నాయి.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సిద్ధం: మండల విద్యాధికారి కె. తాతబ్బాయిదొర



**రాజవొమ్మంగి, జూన్ 9 (ప్రభాత వార్త):** అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల 101 అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 2023.24 సం.లో విద్యాభ్యాసం చేయనున్న సుమారు 5,500 మంది సరిపడా రెండు డపాలుగా 54 వేలు పాఠ్యపుస్తకాలు మండల కేంద్రానికి వచ్చాయని మండల విద్యాధికారి కె. తాతబ్బాయిదొర శుక్రవారం తెలిపారు. రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకాలను భద్రపర్చి సీఆర్పీలు ద్వారా సంభందిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేస్తున్నామన్నారు. ఎప్పుడు వచ్చిన పుస్తకాలు అప్పుడే పంపిణీ జరిగిందన్నారు. జగనన్న విద్యాదీవెన కిట్లు లో భాగంగా 3, 944 బెల్టులు, 483 డిక్షనరీలు, 29, 336 నోట్ పుస్తకాలు వచ్చాయని, బ్యాగులు, బూట్లు రావాల్సి ఉందని ఎం.ఈ.ఓ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు విష్ణు, మంగరాజు, సతీష్, శ్రీనివాస్, ఆదినారాయణ రెడ్డి, సిబ్బంది సుజాత, ఉష, అటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు.

# గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా రామారావు రెండోసారి ఏకగ్రీవ ఎన్నిక



**రాజవొమ్మంగి, జూన్ 9 (ప్రభాత వార్త):** గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం.లోదొడ్డి పంచాయతీ సర్పంచ్ లోతా రామారావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈనెల 8, 9 తేదీల్లో అరకులో జరిగిన గిరిజన సంఘం రాష్ట్ర మహాసభల్లో రెండవసారి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా రామారావు ఎన్నిక అయ్యారు. గిరిజన సమస్యలపై అలుపెరగని పోరాట ఆదివాసీ నేతగా రామారావు గుర్తింపు పొందారు. రామారావు ఎన్నిక కావడంపై ఆదివాసీ నేతలు, వివిధ సంఘాల నేతలు అభినందనలు తెలియజేశారు.

# సీనియర్ పాత్రికేయులు కొండ్రెడ్డి శ్రీనివాస్ కి మాతృవియోగం



**ఆలమూరు, జూన్ 9 (ప్రభాత వార్త):** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక గ్రామ వాస్తవ్యులు సీనియర్ పాత్రికేయులు కొండ్రెడ్డి శ్రీనివాస్ కి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి కొండ్రెడ్డి కనకాయమ్మ(80) గత కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. శుక్రవారం ఉదయం వేసవికాల ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో ఆమె తుదిశ్వాస విడిచారు.వయస్సు ఎక్కువ కావడంతో కోలుకోలేకపోయారు. మాతృమూర్తి మరణంతో శ్రీనివాస్ కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. ఒక వ్యక్తికి జీవితంలో తల్లి మొదటి స్నేహితురాలు, తల్లిని కోల్పోవడం అనేది ఈ ప్రపంచంలో అత్యంత బాధాకర విషయం. దేవుని సృష్టిలో తల్లి బిడ్డలకు మించిన అమూల్యమైన బంధం మరొకటి లేదు. ఇంతకాలం ఆమెను ఆప్యాయంగా చూసుకుంటూ ఆమె నేర్పిన విలువలతో శ్రీనివాస్ జీవితాన్ని కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చి,తమప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# కోనసీమ పర్యటించిన ఎంపీ మనోజ్ కోటాక్

## ఘన స్వాగతం పలికిన బిజెపి నేతలు



**అమలాపురం టౌన్, జూన్ 9 (ప్రభాత వార్త):** కోనసీమలో పర్యటనలో భాగంగా ముఖ్య పట్టణం అమలాపురం గడియార స్తంభం సెంటర్ కు శుక్రవారం విచ్చేసిన ముంబయి నార్త్ ఈస్ట్ ఎంపీ మనోజ్ కిషోర్ భాయికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు అధ్వర్యంలో బైక్ ర్యాలీగా వెళ్లి ఆయనకి స్వాగతం పలికారు. అనంతరం మోకా వెంకట సుబ్బారావు, అమలాపురం పట్టణ అధ్యక్షుడు వేంపరలా భాస్కర్ శాస్త్రిలు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా మహిళా మోర్చ చిలకమర్తి కస్తూరి, జిల్లా ఉపాధ్యక్షుడు దూరి రాజేష్ మెడికల్ సెల్ కన్వీనర్ కాళ్లకూరి గోపీ, భారతీయ జనతా యువ మోర్చ రాష్ట్ర నాయకులు కొండేటి ఈశ్వర్ గౌడ్, యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు శివాజీ, అమలాపురం పట్టణ ఉపాధ్యక్షుడు సాగర్, అమలాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి అరిగెల తేజ వెంకటేష్, అమలాపురం పట్టణ యువ మోర్చ అధ్యక్షుడు నందూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సక్రమంగా ప్రభుత్వ పథకాలు అందించాలి



**గోపాలపురం, జూన్ 9 (ప్రభాత వార్త):** రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సక్రమంగా సకాలంలో చేరే విధంగా సిబ్బంది కృషి చెయ్యాలని ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ సూచించారు. గోపాలపురం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం మండల పరిషత్ సమావేశపు హాలు నందు శుక్రవారం జరిగింది. అధ్యక్షత వహించిన ఎంపీపీ ఉండవల్లి మాట్లాడుతూ.. సర్వా సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు వ్యవసాయ శాఖ తెలియజేయాలని కోరారు. ఎంపీడీఓ ఆర్.శ్రీదేవి మాట్లాడుతూ.. ఎరువులు, విత్తనాలు సరైన సమయంలో రైతులకు అందితే పంటలు సక్రమంగా పండుతాయన్నారు. రైతుల విషయంలో ఆర్బీకే సిబ్బంది అందుబాటులో ఉంటు సక్రమంగా పనిచెయ్యాలని ఆమె సూచించారు. వ్యవసాయధికారి రాజారావు మాట్లాడుతూ.. సార్వా సీజన్ నుంచి ప్రతివారం ఆర్బీకే పరిధిలో ఉన్నటువంటి ప్రతి రైతుకు పంటల సాగు ప్రణాళికను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎప్పటికప్పుడు రైతులకు సలహాలు సూచనలు ఇచ్చే విధంగా పథకం రూపొందించామన్నారు. వ్యవసాయ యంత్ర పథకంలో భాగంగా డ్రోన్ తీసుకునే ఆసక్తి ఉన్న రైతులు ఐదుగురు సభ్యులు గ్రూపుగా ఏర్పడితే వారికి దానిపై శిక్షణ ఇస్తామన్నారు. ఈ సమావేశంలో అగ్రికల్చర్, హార్టికల్చర్ సిబ్బంది, యంత్రసేవా పథకం కన్వీనర్లు, కో-కన్వీనర్లు పాల్గొన్నారు.

# లబ్దిదారుని సొంతింటి కల సహకారానికి కృషి

## గృహనిర్మాణ ఇంజనీర్లతో కలెక్టర్ సమీక్ష



**అమలాపురం కలెక్టరేట్, జూన్ 9 (ప్రభాత వార్త):** సొంత ఇల్లు ఉండాలనే ఆసక్తి, సొంత ఇల్లు నిర్మించుకోవాలని తపన ఉన్న లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టాలని గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లను ఆదేశించిన కలెక్టర్ హిమాన్ష్ శుక్లా. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు శుక్రవారం జిల్లా స్థాయిలో గృహ నిర్మాణ సంస్థ చేపట్టిన గృహ నిర్మాణాల పురోగతిపై ఇంజనీర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత సాధించిన లబ్ధిదారులను అన్ని విధాలుగా ప్రోత్సహించి గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. లేఔట్ల చదును ప్లాట్ల విభజన, తదితర ప్రక్రియలు ముగించి లబ్ధిదారులకు మౌలిక వసతులైన త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ అంతర్గత రహదారులు అప్రోచ్ రోడ్లు, డ్రైన్లు నిర్మించి గృహ నిర్మాణాలు చేపట్టేలా ప్రోత్సహించాలన్నారు. అర్హత ఉన్న లబ్ధిదారులకు డ్వాక్రా ద్వారా 35 వేల రూపాయల రుణాలను ఇప్పించాలని ఆదేశించారు. సకాలంలో మెటీరియల్ అందిస్తూ నిర్మాణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ శుక్లా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్ సిహెచ్ బాబురావు, గృహ నిర్మాణ సంస్థకు చెందిన డివిజనల్ ఇంజనీర్లు సహాయ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# మండల సమావేశంలో విద్యుత్ శాఖపై ప్రజా ప్రతినిధులు ఆగ్రహం



**ప్రత్తిపాడు, జూన్ 9 (ప్రభాత వార్త):** ప్రత్తిపాడు మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని సమావేశపు మందిరములో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గోళ్ళ క్రాంతి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ హాజరై వివిధ శాఖల పనితీరుపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు విద్యుత్ శాఖ పనితీరుపై మండిపడ్డారు. ఒకవైపు ఎండలు గ్రామాల్లో త్రాగునీటి ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరితో పని చేస్తున్నారని దుయ్యబట్టారు. విద్యుత్ శాఖ ఏఈ పనితీరు మార్చుకోవాలని సభ్యులు సమావేశం తీసుకువచ్చారు. ఇరిగేషన్ శాఖ అధికారులు గతంలో పనిచేసిన పనులకు బిల్లులు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతిని ప్రజా సమస్యల పట్ల ప్రశాంతమైన వాతావరణంలో చర్చించుకుని పనితీరు మెరుగుపరచాలని సూచించారు. అనంతరం పదోన్నతిపై కోనసీమకు వెళుతున్న ఎంపీడీవో సత్యవాడ వెంకటాచలం, సూపరిండెంట్ కుర్ల సత్యనారాయణ మూర్తిలను సమావేశం అనంతరం సన్మానించి సత్కరించి పౌర సన్మానం చేశారు. వీరి సేవలు అద్వితీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పిండి వీర వెంకట గోపాలకృష్ణ, ఇతర శాఖ అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు హాజరయ్యారు.

# మానసికంగా వేధిస్తున్నాడని వ్యక్తిపై కేసు నమోదు

**అంబాజీపేట, జూన్ 9 (ప్రభాత వార్త):** పాత గొడవలు నేపథ్యంలో భార్య, భర్తలను నానా దుర్భాషలాడి, మానసికంగా వేధిస్తున్నాడని ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ వై.సూర్యనారాయణ తెలిపారు. దీనికి సంబంధించి స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మాచవరం శివారు పండువారిపేటకు చెందిన చిత్రపు దుర్గాదేవి తన ఇంటి నిర్మాణం కోసం కొనుగోలు చేసిన వస్తువులను లారీపై తీసుకు వస్తుండగా పేటలోకి రానివ్వకుండా నాగవరపు అన్నవరం అడ్డుకుంటున్నాడన్నారు. లారీని లోపలకు రాకుండా ఎందుకు అడ్డుకున్నావని అన్నవరంను ప్రశ్నిస్తే దుర్గాదేవిని, ఆమె భర్తను నానా దుర్భాషలాడి అవమాన పరిచాడన్నారు. దుర్గాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వై. సూర్యనారాయణ తెలిపారు.

# తాళ్ళపూడి మండలానికి నూతన ఎంపీడీఓగా రమణ



**తాళ్ళపూడి, జూన్ 9 (ప్రభాత వార్త):** తాళ్ళపూడి మండలానికి కొత్త ఎంపీడీఓగా టి.బి.వెంకట రమణ నియమితులై ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఉప్పాడ కొత్తపల్లి మండలం ఎంపీడీఓ కార్యాలయం ఏ.ఓగా పనిచేస్తూ, పదోన్నతిపై తాళ్ళపూడి ఎంపీడీఓగా నియమితులై బదిలీపై వచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఆయనను ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జొన్నకుటి పోసిరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. కాగా ఇక్కడ ఇప్పటి వరకు పని చేసిన ఎంపీడీఓ రాజశేఖర్ నల్లజర్ల బదిలీపై వెళ్లారు.

# విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్ పాస్‌లు



**అమలాపురం రూరల్, జూన్ 9, (ప్రభాతవార్త):** విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించేందుకు ఏపీఎస్ఆర్టీసీ ముందుకు వచ్చింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వపరంగా ఉచిత బస్ పాస్ లు సమకూర్చేందుకు ఏపీఎస్ఆర్టీసీ అమలాపురం డిపో సన్నద్ధమైంది. 2023- 24 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థినీ,విద్యార్థులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పిస్తున్నట్లు అమలాపురం డిపో మేనేజర్ సిహెచ్ఎస్ఎన్ మూర్తి శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈనెల 12వ తేదీ నుండి పాఠశాలలు ప్రారంభం కానున్న దృష్ట్యా అమలాపురం ఆర్టీసీ డిపోలో బస్ పాస్ లు జారీ చేస్తామని ఆయన చెప్పారు. 12 సంవత్సరాలలోపు బాలురుకు,18 సంవత్సరాలలోపు బాలికలకు ఉచిత బస్ పాస్ లు అందిస్తామన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పాలిటెక్నిక్,ఐటిఐతో పాటు ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులకు కూడా బస్ పాస్ లు జారీ చేస్తామన్నారు. స్టడీ సర్టిఫికెట్, ఫోటో, పూర్తిచేసిన అప్లికేషన్ తో పాటు నిర్ణీత రుసుమును చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే సీజనల్ పాస్ లు, దివ్యాంగులకు పిహెచ్సీ పాస్ లు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సదరమ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ జిరాక్స్, ఫోటోతో డిపోలో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ, విద్యార్థులంతా సద్వినియోగం చేసుకుని ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాలు చేసి భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకోవాలని డిఎం సిహెచ్ఎస్ఎన్ మూర్తి కోరారు.

# రామాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం



**అమలాపురం, జూన్ 9 (ప్రభాత వార్త):** ప్యారాయి చెరువులో రామాలయ నిర్మాణానికి గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ అమలాపురం వైఎస్ఆర్ సీపీ నాయకులు కుంచె రమణారావు ఆర్థిక సాయం ప్రకటించారు. ఆలయ కమిటీ సభ్యులు పెయ్యల చిట్టిబాబు, సత్యనారాయణ, పరమట లవరాజు, దోనిపాటి శివశంకర్, సత్యనారాయణ, సింహాద్రి, కొల్లు సత్యనారాయణ, గెడ్డం మోహన్ లకు రూ 25 వేల ఆర్థిక సాయం గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. రామాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం చేసిన రమణారావుకు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## మంచినీళ్ల ట్యాంకర్ బోల్తా ఒకరు మృతి



**కోరుకొండ, జూన్ 9 (ప్రభాతవార్త) :** కోరుకొండ మండలం కాపవరం గ్రామ సమీపంలో ఉన్న బ్రహ్మ లింగన్న చెరువులో మంచినీళ్ల ట్యాంకర్ అదుపుతప్పి చెరువులో తిరగబడి శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన అతికింశెట్టి శ్రీనివాస్ (40) మృతి చెందినట్లు స్థానిక పోలీసులు తెలియపరిచారు. చెరువులో పడిన ట్రాక్టర్ని జెసిపి సహాయంతో వెలికి తీసి, దానిపై కేసు నమోదు చేసిదర్యాప్తుచేస్తున్నామన్నారు.

## 28, 30 తేదీల్లో సిపిఐ జిల్లా శాఖ కార్యదర్శిల వర్క్ షాప్ : సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు




**రాజమహేంద్రవరం సిటీ, జూన్ 9 (ప్రభాత వార్త):** ఈనెల 28, 30 తేదీల్లో రాజమహేంద్రవరంలో జరగనున్న సిపిఐ జిల్లా స్థాయి శాఖ కార్యదర్శిల వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు వెల్లడించారు. శుక్రవారం ఉదయం స్థానిక సిపిఐ కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో తాటిపాక మధు మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో పాలకులు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ ప్రజా సంఘాల శ్రేణులను చైతన్యం చేయడం కోసం పోరాట కార్యక్రమాన్ని రూపొందించడం కోసం ఈ వర్క్ షాప్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 12 నుండి పోలవరం ప్రాజెక్టు కోసం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కోసం జీపు జాత ప్రారంభిస్తున్నామన్నారు. ఈనెల 23న పోలవరంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. దీనిని అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కొండ్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి. కొండలరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే. జ్యోతి రాజు, చింతలపూడి సునీల్, సహాయ కార్యదర్శి సప్ప రమణ, ఎస్. నౌరోజీ తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వూరులో సిఎం తీసుకున్న అర్జీలు పరిష్కార స్థాయిపై సమీక్ష



**రాజమహేంద్రవరం బ్యూరో, జూన్ 9 (ప్రభాత వార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మే 24 బుధవారం కొవ్వూరు పర్యటనలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కార అనంతర పురోగతిపై సమీక్షించి నట్లు జిల్లా కలెక్టర్ కె. మాధవీలత పేర్కొన్నారు. వాటిని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ, మే 24 న కొవ్వూరు పర్యటనలో స్వీకరించిన జిల్లాకు చెందిన 18 అర్జీలను పరిశీలించి, ఆమేరకు అర్జీలు 24 గంటలు కాకముందే పరిష్కారం చూపి ఆదుకోవడం జరిగిందని అన్నారు. అనారోగ్య సమస్యకు తక్షణ ఆర్థిక సహాయం అందజేయడంతో, సిఫార్సు చేయడం జరిగిందన్నారు. మరో ఐదు దరఖాస్తులు ఇంటి కోసం, ఉద్యోగ ఉపాధి కోసం కోరడం జరిగిందని, ఆ మేరకు పరిష్కరించేందుకు అధికారులు తీసుకున్న చర్యలను సమీక్షించి నట్లు కలెక్టర్ తెలిపారు. వైద్యపరమైన అంశాలు కింద వొచ్చిన అర్జిదారుల ఆరోగ్య పరిస్థితిపై వైద్య అధికారులు, ఆరోగ్యశ్రీ సమన్వయకర్త వ్యక్తిగత పర్యవేక్షణ బాధ్యతలను వ్యక్తిగత శ్రద్ద తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పసివేదలకు చెందిన ఎస్కె. మూస ఎన్ పి ఐ కింద ఇంటి స్థలం కేటాయింపుకై రెవెన్యూ, హెల్త్ పెన్షన్ కింద నమోదు ప్రక్రియ పూర్తి చేసినట్లు వైద్య అధికారులు తీసుకున్న చర్యలు వివరించారు. నందమూరుకి చెందిన పి.కొండలరావు ఉద్యోగ భద్రత కోసం కోరగా వికాస ద్వారా "కాజెంట్ ఈ సర్వీస్"లో జూన్ 6న నెలకు రూ.16 వేల జీతంతో విధులు నిర్వర్తిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దొమ్మేరుకి చెందిన కే.లక్ష్మి ఉద్యోగ భద్రత కోసం కోరగా వికాస ద్వారా "కాజెంట్ ఈ సర్వీస్"లో జూన్ 6న నెలకు రూ.16 వేల జీతంతో విధులు నిర్వర్తిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గోపాలపురంకి చెందిన చల్లా వీర నాగరాజుకి ఉద్యోగ భద్రత కోసం కోరగా వికాస ద్వారా " కాజెంట్ ఈ సర్వీస్" లో జూన్ 6న నెలకు రూ.16 వేల జీతంతో విధులు నిర్వర్తిస్తున్నట్లు అధికారులు తెలిపారు. చిక్కాలకు చెందిన ఇళ్ళ మంగరావుకి రూ.5 వేల చొప్పున మెడికల్ పెన్షన్ కింద పేరు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, డిప్యూటీ డి. యం. హెచ్.ఓ డా.పి.మనోజ్, ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డా.పి. ప్రియాంక, డి.యల్.డి.ఓ, వి.శాంతామణి, నిడదవోలు మునిసిపల్ కమీషనర్, కె.వి.పద్మావతి, డిఎంహెచ్ఓ కార్యాలయ సి.ఎస్.ఆర్.యం, నిజరుద్దీన్, డా.అభిషేక్ రెడ్డి పాల్గొన్నారు.

# మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పేదలకు వైద్య సేవలు : ఆసుపత్రి సీఈవో వికాస్



**తుని, జూన్ 9 (ప్రభాత వార్త):** తుని పట్టణంలో నూతనంగా ప్రారంభించిన మమత మల్టీ స్పెషాలిటీ హాస్పటల్లో అతి తక్కువ ఫీజులతోనే పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు హాస్పిటల్ సీఈవో వికాస్ తెలిపారు. తుని పట్టణంలోని రెడ్ కాన్వెంట్ వీధిలో గల మమత హాస్పిటల్లో సీఈవో వికాస్ శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మమత మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ లో కాకినాడ, వైజాగ్ వంటి నగరాలకు దీటుగా అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందన్నారు. తలసేమియా వంటి అరుదైన వ్యాధులతో బాధపడే పేద చిన్నారులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రసూతి వైద్య నిపుణురాలు రుత్తల పుష్ప రమావాణి ఆధ్వర్యంలో పేద గర్భిణీ స్త్రీలకు కేవలం 5 వేల రూపాయలకే ప్రసూతి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి మంగళవారం గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. జర్నలిస్టులకు సైతం ప్రతి సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు చేసి వైద్య సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైద్యులు సయ్యద్ నౌషాద్, ఎ. దీపక్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వరి నారుమడులు పూర్తి చేసుకోవాలి

**అంబాజీపేట, జూన్ 9 (ప్రభాత వార్త):** ఈ నెల 15 నాటికి వరి నారుమడులు పూర్తి చేసుకునేలా రైతులు సన్నద్ధం కావాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎం.ఎం.శెట్టి, తహసీల్దార్ టి.మంగతాయారులు అన్నారు. అంబాజీపేట ఆర్బీకేలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం ఏఓ సీహెచ్.డి.విజయ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ విజయకుమార్‌తో పాటు ఎం.ఎం.శెట్టి, తహసీల్దార్ మంగతాయారులు మాట్లాడుతూ పంట కాలువలకు సాగు నీటిని ఈ నెల 1వ తేదీన విడుదల చేసిన నేపథ్యంలో వరి నాట్లు వేయాలన్నారు. పంట కాలువలో పేరుకుపోయిన చెత్తను, పూడిక తీత పనులు చేసేలా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకుని శివారు ప్రాంతాలకు సాగు నీరు అందించాలన్నారు. పీఎం కిసాన్ రైతులు 4వ విడత జూన్ నెలాఖరున విడుదల చేస్తారని, ఈకేవైసీ చేయని రైతులు



మీ సేవ, ఆర్బీకేలలో నమోదు చేయించాలన్నారు. సీఈఆర్సీ కౌలు కార్డులు 11 నెలలు గడువు ముగిస్తే తక్షణమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కొల్లు వెంకట్రావు, దేవరపల్లి చిన బాలయోగి, పితాని సత్యనారాయణ, చీఏఏలు, వీహెచ్ఎలు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణకు బ్యాంకర్లు సహకరించాలి : కలెక్టర్ హిమాన్షు శుక్లా



బ్యాంకర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ శుక్లా

**అమలాపురం కలెక్టరేట్, జూన్ 9 (ప్రభాత వార్త):** జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, ప్రస్తుతం వ్యవసాయ కార్మికులు సంఖ్య తగ్గిన నేపథ్యంలో వ్యవసాయ యాంత్రీకరణకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి రాయితీతో కూడిన రుణాల కల్పనలో బ్యాంకర్లు పూర్తిగా రైతాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కోరారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు శుక్రవారం లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా, డివిజన్, మండలాలు వారిగా వివిధ కేటగిరీలకు సంబంధించి రిజర్వేషన్లు ప్రాతిపదికన రుణాల కల్పనలో నిర్దేశిత లక్ష్యాలు, లక్ష్యసాధనలో ఉన్న లోపాలను క్లుప్తంగా స్పష్టతతో రూపొందించి సమావేశానికి కనీసం 4 రోజులు ముందుగా సంబంధిత జిల్లాస్థాయి అధికారులకు, తమకు సమర్పించాలని ఎల్డీఎం కే శ్యాంబాబు ను ఆదేశించారు. బ్యాంకు రుణంతో ముడిపడి ఉన్న ప్రభుత్వ రాయితీ పథకాలు అమలులో బ్యాంకర్లు ప్రభుత్వానికి పూర్తిగా సహకరించి అధికార యంత్రాంగం నిర్దేశిత లక్ష్యాలు చేరుకునేలా సహకరించాలన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాబార్డ్ వారి మార్గదర్శకాలు ప్రకారం గ్రామీణ అభివృద్ధి కొరకు బ్యాంకుల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై క్లోజ్ మానిటరింగ్ ఉండాలని కలెక్టర్ శుక్లా సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యత సెక్టార్లకు 40 శాతం రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. కోనసీమ జిల్లాలో కౌలు రైతులకు పైలెట్ ప్రాజెక్టుగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా పంట రుణాలు అందించేందుకు పది మండలాలను ఎంపిక చేయడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్టు విజయవంతం అయితే మిగిలిన అన్ని మండలాలకు వర్తింపజేయడం జరుగుతుందన్నారు. గ్రామీణాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర చాలా కీలకమైనదని ఆ దిశగా ప్రభుత్వ యంత్రాంగానికి బ్యాంకర్లు తమ వంతు సహకారం అందించి గ్రామీణాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ జేడీ లాల్ మహమ్మద్, డి ఆర్ డి ఎ పి డి వి శివశంకర్ ప్రసాద్, నాబార్డ్ ప్రతినిధి స్వామి నాయుడు, మెప్మా పిడి ప్రియం వద, జోనల్ బ్యాంక్ అధికారులు బ్రాంచ్ మేనేజర్లు, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాతోనే భవిష్యత్‌కు గ్యారెంటీ : హరీష్ మాధూర్

**అయినవిల్లి, జూన్ 9 ( ప్రభాత వార్త ) :** భవిష్యత్తులో రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు చేకూర్చే గ్యారెంటీ మేనిఫెస్టో తెలుగుదేశం పార్టీ విడుదల చేసిందని అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి గంటి హరీష్ మాధూర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు తెలుగుదేశం మేనిఫెస్టో "భవిష్యత్‌కు గ్యారంటీ"పై నియోజకవర్గ చర్చా కార్యక్రమంలో భాగంగా అయినవిల్లి మండలంలోని సిరిపల్లి గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో హరీష్ మాధూర్ ముఖ్యాతిధిగా పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు అనుభవం, ముందుచూపుతో ప్రకటించిన మేనిఫెస్టో అంశాలను ప్రతీ కార్యకర్తా గ్రామాల్లో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. మహిళల కోసం మహాశక్తి, రైతుల కోసం అన్నదాత, యువత కోసం యువగళం, బిసిల కోసం రక్షణ చట్టం వంటి కీలక పథకాలను ప్రకటించారని ఇవి ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయని అన్నారు. ఈ అంశాలను సోషల్ మీడియాతో పాటు గ్రామాల్లో కరపత్రాలు, బేనర్ల ద్వారా ఇంకా నేరుగా మహిళలు, యువతకు చేరువయ్యే రీతిన వివరిస్తూ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ ఎన్నికల ప్రణాళిక భవిష్యత్తులో రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు తీర్చగలదని చెబుతూ కార్యకర్తలు వీటిపై విస్తృత ప్రచారం చేపట్టాలని కోరారు.నియోజకవర్గ కో కన్వీనర్ నామన రాంబాబు మాట్లాడుతూ



సీపీఎస్ రద్దు, జాబ్ క్యాలెండర్ హామీలు ఏమైపోయాయో తెలపాలన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం పైగా - పాలనతో అన్ని రంగాలను నాశనం చేస్తుందని విమర్శించారు.అధికార ప్రతినిధి మోకా ఆనంద్ సాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంపదను సృష్టించి దానిని పేదలకు అందించి వారిని ధనికులుగా చేయడం తేదేపాకు మాత్రమే సాధ్యపడుతుందన్నారు.నియోజకవర్గ పరిశీలకులు యర్రా వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ నాలుగేళ్ల వైకాపా విధ్వంస పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం అడుగంటిందన్నారు. ఈకార్యక్రమంలో మందపాటి కిరణ్ కుమార్, మద్దాల సుబ్బారావు,సలాది పుల్లయ్య నాయుడు,సలాది బాబూరావు, నేదునూరి వీర్రాజు, గుమ్మడి వెంకటేశ్వరరావు,దంగేటి రమణ తదితరులు పాల్గొన్నారు.

## సేవామార్గం అభినందనీయం



**అమలాపురం, జూన్ 9 (ప్రభాత వార్త):** వ్యాపార దృక్పథంతోనేగాకుండా ప్రజలకు కూడా సేవచేయాలని మద్రాస్ సాంబార్ మసాలా 777 కంపెనీ యోచనను శ్రీ గౌతమ మహర్షి అక్షయ పాత్ర, గోశాల నిర్వహకులు అభినందించారు. ఇందుకు కొంత సమయంను, మరికొంత ధనాన్ని వెచ్చిస్తున్న ఆ కంపెనీ ప్రతినిధులకు హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాలలో వంటింటి ఉత్పత్తులలో 70 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన మద్రాస్ సాంబార్ మసాలా 777 కంపెనీ వారు,అమలాపురం శ్రీ విశ్వంభర ఏజెన్సీ వారి ప్రోత్సాహంతో 800 గులాబ్ జామున్స్ ప్యాకెట్లు 400 మందికి ఉచితంగా పంపిణీ చేశారు.శ్రీ గౌతమ మహర్షి అక్షయపాత్ర ఆధ్వర్యంలో స్థానిక ముమ్మిడివరం గేటువద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చలివేంద్రంలో 777 కంపెనీ వారి అత్యుత్తమ ఉత్పాదన,12 వేల విలువైన నన్నారి షర్బత్ ఔషధంతో పాటు ఓషధీకృత రాగిజావ,అందించినట్లు ఆ సంస్థ ఉభయ రాష్ట్రాల ప్రతినిధి మహ్మద్ సుభాన్ తెలిపారు. కార్యక్రమంలో అక్షయపాత్ర సభ్యులు చాగంటి వర ప్రసాద్, నందు, చవటపల్లి అన్నపూర్ణ, సూర్య భాస్కర్, తేజస్వి, పోతురాజు కనకదుర్గ, నూకల ప్రసాద్, కుమారి, లింగోలు విస్సు, రామసాయి, లక్ష్మణసాయి, యశ్వంత్, వల్లి, గుప్తా, ఆర్. బంగార్రాజు సేవలందించారు.

## గోకవరం గర్భిణీలకు భోజనాలు ఏర్పాటు



**గోకవరం. జూన్ 9 (ప్రభాత వార్త):** గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గర్భిణీలకు శుక్రవారం భోజనాలు ఏర్పాట్లు చేశారు. ఫాస్టర్ డేవిడ్ పాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి అధికారులు వెల్లడించారు. ఇక్కడ పరీక్షలకు వచ్చిన గర్భిణీలు అందరికి వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి సుమారు 50 మంది గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవడం జరుగుతుందని వైద్యాధికారులు తెలిపారు. అనంతరం వచ్చిన గర్భిణీలు అందరికీ గుడ్డుతో భోజనం ఏర్పాటు చేశారు. మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి నెల 9వ తేదీన వచ్చిన గర్భిణీలకు వాళ్లతో పాటు వచ్చిన అందరికీ భోజనం ఏర్పాటు చేస్తామని అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ప్రధాన వైద్యురాలు డాక్టర్ వనజ హెల్త్ అసిస్టెంట్లు పవన్ రమణ పాల్గొన్నారు.

## 2023-24 బ్యాంకర్ల వార్షిక రుణ ప్రణాళిక విడుదల

- వ్యవసాయ అనుబంధ రంగంలో రూ.10,178 కోట్లు
- ఏం ఎస్ ఎమ్ ఈ రంగంలో రూ.2,887 కోట్లు
- ప్రాధాన్యత రంగంలో 5,30,565 లకు రూ.13,782 కోట్లు - ఇతర ప్రాధాన్యేతర రంగానికి రూ.2639 కోట్లు
- కలెక్టర్ మాధవీలత

**రాజమహేంద్రవరం, జూన్ 9 (ప్రభాత వార్త):** ప్రభుత్వం వివిధ పథకాలు ద్వారా ఆర్థిక సాధికారత దిశగా అడుగులు వేయడం జరుగుతోందని, ఆ దిశలో బ్యాంకర్స్ కూడా సానుకూలంగా స్పందించి అదనపు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత తెలియ చేశారు. శుక్రవారం సాయంత్రం బ్యాంకర్స్ జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్షా సమావేశం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 2023-24 వార్షిక ప్రణాళికలో ప్రతిపాదించిన లక్ష్యాలను సాధించడానికి బ్యాంకర్లు చొరవ చూపాలని కోరారు. వ్యవసాయ అనుబంధ రంగంలో 4,84,234 రైతులకు రూ.10,178 కోట్లు, ఏం ఎస్ ఎమ్ ఈ రంగంలోని 30,570 యూనిట్స్ ఏర్పాటుకు రూ.2,887 కోట్లతోను, వ్యవసాయేతర ప్రాధాన్యత రంగంలో 5,30,565 ఖాతాలకు రూ.13,782 కోట్లు, ఇతర ప్రాధాన్యేతర రంగానికి రూ.2639 కోట్లు మేర వార్షిక ప్రణాళికకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. మొత్తం 2023-24 సం.నకు రూ.29,486 కోట్లతో వార్షిక ప్రణాళిక ఆమోదం తెలపడం జరిగింది. ఐ డి లిక్కర్‌ను నిర్మూలించే ఆలోచనతో ఒక వినూత్న ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. ఆ దిశలో కొందరిని గుర్తించి తొలి దశలో అడుగులు వేయడం జరిగిందన్నారు. రెండవ దశలో కూడా ఆమేరకు మరింత ముందడుగు వేయడానికి జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత ఏడాది ఆమేరకు ఐ డి లిక్కర్ 364 మందిని గుర్తించి 167 కి ప్రత్యన్మయ ఉపాధి కోసం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కొత్తగా ఈ ఏడాది సుమారు మరో 450 మంది లక్ష్యంగా పెట్టుకున్నానట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ డివిజన్ ప్రాంతీయ అధికారి ఏ. హరిబాబు, నాబార్డ్ మేనేజర్ వై ఎస్ స్వామి నాయుడు, అర్బీఐ ప్రాంతీయ అధికారి ఏ.నాగ ప్రవీణ్, ఎల్‌డి ఎం.డి బి ప్రసాద్, ఇతర జిల్లా అధికారులు ఎస్. సుభాషిణి, డి ఐ ఒ బి.వేంకటేశ్వరరావు, ఇతర అధికారులు, బ్యాంకర్లు హాజరయ్యారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps

# దక్షిణాసియా మహిళల సాధికారత కోసం ..



ఆడపిల్లనంటూ నాన్న కట్టుబాట్లు.. ఆంక్షలను ధిక్కరించి అమ్మమ్మ మహిళోద్ధరణ కోసం చేసిన సాహసాలు.. నిష్ఠను ఆలోచింపజేశాయి. లింగ వివక్ష జర్నలిస్టుని కానివ్వకుండా అడ్డుపడినా.. దాన్ని అదుపు చేయడానికి, సాధికారత సాధించడానికి తనదైన ప్రయత్నాలెన్నో చేశారామె. అవే ఆమెను ఐక్యరాజ్యసమతి తరఫున ఒక దేశంలో మహిళా కార్యాలయానికి అధిపతిని చేశాయి. ఆ పదవిలో ఉన్న పిన్న వయస్కురాలు తనే! అదెలాగో తెలుసుకుందాం.

నాకు చిన్నప్పుడు స్త్రీవాదం, సమానత్వ సూత్రాలనెవరూ బోధించలేదు. తెలియకుండానే ఆంక్షల మధ్య పెరిగినా.. అది వివక్ష అని అర్థం చేసుకునే వయసు కాదు..

దాన్ని కాలక్రమంలో తెలుసుకోగలిగా. వాటికి అడ్డుకట్ట వేయగలిగినప్పుడే.. మహిళలు స్వేచ్ఛగా ఎదగగలరు' అంటారు నిష్ఠా సత్తయం. ఢిల్లీలో స్థిరపడిన సంప్రదాయ తమిళ కుటుంబం ఆమెది. చిన్నప్పుడు అందరు పిల్లలూ ఆదివారం చిత్రలహారి, చాలా చౌదురి చూస్తూ కాలం గడిపేవారు. నిష్ఠా మాత్రం నున్నగా తలకు నూనె రాసుకుని.. బస్సెక్కి నాన్న సభ్యత్వం తీసుకున్న బ్రిటిష్-అమెరికన్ గ్రంథాలయాలకు వెళ్లేది. ఆడపిల్ల అనే ఆంక్షలూ, ఆచారాల మధ్య పెరిగిన ఆమె 'స్కూలు వయసులో అప్రకటిత, అలిఖిత వివక్షను చవిచూశా' అంటారామె. 'స్కూలు వయసులో ఓసారి 'తూ చీజ్ బడీహై మస్త్ మస్త్' అని పాడుతూ ఉంటే నాన్న నన్ను మోకాళ్ల మీద మూడుగంటలు నిలబెట్టారు. అసు నేనేం తప్పు చేశానో అర్థం కాలేదు. ఇంత పెద్ద శిక్ష నాకెందుకు విధించారని ఎంత ఆలోచించినా తట్టలేదు. ఆ కట్టుబాట్లు మొదట నన్ను కట్టడి చేసినా.. వాటి నుంచి బయటపడి ఉన్నతస్థాయిలో నిలబడే స్థైర్యాన్నిచ్చాయి. ఇందుకు మా అమ్మమ్మ బృహదా వెంకట్రామన్ కూడా ఓ స్ఫూర్తి. కుష్ఠువ్యాధి నిర్మూలన, వితంతు వివాహల గురించి మాట్లాడాలంటే భయపడే కాలంలోనే.. ఆవిడ వాటికోసం పోరాడారు. అదంతా తెలిసి నేను జర్నలిస్ట్ కావాలనుకున్నా' అంటారామె. అయితే ఆ రోజుల్లో వసంత్‌కుంజ్ ప్రాంతంలో ఓ మహిళా జర్నలిస్టుని దుండగులు కాల్చి చంపిన సంఘటన నిష్ఠా ఆశలపై నీళ్లు చల్లింది. ఆడపిల్ల కాబట్టే అలా జరిగిందని భయపడ్డ తన తల్లిదండ్రులు తనకి ఏ మాత్రం ఇష్టం లేని ఆర్థికశాస్త్రం చదివించారు. తర్వాతర్వాత కూడా పనిచేసే చోట, సమాజంలోనూ ఇలాంటి సంఘటనలెన్నో గమనించారామె. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి బ్యాచిలర్స్, యూకెలోని నాటింగ్‌హామ్ విశ్వవిద్యాయలం నుంచి ఇంటర్నేషనల్ బిజినెస్ మాస్టర్స్ చేశారామె.

**దక్షిణాసియా మహిళల సాధికారత కోసం ...** ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్‌ల పరిమాణం నుంచి ఆడపిల్లల ట్రౌజర్లకు ప్యాకెట్‌లు ఇవ్వకపోవడం వరకూ ఎన్నో విషయాలను గుర్తించారు. మరోపక్క ఈ తరహా అంశాలపై తన పోరాటం సాగిస్తూనే.. కేపిఎంజీ, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ వంటి ప్రముఖ సంస్థలో ఆర్థికవేత్తగా పనిచేశారు. తర్వాత యూఎన్ రెసిడెంట్ కోఆర్డినేటర్‌కి ప్రైవేట్ సెక్టార్ అడ్వైజర్‌గా నియమితురాలయ్యారు. తైమూర్ లెస్టే దేశంలోని యూఎస్ ఉమెన్ కార్యాలయానికి ఇప్పుడు నిష్ఠా అధిపతి. లింగ సమానత్వాన్ని, మహిళా సాధికారతనూ సాధించడానికి 2021 సెప్టెంబర్‌లో ఈ పదవిలో నియమితురాలయ్యారు. అంతకుముందు ఇక్కడ డిప్యూటీ కంట్రీ రిప్రజెంటివ్‌గానూ పనిచేశారు. 193 దేశాల్లో యూఎన్ మహిళల కోసం నిర్వహిస్తోన్న కార్యాలయానికి బాధ్యత వహించిన అతి చిన్న వయస్కురాలు. తర్వాత దక్షిణాసియాలో మహిళా సాధికారత, భవిష్యత్తు అవకాశాలను మెరుగుపరచడానికి వివిధ కార్యక్రమాలెన్నో చేపడుతున్నారు. ఆమె సుదీర్ఘ కెరియర్‌లో ఇండియా, భూటాన్, మాల్దీవులు, శ్రీలంక.. వంటి దేశాల్లో యూఎన్ మహిళా కార్యాలయాల నిర్వహణలో కీలక బాధ్యతలు చేపట్టారు. చిన్నప్పుడు నాకు ఎదురైన ఎన్నో ప్రశ్నలకు తర్వాత కాలమే సమాధానం చెప్పింది. ఆ పరిస్థితి మరెవరికీ రాకూడదనే నా తాపత్రయం' అని చెబుతారు నిష్ఠా. ❑

# ఈ ఆహారంతో మేని మెరుపు



చర్మ సంరక్షణ అంటే కేవలం సౌం దర్య ఉత్పత్తులు వాడడం మాత్రమే కాదు. పోషకాహారానికీ ప్రాధాన్యమివ్వాలి. అప్పుడే అందంగా, యవ్వనంగా కనిపిచచ్చు. అసలు చర్మ ఆరోగ్యం కోసం ఎలాంటి పదార్థాలు తీసుకోవాలో చూద్దాం..

**చేపలు ..** చేపల్లో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు ఎక్కువ. తరచూ చేపలు తినడం చర్మానికి ఎంతో మంచిది. మృతకణాలు తొలగిపోయి కొత్త కణాలు ఏర్పడతాయి.

**డార్క్ చాక్లెట్..** డార్క్ చాక్లెట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చార్మన్ని మెరిపించి, మృదుత్వాన్ని అందిస్తాయి.

**గ్రీన్ టీ ..** అందాన్ని కాపాడుకోవాలనుకునే వారు మామూలు టీ, కాఫీల కంటే గ్రీన్‌టీకి ప్రాధాన్యమివ్వాలి. ఈ టీలో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు యాంటీ ఏజింగ్ కారకాలుంటాయి. ప్రతిరోజూ కనీసం మూడు కప్పులైనా గ్రీన్ టీ తీసుకుంటే శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి. చర్మం యవ్వనంగా కనిపిస్తుంది.



**బాదం ...** బాదం పప్పులో విటమిన్ 'ఇ' పుష్కలంగా లభిస్తుంది. రోజూ కొన్ని బాదం గింజల్ని తీసుకు న్నటయితే చర్మం ఆరోగ్యంగా మారుతుంది. వయసు పైబడిన ఛాయలు త్వరగా దరిచేరవు.

**పాలకూర :** పాలకూరలో ఖనిజాలు, విటమిన్లు ఎక్కువ. ఇవీన్నీ ఆరోగ్యానికి మేలు చేయడంతోపాటు చర్మాన్ని మెరిపిస్తాయి. అందుకే వారంలో మూడు నాలుగు సార్లు తపాలకూరను తీసుకోవడానికి ప్రాధాన్య మివ్వాలి. ❑



# చీరకు తగ్గ అందమైన జడ

దుస్తులకు తగ్గట్టు నగలు, చెప్పులు, బ్యాగ్ అన్నీ మ్యాచ్ అయ్యేలా చూసుకోవడం ఇప్పుడు మామూలైంది. పూలజడ విషయంలో మాత్రం ఆ సంప్రదాయాన్ని ఎందుకు వదలాలనుకున్నారీ తరం అమ్మాయిలు. అందుకే చీరకు తగ్గ వేణీలూ, పూలజడలను తయారు చేయించుకుంటున్నారిలా. పెళ్లికూతుళ్లనూ ఆకర్షిస్తున్న ఈ ఫ్యాషన్ మీకెలా తోచింది మరి?


















**చెలి చిట్కా** చాలా కాలంపాటు టప్పర్‌వేర్ వాటిని వాడకపోతే ఒకరకమైన వాసన వస్తాయి కదా! ఈసారి వాటిలో వార్తాపత్రికల్ని ఉండగా చుట్టి పక్కపెట్టిండి. తిరిగి వాడుకునేప్పుడు ఈ సమస్య రాదు.

## ఆరోగ్య భాగ్యం

# బుద్ధిమాంద్యత-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

గర్భధారణలో రక్తపోటు, డయాబెటిస్, ప్రసవానికి ముందు సంభవించే రక్తస్రావాలు, మావి సంబంధిత ఇబ్బందులు, గుండె, కిడ్నీ, ఫిట్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే గర్భిణీల్లో గర్భధారణ సమయంలో పిండంపై ఏర్పడే దుష్ఫలితాల వల్ల పిల్లల్లో బుద్ధి మాంద్యత ఏర్పడే అవకాశం ఉంది. ప్రసవ సమయంలో కాన్పు కష్టంగా కావడం, నెలలు నిండకుండా కాన్పు కావడం, పుట్టిన బిడ్డ తక్కువ బరువుండడం, పుట్టుకలో ఊపిరాడకపోవడం, వయస్సుకు తగిన ఎదుగుదల లేకపోవడం, తక్కువ బరువుండడం వంటి లోపాలున్న వారిలో బుద్ధిమాంద్యత వచ్చే అవకాశాలున్నాయి.

**పిల్లల వ్యాధులు-** మెదడుకు అంటువ్యాధులు రావడం, మెనింజైటిస్, మెదడు వాపు, క్షయ, ఆక్సిడెంట్స్ కోరింతదగ్గు, మీజిల్స్, థెరాయిడ్ లోపం, గ్రోత్ హార్మోన్ లోపం, లెడ్‌పాయిజనింగ్, పోషకాహార లోపాలు, ఫిట్స్, తలకుగాయాలు కావడం ముఖ్యమైనవి

**నివారణ :** పిల్లలకి వినికిడి, దృష్టిలోపాలు, ఆటిజం, డిప్రెషన్, స్కిజోఫ్రెనియా వంటి సమస్యలున్నప్పుడు బుద్ధి మాంద్యతకు గురైన వారిగా తప్పుగా నిర్ధారించే అవకాశం ఉంది. కాబట్టి రోగి చరిత్ర కుటుంబ చరిత్ర, రోగిని శారీరక, మానసిక స్థితిని పరీక్షించడం, ఐ.క్యూ టెస్ట్, ఇంటర్వ్యూ, ఎమ్ఆర్ఐ, సిటి స్కాన్, ఇఇజి ద్వారా బుద్ధి మాంద్యతని స్థాయిని నిర్ధారించవచ్చు. అసంపూర్ణ మానసిక వికాసం కల్గిన వీరిని పూర్తిగా నయం చేయలేము. కొంత వరకు ఆరికట్టవచ్చు. వీరికి మెడికల్, సైకలాజికల్ సర్వీసెస్ అవసరం. పేరెంట్స్ కౌన్సిలింగ్ ముఖ్యం. ఎర్లీ డిటెక్షన్ గర్భిణీలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం, హాస్పిటల్‌లోనే కాన్పు కావడం మంచిది. మేనరికాలు చేసుకోకపోవడం మంచిది. వైద్య సలహా లేకుండా ఇష్టం వచ్చినట్లు మందులు, మూఢాచారాలు పాటించడం పిల్లలను గర్భిణీలు చేయరాదు. 18 సంవత్సరాల లోపు, 35 సంవత్సరాల తర్వాత గర్భం ధరిస్తే జన్యు పరమైన లోపాలు కల్గే అవకాశం ఉంది. పిల్లల్లో ప్రాణాంతక వ్యాధులు రాకుండా వాక్సిన్స్ వేయించాలి. గర్భిణీలు, పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా చూడాలి. పిల్లలు పుట్టిన తర్వాత సాధ్యమైనంత వరకు తల్లిపాలు ఇవ్వడం మంచిది. బుద్ధిమాంద్యతను తగ్గించే మందులు లేవు. కాని వీరిలో ఉన్న కొద్దిపాటి తెలివితేటల్ని, ఎదుగుదల లోపాలు, సమర్థతను పూర్తిస్థాయిలో ఉపయోగించుకు నేలా తల్లిదండ్రులకి, పిల్లలకి శిక్షణ ఇప్పించాలి.

సెల్ఫ్ ట్రెనింగ్, సోషల్ , ప్రాక్టికల్ స్కిల్స్‌డెవ లప్ చేయాలి. స్పీచ్ థిరపీ, వొకేషనల్ ట్రెనింగ్, టాయిలెట్ ట్రైనింగ్, తినడం, దుస్తులు వేసుకోవడంలో ట్రైనింగ్, వారి ఫీలింగ్స్, ఎమోషన్, తెలివితేటలు బట్టి సంజ్ఞల ద్వారా, చిన్న పదాల ద్వారా ట్రెనింగ్ ఇవ్వాలి. ఇంట్లో ప్రత్యేక కేర్ అవసరం. వ్యక్తి గతంగా ఫ్యామిలీ అటాచ్‌మెంట్ అవసరం. వారి పనులు వారు స్వంతంగా చేసుకునేలా తీర్చి దిద్దాలి. మాట్లాడడం, చదువులో ప్రోత్సహించాలి. వీరికి ప్రత్యేక శిక్షణ ఇచ్చే సంస్థలు, స్కూల్స్ ఉన్నాయి. బుద్ధి మాంద్యత గల పిల్లల్ని వారిస్థాయిని బట్టి శ్రద్ధ, సరైన శిక్షణ, చికిత్స అందించడంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల సహకారం, నిపుణులైన వారి సలహాలు చాలా అవసరం.

బుద్ధిమాంద్యత గల వారిలో ప్రవర్తన లోపాలు- దుడుకు స్వభావం ఆటిజం, ఎడిహెచ్‌డి, స్కిజోఫ్రేనియా, తలబాదుకోవడం, తమనుతాముగాయపరుచుకోవడం, కొట్టడం వంటివి లేకుండా తగిన చికిత్స అవసరం.

**హోమియోచికిత్స : బైరాటకార్బ్ :** మెదనిలబెట్టడం, కూర్చోవడం, పళ్ళు రావడం, నడిక, మాటలు అన్నీ ఆలస్యంగా వస్తాయి. మెడలో గ్రంథులు వాచి ఉంటాయి. తరుచు జలుబుచేస్తుంది. పాదాల్లో దుర్వాసన గల చెమటలు ఎవరితో కలవక దాక్కొంటారు. పాలు పడవు జ్వరం ఫిట్స్ వస్తాయి. మల బద్దకం, విరేచనాలు తరుచు వస్తుంటాయి.

**అయోడం :** వారసత్వ లోపాలుంటాయి. వంశంలో టి.బి.సిఫిలిస్, బుద్ధిమాంద్యత ఉంటుంది. మేనరికాలు చేసుకున్నవారి పిల్లలు బుద్ధిమాంద్యతతో శరీరం ఎండుకుపోయి గ్రంథులు వాచి ఉంటాయి. వెర్రిగా తిన్నా ఒంటికి పట్టదు.

**లైకోపొడియం :** కొత్తచోటన్నా, కొత్తమనుషులన్నా స్కూల్‌అన్నా భయం. వారి వస్తువులు ఎవ్వరికి ఇవ్వరు. కోపం, చిరాకు, ఎవ్వరిలో కలవరు. శారీరకంగా మానసికగ్గా బలహీనంగా ఉంటారు. నాడీమండల వ్యాధులు, లివర్ వ్యాధులు, బిహేవియర్ లోపాలుంటాయి. ఇవేగాక ట్యూబల్‌కులినం, గయస్యామస్, కాల్కేరియాఫాస్, సైలీషియా, ఆర్జెంటం నైట్రికం, ఎబ్రోటినం మందుల్ని లక్షణాల్ని బట్టి వైద్య పర్యవేక్షణలో దీర్ఘకాలం పాటు వాడాల్సి ఉంటుంది.

**కాత్కారియాకార్బ్ :** పిల్లలు చూడటానికి బొద్దుగా ఉంటారు. తల పొట్టపెద్దగా ఉండి అధిక చెమటలు, దంతాలు, నడక ఆలస్యం అవుతుంది. ❑



# వంటిల్లు సర్దుతున్నారా?

ఎంత పొందిగ్గా పెట్టుకున్నా.. వంటిల్లు మాత్రం త్వరగా గజిబిజిగా మారిపోతుంది. అన్నీ వంటింటి గట్టుపైకే చేరతాయి. చూడ్డానికీ చిరాకు. ఈ సారి ఇలా సర్ది చూడండీ.



- ముందు ర్యాకుల్లో ఉన్న వన్నీ బయట పెట్టేయండి. ఆశ్చర్య పోకండి. సర్దడ లో మొదటి దశ ఏమున్నాయో తెలుసుకోవడమే. అలా తెలియాలంటే అన్నీ కళ్ల ముందుకు రావాల్సిందే. ర్యాకులన్నీ శుభ్రం చేసుకున్నాక. సామానంతటినీ అత్యవసరం. అవసరం తక్కువ అవసరంగా విభజించుకోండి.
- సరుకుల ప్యాకెట్లు వగైరా ఉంటే డబ్బాలోకి చేర్చేయండి. గడువు ముగిసినవి పడేయండి. బయటకు తీసిన బ్యాటరీలు సహా అన్నీ పనిచేస్తున్నాయి అనిపిస్తేనే ఉంచండి.
- అత్యవసరం అన్నవి త్వరగా అందేలా, తీసుకోవడానికి అనువుగా ఉండే చోట ఉంచండి. అవసరం అన్నవాటిలోనూ ఎక్కువ ఉంటే రెండు, మూడు దగ్గరకొని మిగతావి కదిలించని ప్రదేశంలో మూలగా ఉంచండి. ఒక తక్కువ అవసరం ఉన్నవి. అంటే ఎక్కువ మంది వచ్చినపుడు వండటానికి కావాల్సినవీ వగైరా వాటిని పైన పెట్టేయండి.

ఇక కొన్నుంటాయి. వాడం, తీసెయ్యాలంటే మనసొప్పుదు వాడేలేదనిపిస్తే పక్కన పెట్టేయడమే మంచిది వీలైతే ఎవరికైనా ఇచ్చేయొచ్చు వేరే గదుల్లో పెట్టగలిగినవి. ఉదాహరణకు స్క్రూడ్రైవర్, కత్తెర లాంటి వాటిని స్థానాలు మారొచ్చు.

- సర్దేటప్పుడే ఖాళీ లేకుండా పెట్టద్దు. అప్పటికి ఒపంగ్గానే కపిస్తాయి. తిరిగి పెట్టేటప్పుడు తీసేటప్పుపుడే సమస్య కొద్దిరోజులకే మళ్లీ అంతా తందరగోళ స్థితే. కాబట్టి ముందుగానే ప్రతి అరలోనూ కొత్త స్థలం ఉండేలా చూసుకుంటే గజిబిజికి ఆస్కారం ఉండదు. ❑


# బ్రమ్మాచర్య ప్రభావం



సంవర్తుడు బృహస్పతి తమ్ముడు, జ్ఞాని, మంచివాడు ఆ తమ్ముడంటే బృహస్మతికి అసూయ. సోదరుడు తెచ్చిపెట్టే ఉపద్రవాలకి తట్టుకోలేక సంవర్తుడు పిచ్చివాడిలా నటించేవాడు. ఇక్ష్వాకు వంశస్థుడైన మరుత్తు యాగం చేయదలచి బృహసత్పతిని ఆధ్వర్యం వహించమన్నాడు. ఆ యాగం చేస్తే మరుత్తు మహిమాన్వితుడవుతాడని బృహస్పతి ఒప్పుకోలేదు. సంవర్తుణ్ణి అడిగితే అంగీకరించాడు. బృహస్పతి అసూయతో రగిలిపోయి ఇంద్రుడి సాయం అడిగాడు. ఇంద్రుడు అగ్ని దేవుణ్ణి పిలిచి, మరత్తు యాగాన్ని అపమన్నాడు. అగ్ని తనవద్దకు రావటం చూసి మరుత్తు ఆనందనరవశుడై అర్ఘ్య, పాద్యాదులు సమర్పించాడు. అప్పుడు అగ్ని సంవర్తుణ్ణి వదిలిపెడతే బృహస్పతిని తీసుకొస్తానని ఆశపెట్టాడు. సంవర్తుడు అది తప్పని, ఇంకి కోపం తెప్పిస్తే కంటిమంటతో భస్మీపటలం చేస్తానన్నాడు. అగ్నిదేవుడు భయపడి మరుత్తు వెనుక దాక్కని బయట పడ్డాడు. ఇంద్రుడది నమ్మలేదు. అప్పుడు అగ్ని బ్రమ్మాచర్యానికి అంత మహత్తు ఉందని చెప్పాడు. ఇంద్రుడు సంవర్తుణ్ణి వదలమంటే అది మిత్రద్రోహం అవుతుందన్నాడు మరుత్తు. ఇంద్రుడు వజ్రాయుధం ప్రయోగించగా మరుత్తు భయపడి పోయాడు. సంవర్తుడు రాజుని ధైర్యంగా ఉండమని తన తపోబలాన్ని ప్రయోగించాడు. సంవర్తుడి బ్రమ్మాచర్య వ్రతమహిమ వల్ల యుద్దానికి సిద్ధపడిన ఇంద్రుడు కాస్తా శాంతించాడు. బ్రమ్మాచర్యమే కాదు, ఏ నియమం అయినా నిష్టగా పాటిస్తే అపూర్వ ఫలితాన్నిస్తుందని తెలిపే ఉదంతమిది. ❑

ఆధ్యాత్మికం

# గుడ్డు తినడం లేదా ?



ప్రొటీన్లతో పాటు శరీరానికి కావాల్సిన పోషకాలెన్నో అందించే గుడ్లంటే కొందరు పిల్లలు మూతి ముడుస్తారు. బదులుగా ఏం పెట్టాలా అని తలపట్టుకుంటున్నారా? ఇదిగో వీటిని ప్రయత్నించ మంటున్నారు నిపుణులు.

**బ్రకలీ..** విటమిన్లు మినరల్స్, యాంటీ కాన్‌సడెంట్లు పుష్కలం. కొవ్వు, కెలోరీలూ తక్కువే అధిక ప్రొటీన్‌తోపాటు అదనంగా ఫొలేట్, మాంగనీస్, పొటాషియం, ఫాస్ఫరస్, కె,సి విటమిన్లు అందుతాయి. దీనిలోని గ్లుకోజినోలేట్స్ క్యాన్సర్‌కీ వ్యతిరేకంగా పోరాడతాయి.

**బఠాణి..** ఫైబర్, ప్రొటీన్‌తోపాటు మాంగనీస్, కాపర్, ఫాస్ఫరస్, జింక్, ఐరన్ అధిక మొత్తంలో అందుతాయి. స్నాక్స్, కూరలు ఏ రూపంలో తీసుకున్నా మంచిదే.

**స్వీట్‌కార్న్..** తక్కువ కొవ్వు, ఎక్కువ ప్రొటీన్ దీని ప్రత్యేకత. థయామిన్, సి, బి6 విటమిన్లు, ఫొలేట్, మెగ్నీషియం, ఫాస్ఫరస్ పుష్కలంగా లభిస్తాయి. ఉడకబెట్టి.. కాస్త ఉప్పు, మిరియాల పొడి చలి ఇవ్వొచ్చు. సూవ్వులు, శాండ్‌విచ్‌ల్లో పెట్టిచ్చినా చక్కగా తినేస్తారు.

**క్యాలిఫ్లవర్, పాలకూర..** ప్రొటీన్లతోపాటు శరీరానికి అవసరమైన అమైనో యాసిడ్లు పుష్కలంగా లభిస్తాయి. ఎ,సి,కె విటమిన్లు రోగ నిరోధకతను పెంచుతూనే కంటి ఆరోగ్యాన్నీ సంరక్షిస్తాయి.

# బాలయ్య అభిమానుల నుంచి వచ్చిన సాంగ్ 'మాస్ మంత్ర' : బి.గోపాల్

మా బాలయ్యబాబు బంగారు కొండ..ఫ్యాన్స్ అంటే బాలయ్యబాబుకి చాలా ఇష్టం.. అభిమానుల మనసులోంచి వచ్చిన పాట మాస్ తంత్ర అని ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ అన్నారు.నటసింహ నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు (ఈనెల 10) సందర్భంగా రూపొందించిన మాస్ మంత్ర స్పెషల్ సాంగ్ లాంచింగ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. అనంతపురం జగన్ సమర్పణలో రూపొందిన ఈ పాట లాంచింగ్ ఈవెంట్‌లో బ్లాక్‌బస్టర్ దర్శకుడు బి.గోపాల్, గోపీచంద్ మలినేని, అనిల్ రావిపూడి, నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్, సాహుగారపాటి, ప్రసన్న



తదితరులు పాల్గొన్నారు. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు బి.గోపాల్ మాట్లాడారు.. గ్రేట్ హీరో బాలయ్యకు అడ్వాన్స్ హ్యాపీ బర్త్‌డే అన్నారు.. రామారావుఆరంటే నాకు చాలా అభిమానమని, అలాగే బాలయ్యబాబు అంటే అంత అభిమానం అన్నారు. ఆయనతో తానుచేసిన మొదటి సినిమా లారీడ్రైవర్ అందులో బాలయ్య బాలయ్య ..అనే లిరిక్‌తో పాట ఉండాలని ముందే నిర్ణయించుకున్నానని అన్నారు. బాలయ్య అంటే అంత ఇష్టం అన్నారు. ఏపాత్ర చేసినా బాలయ్య అద్భుతంగా ఉంటారన్నారు. మా బాలయ్య బంగారు కొండ, ఫ్యాన్స్ అంటే ఆయనకు చాలా ఇష్టం అన్నారు. ఈ పాట అద్భుతంగా ఉందన్నారు. బాలయ్యబాబు వ్యక్తిత్వాన్ని అద్భుతంగా చూపించారన్నారు.. అనిల్ రావిపూడి బాలయ్యబాబుతో భగవంత్ కేసరి చేస్తున్నాడని, టైటిల్ అద్భుతంగా ఉందన్నారు. బాలయ్య లుక్ అదరిపోయేలా ఉంటుందన్నారు. కచ్చితంగా ఈసినిమా పెద్ద హిట్ అవుతుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు గోపీచంద్ మలినేని మాట్లాడుతూ, బాలయ్యగారితో వీరసింహారెడ్డి సినిమా చేసే అదృష్టం దక్కిందన్నారు. ఆయన మనసు బంగారమని, చాలా మంచి మనిషి అని అన్నారు. ఆయన నుంచి చాలా నేర్చుకున్నానని అన్నారు. బాలయ్యగారికి తాను ఒక అభిమానిని అని అన్నారు. దర్శకుడు అనిల్‌రావిపూడి, నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్, సాహుగారపాటి, అనంతపురం జగన్ తదితరులుమాట్లాడారు.. మాస్ మంత్ర పాటకు ఈశ్వర్ దత్ సంగీతం అందించారు.. రాంబాబు గోసాల సాహిత్యం అందించారు. కరిముల్లా, చైతు, సబిహా కలిసి ఆలపించారు.

# ముగ్గురు ముద్దుగుమ్మలు ప్రధానపాత్రల్లో 'కార్తీక'



అందాల భామలు కాజల్, రెజీనా, జనని అయ్యర్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'కార్తీక'.. తమిళంలో కరుంగాపియం పేరుతో ఇది తెరకెక్కింది.. డి.కార్తికేయన్ (డీకే) ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. వెంకట సాయి ఫిల్మ్స్ పతాకంపై ముత్యాల రామదాసు సమర్పణలో టి.జనార్థన్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు.. హారర్ సస్పెన్స్ థ్రిల్లర్ కథాంశంతో సాగే ఈ చిత్రంలో అయిదుగురు వ్యక్తుల జీవితాలను చూపించే క్రమంలో రెజీనా ఒకసారి లైబ్రరీకి వెళ్లి వందఏళ్ల క్రితం నాటి కాటుక బొట్టు అనే బుక్ చదువుతుంది.. భవిష్యత్‌లో ఏం జరుగుతుందో చెప్పే పుస్తకం అంది.. అందులోని పాత్రల గురించి ఆమె చదువుతుంటే అవి దెయ్యాలుగా మారి ఆమె ముందుకు రావటం ఎంతోథ్రిల్‌ను కల్గిసుంది.. ఈ నేపథ్యంలో తనకు హాని కల్గించే వ్యక్తులపై దెయ్యంగా మాని పగ తీర్చుకునే పాత్రను కాజల్ పోషించారు.. అలాగే మిగతా కథా నాయికలు రెజీనా, జననీ అయ్యర్ పాత్రలు కూడ ప్రేక్షకులను అలరిస్తాయి. హారర్ సస్పెన్స్ థ్రిల్లర్‌చిత్రాలు తీయటంలో స్పెషలిస్టు అయిన దర్శకుడు కార్తికేయన్ అద్భుతంగా చిత్రాన్ని తీశారు.. అనువాద కార్యక్రమాలు పూర్తి అయ్యాయి.. త్వరలో విడుదలకానున్న ఈచిత్రంలోని ఇతర ప్రధానపాత్రల్లో రైజా విల్సన్ (బిగ్‌బాస్ తమిల్ ఫేం), ఇరానియన్ నటి నోయిరికా నటించా.. ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# షూటింగ్ పూర్తిచేసుకున్న 'రేవ్ పార్టీ'

యువతకు నచ్చేలా వినూత్నమైన సినిమాలను అలరించే ప్రేక్షకుల కోసం ఎంతో వైవిధ్య భరితమైన కొత్త కథతో తెరకెక్కుతున్న తాజా చిత్రం రేవ్‌పార్టీ.. బొనగాని ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రాజు బొనగాని దర్శకత్వంలో తెరకెక్కుతోంది.. రేవ్‌పార్టీ నేటితో దిగ్విజయంగా షూటింగ్ పూర్తిచేసుకుంది. క్రిష్ సిద్దపల్లి, రతిక చక్రవర్తి, ఐశ్వర్య గౌడ, సుచంరద ప్రసాద్, తారక్ పొన్నప్ప తదితరులు నటిస్తున్నారు..మైసూర్, ఉడిపి, బెంగళూరు, మంగళూరు తదితర ప్రాంతాల్లో 35 రోజులు ఏకధాటిగా షూటింగ్ జరుపుకుంది.. రేవ్‌పార్టీ సినిమాను



పాన్‌ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నారు. క్రిష్ సిద్దిపల్లి హీరోగా, రితిక చక్రవర్తి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఐశ్వర్యగౌడ రేవ్‌పార్టీ చిత్రం ద్వారా తెలుగుతెరకు పరిచయం అవుతోంది.. షూటింగ్ పూర్తిచేసుకున్న సందర్భంగా డైరెక్టర్ రాజు బొనగాని మాట్లా డారు.. ఒకే ఒక షెడ్యూల్లఓ దాదాపు 35 రోజుల్లో రేవ్‌పార్టీ సినిమాను పూర్తిచేయటం సంతోషంగా ఉందన్నారు. ఒకే షెడ్యూల్‌లో సినిమా పూర్తి అవ్వటానికి సహకరించిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు ధన్యవాదాలు అన్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగున్నట్టు దర్శకుడు రాజు బొనగాని తెలిపారు. రేవ్ పార్టీలు ఎలా జరుగుతాయని. ఆ రేవ్ పార్టీల వెనుక ఎవరెవరు ఉంటారు.. వాటి వల్ల యువతకు జరిగే నష్టం ఏంటన్నది ఈచిత్రంలో స్పష్టంగా చూపించినట్టు తెలిపారు. యువతకు,ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని అన్నారు.. ఆగస్టులో చిత్రాన్ని విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# సూపర్‌స్టార్ స్టైలిష్ లుక్స్ వైరల్



సూపర్‌స్టార్ మహేష్‌బాబు.. తాజాగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది.. దీని తర్వాత ఆయన రాజమౌళి దర్శకత్వంలో పాన్ ఇండియా మూవీ ఎచేయబో తున్నారు. అంతేకాకుండా ఈసినిమాతో ఆయన హాలీవుడ్ దృష్టిని కూడ ఆకర్షించ టానికి రాజమౌళి ఓ ప్రయత్నమేచేస్తున్నారు. ఈచిత్రం వరల్డ్ అడ్వంచర్ ట్రావెలర్‌గా ఉండబోతుందని తెలి సింది..మహేష్‌బాబు ఓ వైపు సినిమాలుచేస్తూనే మరోవైపు కమర్షియ ల్ యాడ్స్‌లోఅడపాదడపా కన్పిస్తున్నారు.. ఈ యాడ్స్ కోసం ఎప్పటికపుడు సరికొత్త లుక్స్‌లో సూపర్ స్టార్ అలరిస్తూనే ఉన్నారు. తాజాగా సూపర్ స్టార్ మహేష్‌బాబు ట్విట్టర్‌లో సరికొత్త లుక్స్‌లో ఫొటోలను పంచు కున్నారు. ఈ ఫొటోలు ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.. సూపర్‌స్టార్ అభిమా నులకు అయితే పండగే అయ్యింది.. ఈఫొటోలను ట్రెండ్ చేస్తున్నారు. ఇలాంటి స్టైలిష్ లుక్స్ కేవలం సూపర్ స్టార్‌కు మాత్రమే సాధ్యమని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.



## బాలీవుడ్‌లో బ్యూటీ పాగా!

సౌత్‌స్టార్ బ్యూటీ సమంత రూత్‌ప్రభు.. తాజాగా బాలీవుడ్‌పై ఫోకస్ పట్టినట్టు తెలుస్తోంది.. ఇదిలా ఉండగా ఆమె ప్రస్తుతం తెలుగులోఖుషి సినిమాచేస్తున్న సంగతి విదితమే.. హిందీ, ఇంగ్లీషుసినిమాలు చేస్తూ వస్తోంది. ప్రస్తుతం రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో 'సిటాడెల్' వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.. త్వరలో ఈ వెబ్‌సిరీస్ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ సిరీస్ తర్వాత సమంత పలు పాన్‌ఇండియా రేంజ్ సిరీస్‌ల్లో నటించేందుకు ఆసక్తి చూపినట్టు తెలిసింది. ఇప్పటికే ఒకటి రెండు కమిట్ అయ్యిందనే టాక్ విన్పిస్తోంది.. ఇదిలా ఉండగా బాలీవుడ్‌లో ఆమెతో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు చేసేందుకు మేకర్స్ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం.. తనకు ఉన్న డిమాండ్‌కు తగ్గట్టుగా హీరోయిన్ సమంత భారీగానే పారితోషికం డిమాండ్ చేస్తుందని తెలిసింది.. ప్రస్తుతం ఒక్కో పాన్‌ఇండియా ప్రాజెక్టుకు ఏకంగా రూ.10 కోట్లు డిమాండ్ చేస్తున్నందని అనధికారిక సమాచారంగా ఉంది.. ప్రస్తుతం విజయ్ దేవరకొండతో చేస్తున్న ఖుషి మూవీ విజయం సాధించినట్లయితే ఆమె క్రేజ్, డిమాండ్ మరింత పెరగటం ఖాయం అనే వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి.

# మరో వివాదానికి దారితీసిన వైనం!



తాజాగా మరో సెలబ్రిటీ కపుల్ ఓ పవిత్రస్థలంలో చేసిన పని ఇపుడు తీవ్ర విమర్శలకు దారితీసింది.. గదర్2 మూవీ నటీనటులు అమీషా పటేల్, సన్నీడియోల్ ఇటీవల గురుద్వా ర్‌కు వెళ్లారు.. మూవీ షూటింగ్ లోభాగంగా యూనిట్ అక్కడకు చేరుకున్నారు. ఆ సమయంలో హీరో హీరోయిన్ల మధ్య కౌగిలింతలు, లిప్‌లాక్ సన్నివేశాలు చిత్రీకరించారు.. దీనికి సంబంధించిన వీడియోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గామారాయి.. దీంతో సోషల్ మీడియాలో పలు విమర్శ లు వ్యక్తమవుతున్నాయి. సిక్కులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.. తమ పవిత్ర ప్రదేశంలో ఇలాంటి సీన్లు ఎలా తీస్తారని వారు ఫైర్ అవుతున్నారు. ఈ ఘటనపై గురుద్వారా మేనేజర్ సత్బీర్‌సింగ్ , సెక్రటరీ శివ కన్వర్ సింగ్ సంధుస్పందించారు.. అమీషా పటేల్, సన్నీడియోల్‌పై కొన్ని సన్ని వేశాలు చిత్రీకరిస్తామని యూనిట్ తమను కోరిందని, అయితే మూవీ షూటింగ్ చేసేటపుడు ఎలాంటి దురద్దేశ పూర్వక సన్నివేశాలు తీయటం లేదని వారుచెప్పారని అన్నారు. భైసాఖి పండుగ ప్రాముఖ్యత దృష్ట్యా కొన్ని సన్నివేశాలు తెరకెక్కిస్తామని చెప్పారు అయితే ఇపుడు ఇలాంటి సన్ని వేశాలు తీయటమేంటని ఆయన మండిపడ్డారు. శిరోమణి గురుద్వార్ పర్భంధక్ కమిటీ కార్యదర్శి గురుచరణ్ సింగ్‌గ్రేవాల్ కూడ ఈ విషయంపై స్పందించారు. గురుద్వారలో నమస్కరించే దృశ్యాన్ని చిత్రీకరిస్తామని యూనిట్ చెప్పిందన్నారు. కానీ ఆ తర్వాత రొమాంటిక్ సన్నివేశాలు చిత్రీకరించటం తమకు తెలీదన్నారు. ఇది కరెక్ట్ కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు దర్శకుడు,నటీనటులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# సెల్‌ఫోన్ కథ ఆధారంగా 'మాయా పేటిక'

విరాజ్ అశ్విన్, పాయల్‌రాజ్‌పుత్, సిమ్రత్‌కౌర్, రజత్ రాఘవ్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'మాయాపేటిక' రమేష్ రాపర్తి దర్శకత్వంలో జస్ ఆర్డినరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై మాగుంట శరత్‌చంద్రారెడ్డి, తారక్‌నాథ్ బొమ్మిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈచిత్రాన్ని జూన్30న విడుదల చేస్తున్నారు.. ఈసినిమా రిలీజ్ డేట్‌ను స్టార్‌హీరోయిన్ కీర్తిసురేష్ రివీల్ చేశారు.. ఈసందర్భంగా దర్శకుడు రమేష్ రాపర్తిమాట్లాడారు. మాయా పేటిక సినిమా రిలీజ్ డేట్‌ను



రివీల్ చేసి సపోర్ట్ అందించిన స్టార్‌హీరోయిన్ కీర్తిసురేష్‌గారికి థంక్స్ అన్నారు. ఓ సెల్‌ఫోన్ కథ ఆధారంగా రూపొందిన చిత్రమన్నారు. సాధారణంగా మన సెల్‌ఫోన్‌లో ఏయే ఫీచర్లు ఉన్నాయో ఈసినిమాలోనూ మంచి విజువల్స్, మంచి సాంగ్స్, మంచి కామెడీ ఉన్నాయన్నారు. ఫుల్ ప్యాకేజీలా అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ సినిమా అన్నారు. జూన్ 30న సినిమాను రిలీజ్ చేస్తున్నా మని అన్నారు. ఆడియెన్స్‌కు సినిమా తప్పకుండా నచ్చుతుందన్నారు.. నిర్మాతలు మాగుంట శరత్ చంద్రారెడ్డి, తారకనాధ్ కొమ్మిశెట్టి మాట్లాడుతూ, రొటీన్‌కు భిన్నంగా ఈచిత్రం ఉంటుంద న్నారు. కరోనా సమయంలో థ్యాంక్ యూ బ్రదర్ చిత్రం ద్వారా కొత్త కథను, కొత్తసినిమా ను మీ ముందుకు తీసుకొచ్చామని, అపుడు సినిమాను ఆదరించి ప్రేక్షకులకుఓ ధైర్యానిచ్చారన్నారు. అదే నమ్మకంతో ఇపుడు మాయా పేటికను నిర్మించామన్నారు. ఓ సెల్‌ఫోన్ కథ ఆధారంగా తెరకెక్కించిన చిత్రమన్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన పాటలు, టీజర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. జూన్ 30న ఈచిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేస్తున్నామని తెలిపారు.



# 'ఐక్యూ'కు అనూహ్య స్పందన

సాయిచరణ్,పల్లవి జంటగా నటించిన చిత్రం 'ఐక్యూ'.. జిఎల్‌బి శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. కెఎల్‌పి మూవీస్ పతాకంపై కాయగూరల లక్ష్మీపతి నిర్మించారు.. ఇటీవల విడుదలైన ఈచిత్రం విజయవంతంగా రెండోవారం పూర్తిచేసుకుంది. ఈసందర్భంగా సక్సెస్‌మీట్ నిర్వహించారు. అంతేకాకుండా నటసింహ నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుక కూడ జరిపారు. నిర్మాత మాట్లాడుతూ, సరైన థియేటర్లు దొరుకుతాయో లేదో అన్న డైలామాలో ఉన్నామని, బాలకృష్ణగారు ట్రైలర్‌ను విడుదల చేశాక మా సినిమాకు క్రేజ్ పెరిగిందన్నారు. 99 థియేటర్లు దొరికాయని అన్నారు. సినిమా కథ జనాలకు బాగా కనెక్ట్ అయ్యిందన్నారు.. రెండోవారం కూడ సక్సెస్‌ఫుల్‌గా నడుస్తోందన్నారు..



ఇదంతా బాలయ్యగారి వల్లే సాధ్యమైందన్నారు. త్వరలోనందమూరి ఫ్యామిలీ హీరోలతో ఓ సినిమా చేస్తానని అన్నారు. మా సినిమాకు సహకరించిన బాలయ్యగారికి, ప్రసన్నకుమార్‌గార్లకు కృతజ్ఞతలు అన్నారు.. తమ రెండో సినిమా విశేషాలు త్వరలో తెలియజేస్తానని అన్నారు. కార్యక్రమలో ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, చిన్న సినిమా సక్సెస్ అయితే ఇండస్ట్రీ బాగుంటుందన్నారు. లక్ష్మీపతి లాంటి నిర్మాతలు వస్తారని అన్నారు. ఆయనకు సినిమా అంటే చాలా ఇష్టం అన్నారు. ఈసినిమా సక్సెస్‌తో మరిన్ని సినిమాలు ప్లాన్ చేస్తున్నారని అన్నారు.. బాలయ్యగారు ఈసినిమాకు ఇచ్చిన సపోర్ట్ మరవలేని దని అన్నారు. డిఓపి సురేందర్‌రెడ్డి, అనంతపురం జగన్, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# 'తలకోన' షూటింగ్ కంప్లీట్

అక్షర క్రియేషన్ పతాకంపై , స్వప్న శ్రీధర్‌రెడ్డి సమర్పణలో దేవర శ్రీధర్‌రెడ్డి (చేవెళ్ల) నిర్మాతగా, నగేష్ నారదాసి దర్శకుడిగా, అప్సరరాణి ప్రధానపాత్రలో రూపొందిన సస్పెన్స్‌థ్రిల్లర్ తలకోన.. ఈ చిత్రం ఇటీవలే తలకోనలో షూటింగ్ పూర్తిచేసుకుని, ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉంటూ డబ్బింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దర్శకుడు నగేష్ నారదాసి మాట్లాడారు.. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈ కథాంశం మొత్తం ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండబోతోందని అన్నారు. అయతే ఫారెస్ట్ అనగానే కేవలం ప్రకృతి అందాలే కాదు.. అందులో ఇంకో కోణం కూడ ఉంటుందని తెలిపారు. అదేవిధంగా పాలిటిక్స్‌ను కూడ మిక్స్ చేసి



చూపించటం జరిగిందని అన్నారు. అంతేకాకుండా ప్రకృతికి విరుద్ధంగా వెళితే జరిగే పరిణామాలు కూడ తెలిపే ప్రయత్నాలు చేశామన్నారు. మెయిన్ కథాంశం ఏంటంటే.. తలకోన ఫారెస్ట్‌లోకి హీరోయిన్ కొంతమంది స్నేహితులతో కలిసి వెళ్తుంది.. ఎంత మంది వెళ్లారు ఎంతమంది తిరిగొచ్చారు. అనేది ప్రధానాంశంగా హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాగా రూపందిస్తున్నామని తెలిపారు. అందుకు తగ్గ టీంను, టెక్నికల్ టీంను కూడ సినిమాకు తీసుకోవటం జరిగిందన్నారు. అంతేకాకుండా కంప్లీట్‌గా ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌గా ఈసినిమా రాబోతోందని తెలిపారు. నిర్మాత దేవర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, మొదటిసారి సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టానని అన్నారు. మంచి స్టోరీ కుదిరిందని, షూటింగ్ తలకోనలో అద్భుతంగా జరిగిందన్నారు.. అప్సరరాణి యాక్షన్ సన్నివేశాలు అద్భుతంగా ఉంటాయన్నారు. ఈ సినిమా తప్పక విజయం సాధిస్తుందని అన్నారు.కార్యక్రమంలో అప్సర రాణి మాట్లాడుతూ మంచి స్క్రిప్టుకు నేను ఫ్యాన్‌ని అని అన్నారు. అదే ఇపుడు తలకోన చేయాటానికి కారణమని అన్నారు. ఈచిత్రం మంచి విజయంతోపాటు పేరును తీసుకొస్తుందని ఆశిస్తున్నానని అన్నారు.

# జులై 1 నుంచి అమర్‌నాథ్ యాత్ర

**న్యూఢిల్లీ, జూన్ 9:** అమర్‌నాథ్ యాత్ర షెడ్యూల్ ఖరారైంది. జులై 1 నుంచి ఆగస్టు 31, వరకు 62 రోజుల పాటు అమర్‌నాథ్ యాత్రకు కేంద్రం ఏర్పాటు చేసింది. దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయ పర్వతాల్లో, భూమికి 3,880 మీటర్ల ఎత్తులో అమర్‌నాథ్ ఆలయం ఉంది. అమర్‌నాథ్ గుహలోని శివలింగాన్ని దర్శించుకునేందుకు యేటా లక్షలాది మంది భక్తులు దేశ నలుమూల నుంచి తరలి వెళ్తుంటారు. అనంతనాగ్ జిల్లా పహల్గామ్, గండర్‌బాల్ జిల్లా బల్టాల్ మార్గాల్లో 2023 అమర్‌నాథ్ యాత్ర కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం, సాయంత్రం ప్రార్థనలను ఈ సారి లైవ్ టెలికాస్ట్ చేసి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులు చూసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.



# నేను అమాయకుడిని ఏ తప్పూ చేయలేదు: డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, జూన్ 9:** అగ్రరాజ్యం అమెరికాకు ప్రెసిడెంట్‌గా సేవలందించిన డొనాల్డ్ ట్రంప్‌పై తాజాగా మరో క్రిమినల్ కేసు నమోదైంది. పదవి నుంచి దిగిపోయాక వైట్ హౌస్ ఖాళీ చేస్తూ పలు కీలక డాక్యుమెంట్లను తీసుకెళ్లాడని ట్రంప్‌పై అమెరికా పోలీసులు కేసు నమోదు చేశారు. వాషింగ్టన్‌లో దాడులు చేసేందుకు అనుచరులను ప్రోత్సహించడం సహా ట్రంప్ ఇప్పటికే పలు క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారు. ఈ కేసులకు సంబంధించిన విచారణకు ఆయన కోర్టుకు కూడా హాజరయ్యారు. తనపై మరో కేసు నమోదు చేయడంపై ట్రంప్ గురువారం స్పందించారు. తాను అమాయకుడినని, ఏ తప్పూ చేయలేదని తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. ఓ మాజీ అధ్యక్షుడికి ఈ పరిస్థితి ఎదురవుతుందని తాను కలలో కూడా ఊహించలేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. తప్పుడు కేసులు బనాయించి తనను అధ్యక్ష పదవి రేసులో నుంచి తప్పించాలని కుట్ర పన్నారని ఆయన ఆరోపించారు. ఈ కుట్రలో అవినీతితో నిండిపోయిన బైడెన్ సర్కారు హస్తం ఉందని విమర్శించారు. అయితే 2024లో జరిగే అమెరికా ప్రెసిడెంట్ ఎన్నికలలో పోటీ పడకుండా ఏ శక్తీ తనను అడ్డుకోలేదని ఈ సందర్భంగా ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికాకు ఇదొక చీకటి రోజని ట్రంప్ వ్యాఖ్యానించారు. నిన్న మొన్నటి వరకు ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా కొనసాగుతున్న అమెరికా నేడు వేగంగా పడిపోతోందని, దీనికి బైడెన్ అవినీతి సర్కారే కారణమని మండిపడ్డారు. అయితే మనమంతా కలిసి అమెరికాను పునర్వైభవం తీసుకు రావడ్డని ప్రజలనుద్దేశించి కామెంట్ చేశారు. ప్రెసిడెంట్ పదవి నుంచి దిగిపోయాక వైట్ హౌస్ ఖాళీ చేసే సమయంలో భద్రతపత్రాలను తనతో తీసుకెళ్లారని అధికారులు ఆరోపిస్తున్నారు. కీలక డాక్యుమెంట్లను ఆయన తన ప్రైవేట్ కార్యాలయంలో దాచేసారని అంటున్నారు. ఈ విషయంలో ట్రంప్‌పై క్రిమినల్ కేసు నమోదైంది. 2021లో ట్రంప్ మద్దతు దారులు వాషింగ్టన్‌లో అల్లర్లకు పాల్పడ్డారు. ప్రెసిడెంట్ ఎలక్షన్స్‌లో ఓటమిని తట్టుకోలేక తన అనుచరులను హింసకు ఉసిగొల్పారని ట్రంప్‌పై మరో కేసు దాఖలైంది. గతేడాది పోలీసులు ఆయనను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. ఇది కూడా ఆందోళనలకు దారితీసింది.

# మణిపూర్‌లో మళ్లీ హింస

## కాల్పుల్లో మహిళ సహా ముగ్గురు మృతి, ఇద్దరికి గాయాలు

### ఎమ్మెల్యే ఇంటిపై బాంబు విసిరిన ఆగంతకులు

**ఇంఫాల్, జూన్ 9:** అల్లర్లు, హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లోశుక్రవారం కూడా హింసాత్మక సంఘటనలు చోటుచేసుకున్నాయి.ఒక మహిళతోసహా ముగ్గురు వ్యక్తులు చనిపోయారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఖోకెన్‌గ్రామంలో ఈ కాల్పులసంఘటన చోటుచేసుకుంది. కుకీలు ప్రాబల్యం అధికంగా ఉన్న కాంగ్పోక్పి జిల్లాలోను, మైతీ తె మెజార్టీ ఉన్న ఇంపాల్ తూర్పు జిల్లాల సరిహద్దుల్లో ఈసంఘటన చోటుచేసుకుంది. గుర్తుతెలీని సాయుధ దుండగులు గ్రామంలోకి ప్రవేశించి హాల్‌చేయడంతో స్థానికులు వారిని ఆర్మీసిబ్బందివద్దకు తీసుకెళ్లారు. వెంటనే వారు కాల్పులకు తెగబడటంతో కాల్పుల్ల ముగ్గురుగ్రామస్తులు చనిపోగా మరో ఇద్దరు తీవ్రగాయాలపాలయ్యారు. ఖోకెన్ గ్రామంలో మైతీ మిలిటెంట్లు ఆర్మీ యూనిఫాంలలో వచ్చి ఆర్మీ వాహనాలను వినియోగించి తెల్లవారురఝామునే కుకీజో గ్రామస్తులపై కాల్పులకు తెగబడ్డారని ఐటిఎల్ఎఫ్ ప్రకటించింది. ఆర్మీ గాలింపుచర్యలుచేపడుతున్నదనట్లుగా నమ్మించారని ఐటిఎల్ఎఫ్ ప్రకటించింది. ఆర్మీ యూనిఫాంలు ధరించడం, ఆర్మీ వాహనాలను వినియోగించడంపై ఈ చర్యల్లో ఆర్మీ హస్తం కూడా ఉన్నట్లు అనుమానించాల్సివస్తోందని, ఈ కుట్రదారులను బయటికి తెచ్చి చట్టంముందు నిలపాలని ఐటిఎల్ఎఫ్ కేంద్రాన్ని డిమాండ్‌చేసింది. వేర్పాటు వాదులు, విప్లవగ్రూపులు ఇలాటి చర్యలకు తెగబడుతున్నాయని, మైతీ కులస్తుల ఆధ్వర్యంలోని ప్రభుత్వం 15రోజులపాటు శాంతి పిలుపునిచ్చినా ఆచరణలో వేరుగా ఉందని ఐటిఎల్ఎఫ్ విమర్శించింది. మైతీకులస్తులు రాష్ట్రంలో కుకీజో తెగలను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో ఉంటే ఆత్మరక్షణార్థం చర్యలకు దిగక తప్పదని ఐటిఎల్ఎఫ్ హెచ్చరించింది. ముందురోజు రాత్రికూడా ఇద్దరు బైక్‌పై వచ్చిన ఆగంతకులు ఆధునిక పేలుడు సామగ్రిని ఎమ్మెల్యే సొరైసామ్‌కేబి నివాసంపైకి విసిరారు. అయితే తక్కువ తీవ్రతతో పేలడంతో ఎలాంటి విధ్వంసం జరగలేదు.మణిపూర్ అల్లర్లలో ఇప్పటివరకూ వందమందికిపైగా చనిపోగా 35 వేలమందివరకూ నిరాశ్రయులయ్యారు. కేవలం కుకీలు, మైతీ తెగలమధ్య జరుగుతున్న హింసాకాండ రాష్ట్రాన్ని అతలాకుతలంచేస్తోంది.



# మణిపూర్ బిజెపి ఎమ్మెల్యే ఇంటిపై ఐఇడి బాంబుల దాడి!

**మణిపూర్, జూన్ 9:** మణిపూర్‌లో నౌరియా పఖాంగ్ లక్పా అసెంబ్లీ నియోజక వర్గం బిజెపి ఎమ్మెల్యే కెబి దేవి నివాసంపై బైక్‌పై వచ్చిన గుర్తుతెలియన దుండగులు ఐఇడి బాండులతో దాడిచేశారు. ఈ బాంబుల దాడిలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసులు అంటున్నారు. హింసాత్మకమైన మణిపుర్‌లో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే కెబి దేవి నివాసం మీద బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు ఐఇడి బాంబులతో దాడి చేశారు. ఈ దాడిలో ఎమ్మెల్యే నివాసం గేటు పూర్తిగా ధ్వంసం అయ్యింది. జూన్ 8 గురువారం అర్థరాత్రి బిజెపి ఎమ్మెల్యేని దుండగులు టార్గెట్ చేశారు. ఇంఫాల్ వెస్ట్‌లోని నింగ్థెమ్చా కరోంగ్‌లో బిజెపి ఎమ్మెల్యే కెబి దేవి నివాసం ఉంటున్నారు. నౌరియా పఖాంగ్ లక్పా నియోజక వర్గం నుంచి బిజెపి ఎమ్మెల్యే అయిన కెబి దేశి నివాసంపై గుర్తు తెలియని దుండగులు బాంబు విసిరారని శుక్రవారం మణిపుర్ పోలీసు అధికారులు తెలిపారు. బాంబు విసిరిన తర్వాత బైక్‌పై వచ్చిన దుండగులు ఘటనా స్థలం నుంచి పారిపోయారు. ఈ పేలుడులో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని మణిపుర్ పోలీసులు తెలిపారు. అయితే పేలుడు జరిగినప్పుడు బిజెపి ఎమ్మెల్యే కెబి దేవి ఆమె నివాసంలో ఉన్నారు. ఈ మొత్తం ఘటనకు సంబంధించి సమీపంలో ఏర్పాటు చేసిన సిసిటివిల్లో రికార్డు అయిందని, సిసిటివి ఫుటేజీలు స్వాధీనం చేసుకుని విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. సిసిటివిల్లో ఇద్దరు దుండగులు దేవి ఇంటి మీద బాంబులు విసురుతున్న దృశ్యాలు రికార్డు అయ్యాయని అంటున్నారు.





# ప్రధాని మోడీతో చాట్‌జిపిటి రూపకర్త భేటీ

**న్యూఢిల్లీ, జూన్ 9:** ఓపెన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిఇఒ శామ్ ఆల్ట్‌మాన్ ప్రధాని మోడీతో చర్చలు జరిపారు. చాట్‌జిపిటి రూపకర్త అయిన శామ్ ఆల్ట్‌మాన్ భారత్‌తోపాటు ఈ వారంలో ఇజ్రాయిల్ జోర్డాన్, ఖతార్ , యుఎఇ, దక్షిణకొరియా దేశాల్లో పర్యటించి ఆయా దేశాల అధినేతలతో చర్చలు జరపనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చట్టపరమైన నియంత్రణలపై ప్రధానిమోడీతో కృత్రిమ మేధపరంగా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఆల్ట్‌మాన్‌తో కలిసిన తర్వాత ప్రధాని మోడీ మాట్లాడుతూ సాంకేతికపరంగా కృత్రిమ మేధకు పెరుగుతున్న ప్రాధాన్యతను పరిగణనలోనికి తీసుకోవాల్సిన తరుణం వచ్చిందని, యువతకు ప్రత్యేకించి చాట్‌జిపిటి వంటివాటిపై ఆసక్తి పెరుగుతోందన్నారు. ట్రిపుల్ ఐటి ఢిల్లీ సంస్థలో జరిగిన సదస్సులో ఆల్ట్‌మాన్ మాట్లాడుతూ కృత్రిమమేధకు ఉన్న అవకాశాలను ప్రస్తావిస్తూ భారత్ ఆధిశగా ముందుకు పోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆంక్షలు, పరిమితులపై ఆలోచనచేయాల్సి ఉందని, అయితే తమకంపెనీ ప్రస్తుతం తనకుతానుగానే నియంత్రిత వ్యవస్థతో నడుస్తోందని అన్నారు. జిపిటిపైతాము సుమారు ఎనిమిదినెలలపాటు పని చేసామని, సురక్షితం అన్న తర్వాత మాత్రమే విడుదల చేసామని, అప్పటికే కొన్ని కంపెనీలు, సంస్థలను సంప్రదింపులు జరిపామని, వాటితో కలిసి పనిచేస్తూ ఆంక్షలు, పరిమితులను కూడా నిర్ణయించి పరీక్షలుజరిపినట్లు తెలిపారు. కృత్రిమమేధ పరంగా స్వీయ నియంత్రణ ఎంతో అవసరం అవుతుందని, అన్నారు. ప్రపంచం మొత్తం కంపెనీల చేతుల్లోకి వెళ్లకూడదని అందువల్లనే కొన్ని పరిమితులు, ఆంక్షలతో కూడిన వ్యవస్థలు అమలు అవసరం అవుతుందన్నారు. భారత్‌పరంగా ఆల్ట్‌మాన్ మాట్లాడుతూ స్టార్టప్‌లకు ఆర్థికపరిపుష్టిని చేకూర్చడంపైనే ప్రస్తుతం ఫోకస్‌పెట్టామన్నారు. ఇప్పటికే పనిచేస్తున్న కొన్ని స్టార్టప్‌లతో చర్చలు కూడా జరిపినట్లు ఆల్ట్‌మాన్ చెప్పారు. భారత్‌లో పటిష్టమైన ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ రంగం పనిచేస్తోందని, కృత్రిమమేధను వినియోగంలోకి తెస్తే మరింతగా వృద్ధిలోకి వస్తుందన్నారు. నాస్కామ్ గణాంకాలప్రకారం ఈ ఏడాదిఫిబ్రవరినాటికి భారత్‌లో సుమారు 4.16 మందికి వృత్తిపరంగా ఉపాధి లభించినట్లు తేలింది.

భారత్‌లో కృత్రిమమేధ వృద్ధి 20 నుంచి 25శాతం ఉన్నట్లు ఆల్ట్‌మాన్ చెప్పారు. 2035 నాటికి భారత్ ఆర్థికవ్యవస్థకు కృత్రిమమేధ వల్ల అదనంగా 957 బిలియన్ డాలర్లు అందుతాయన్న అంచనాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే ప్రపంచంలోని ఎక్కువ శాతం దేశాలు కృత్రిమమేధ టెక్నాలజీలను మేలైన సేవలందించేందుకు వినియోగిస్తున్నాయి.

అయితే దీనివల్ల మానవవనరుల్లో కోతపడుతుండటం ఉద్యోగాల్లో కోత పడటం వంటివి జరుగుతున్నాయి.

# ప్రపంచంలో 69.07 కోట్లమందికి వైరస్

## 68.89 లక్షలమంది మృతి

## 66.25 కోట్లకు పెరిగిన వైరస్ రికవరీలు

**జెనీవా, జూన్ 9:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు స్వల్పంగా పెరుగుతూ వస్తున్నాయి. వ్యాక్సినేషన్‌తో సాధ్యమైనంతగా కట్టడిచేసినా కొత్తకేసులు పుట్టుకు వస్తున్నాయి. అయితే కొత్తకేసులకంటే రికవరీలు ఎక్కువ నమోదవుతుండటం కొంత ఉపశమనం కలిగించే అంశం. ప్రపంచ వ్యాప్తంగా 69.07 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.89 లక్షలమంది చనిపోయారు. మరో 35,650 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఇక రికవరీలపరంగాచూస్తే 66.25 కోట్లమందివరకూ కోలుకున్నట్లు తేలింది. మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాదుతున్నారు. మొత్తం బాధితులు 69 కోట్లమందివరకూ ఉంటే రికవరీలే 66.25 కోట్లవరకూ ఉన్నాయి. అంటేవైరస్ రానురాను దూరం అవుతున్నట్లు ప్రస్తుతపరిస్థితి స్పష్టంచేస్తోంది. యూరోప్ దేశాల్లో 24.95 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20,.63 లక్షలమందిచనిపోయారు. మరో 5652 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.34 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.68కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.35 లక్షలమంది చనిపోయారు. మరో 6005 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకుపైగా నమోదు కాగా మరో 24.09 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో 21.77 కోట్లకుపైగా బాధితులుంటే 15.47 లక్షలమంది చనిపోయారు. మరో 15,239 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లకుపైగా బాధితులు ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,107మంది పరిస్థితి విష మించింది. రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.30 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,781 మంది చని పోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,80,110 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థకు ఆదేశాలు నివేదిక లిచ్చినట్లు సమాచారం.

# భారత్‌లో ప్రపంచ సుందరి పోటీలు!

**న్యూఢిల్లీ,జూన్ 9:** ప్రపంచ సుందరి పోటీలకు భారత్‌మరోసారి ఆతిథ్యం ఇస్తోంది. ఈ ఏడాది నవంబరులో జరిగే తుదిపోటీలు భారత్‌లో జరుగుతాయి. దీనితో సుమారు మూడు దశాబ్దాల తర్వాత మిస్ వరల్డ్‌పోటీలకు భారత్ ఆతిథ్యం ఇస్తున్నట్లయింది. మొదటిసారి 1996లో ఈ అంతర్జాతీయ పోటీలు భారత్ వేదికగా జరిగాయి. 71వ ప్రపంచసుందరి 2023 ఫైనల్‌పోటీలు నవంబరులో జరగనున్నాయి. తుది తేదీలు మాత్రం ఇంకా ఖరారుకాలేదు. ఈపోటీల నిర్వాహకులే స్వయంగా ప్రకటించారు. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సిఇఒ జులియా మోర్లే మాట్లాడుతూ మిస్‌వరల్డ్‌పోటీలు భారత్ వేదికగా జరుగుతాయనిప్రకటించడానికి ఎంతో సంతోషంగా ఉందని, 130 దేశాల జాతీయ ఛాంపియన్లు అద్భుతమైన భారత దేశంలో నెలరోజులపాటు విడిదిచేస్తారని పలుప్రతిభా ప్రదర్శనలు, క్రీడాసవాళ్లు, సేవా కార్యక్రమాలతో ఈపోటీలు కొనసాగుతాయని ,మార్పునకు రాయబారులుగా నిలిచే పోటీదారుల ప్రత్యేకతలను ప్రదర్శించడమే వీటి ఉద్దేశ్యమని ఆమె వివరించారు. ప్రచారంకోసం భారత్‌కు వచ్చిన ప్రపంచ సుందరి విజేత కరోలినా బియెలావ్‌స్కా(పోలెండ్) మాట్లాడుతూ గొప్ప ఆతిథ్యానికి విలువలకు ప్రతిరూపమైన ఈ అందమైన దేశంలో నాకిరీటాన్ని తదుపరి విజేతకు అలంకరించేందుకు ఎంతో ఆసక్తితో ఉన్నానని, నేను ఇక్కడకు రావడం ఇది రెండోసారి అని నా సొంత ఇంటికి వచ్చిన భావన కలుగుతున్నదని చెప్పింది. మీరు విలువలకోసం నిలబడతారని, భిన్నిత్వంలో ఏకత్వం, కుటుంబసంబంధాలు, గౌరవం ప్రేమ దయ వంటి మీ ప్రధాన విలువలను మేం ప్రపంచానికి చూపించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ చూసేందుకు ఎన్నో ఉన్నాయని, నెలమొత్తంప్రపంచాన్ని ఇక్కడికి తీసుకురావడం భారత్ అందించే ప్రతి అంశాన్ని చూపించాలనేది మా ఆలోచని అని ఆమె వెల్లడించింది. ఈపోటీల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న మిస్ ఇండియా వరల్డ్ సినీశెట్టికూడా మాట్లాడింది. భారత్ అంటే ఏమిటో మన వైవిధ వాతావరణ ంఏమిటోచూపించేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నా సోదరీమణులందరినీ భారత్‌కు స్వాగతించి వారిని కలిసేందుకు ఎంతో ఆతృతగా చూస్తున్నట్లు చెప్పింది. ఇప్పటివరకూ భారత్‌నుంచి ప్రపంచ సుందరిగా ఆరుగురు ఎంపికయ్యారు. మొదటిసారి రీటాపరియా 1966లో ఎంపిక కాగా 1994లో ఐశ్వర్యారాయ్, 1997లో డయానా హెడెన్, న1999లో యుక్తాముః, 2000వ సంవత్సరంలోప్రియాంక చోప్రా, 2017లో మానుషి చిల్లర్‌లు ప్రపంచ సుందరి కిరీటం దక్కించుకున్నారు.



# ఏక్‌నాథ్ షిండేను ట్రాప్ చేయాలన్నది మీరేగా! అమృతా ఫడ్నవీస్‌కు బుకీ మెసేజ్

**ముంబయి, జూన్ 9:** మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సతీమణి అమృతను డబ్బుకోసం బ్లాక్‌మెయిల్ చేసిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడైన క్రికెట్ బుకీ అనిల్ జైసింఘానీని అమృతా ఫడ్నవీస్ సాయంతోనే పట్టుకున్నట్లు పోలీసులు తమ చార్జిషీట్‌లో వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే అంతకుముందు అనిల్ ఆమెను బ్లాక్‌మెయిల్ చేస్తూ పంపించిన మెసేజ్‌లను కూడా పోలీసులు చార్జిషీట్‌లో ప్రస్తావించారు.‘‘ ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ కూటమిని కూల్చింది మీరేనంటూ ఆ బుకీ అమృతకు మెసేజ్ చేసి బెదిరించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అమృతా ఫడ్నవీస్‌ను బెదిరించి బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు డిమాండ్ చేసిన కేసులో అనిల్ జైసింఘానీ, ఆయన కుమార్తె అనిక్షపై పోలీసులు ఈ యేడాది మార్చిలో అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి ముంబయి పోలీసులు ఇటీవల 793 పేజీల చార్జిషీట్‌ను దాఖలు చేశారు. ఇందులో ఫిబ్రవరి 20న అనిల్‌పై కేసు నమోదు చేయడానికి ఒకరోజు ముందు అతడు అమృతకు పంపిన మెసేజ్‌లను కూడా జత చేశారు.మహావికాస్ అఘాడీ కూటమి ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఏక్‌నాథ్ షిండే, అనిల్‌పరాబ్‌ను ట్రాప్ చేయాలని గత శివరాత్రి రోజున మీరు మీ వాళ్లకు చెప్పారు. అందుకు సంబంధించిన అన్ని రికార్డులు, ఆధారాలు నా వద్ద ఉన్నాయి. నేను పంపిన వీడియోలన్నీ నిజమైనవే. అవన్నీ తప్పుడు వీడియోలైతే అని మీరు అనొచ్చు. కానీ మీరో విషయాన్ని గుర్తుంచుకోవాలి. కెమెరాలు ఎప్పుడూ అబద్ధాలు చెప్పవు. నేను నార్కో పరీక్షలకైనా సిద్ధమే. మరి మీరు? అని అనిల్ జైసింఘానీ అమృతకు సందేశం పంపినట్లు పోలీసులు ఆ చార్జిషీట్‌లో పేర్కొన్నారు. దీనికి అమృత బదులిస్తూ ఏంటి డబ్బు? మీకు తెలియని వ్యక్తితో ఎందుకు ఇవన్నీ చేస్తున్నారు? అని బుకీని అడినట్లు తెలిపారు. కాగా ఈ కేసులో ప్రధాన నిందితుడైన అనిల్ జైసింఘానీని పట్టుకునేందుకు అమృతా ఫడ్నవీస్ సాయం తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనిల్‌పై కేసు నమోదు చేసిన తర్వాత అమృత అతడితో నిరంతరం టచ్‌లో ఉన్నారని, దీంతో అతడి లొకేషన్ పట్టుకోగలిగామని పోలీసులు చార్జిషీట్‌లో పేర్కొన్నారు. తమ సూచనల మేరకే అమృత అతడికి మెసేజ్‌లు పంపినట్లు తెలిపారు. తానొక డిజైనరంటూ అమృతా ఫడ్నవీస్‌లో పరిచయం చేసుకున్న అనిక్ష తరచూ ఆమె ఇంటికి వెళ్లేది. అలా ఓ సారి తన తండ్రి గురించి అమృతకు చెప్పింది. బుకీస్ గురించి తన తండ్రి పోలీసులకు సమాచారం ఇస్తాడని, దాంతో ఎలా డబ్బు సంపాదించవచ్చో చెప్పింది. దీంతో అమృత ఆమెను దూరం పెట్టింది. ఆ తర్వాత నుంచి అనిక్ష అమృతను బెదిరించడం మొదలుపెట్టింది. తన తండ్రిని కేసుల నుంచి బయటపడేందుకు సాయం చేయాలని, లేదంటే పరువు తీస్తానని బెదిరించింది. అమృతకు డబ్బు ఉన్న బ్యాగును ఇస్తున్నట్లు నకిలీ ఆడియో, వీడియో సృష్టించి గుర్తుతెలియని ఫోన్ నంబర్ల ద్వారా బ్లాక్‌మెయిల్ చేసింది. దీంతో అమృత పోలీసులను ఆశ్రయించారు.



# కఖోవ్కా డ్యాంను సందర్శించిన జెలెన్‌స్కీ

**కీవ్, జూన్9:** ఉక్రెయిన్‌లో జరిగిన నోవా కఖోవ్కా డ్యాం ప్రమాదం వల్ల ఇప్పటి వరకు అయిదుగురు మరణించారని రష్యా నియమించిన నోవా కఖోవ్కా మేయర్ లెంటీవ్ తెలిపారు. గల్లంతయిన మరో ఇద్దరి ఆచూకీని కనుగొన్నట్లు వెల్లడించారు. మరోవైపు ఉక్రెయిన్ అధీనంలో ఉన్న డ్యాం పశ్చిమ భాగాన్ని ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సందర్శించారు. అక్కడి ప్రజలకు అందుతున్న సహాయాన్ని పరిశీలించానని, ఈ ప్రమాదం వల్ల పర్యావరణానికి జరిగిన నష్టాన్ని అంచనావేశానని ఆయన పేర్కొన్నారు. బాధితులకు నష్టపరిహారం అందించే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. డ్యాం చుట్టు పక్కల ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచి ఉందని 600 చదరపు కిలోమీటర్ల ప్రాంతం పూర్తిగా మునిగిపోయిందని స్థానిక అధికారి ఒకరు తెలిపారు. ఈ విపత్తు వల్ల సుమారు 60 వేల మంది తమ నివాసాల నుంచి తరలిపోయారన్నారు. ఈ ఘటనపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ స్పందించారు. ఇది ఘోరమైన దాడి అని ట్వీట్ చేశారు. తక్షణమే ఉక్రెయిన్ ప్రజలకు 5 లక్షల నీటిశుద్ధి మాత్రలు, యంత్రాలు, కిట్లను ంపపిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ఉక్రెయిన్ సైన్యమే కఖోవ్కా డ్యాంపై దాడికి పాల్పడిందని రష్యా మిత్రదేశం బెలారస్ ఆరోపించింది. ఆనకట్ట తెగిపోయినందున నీట ముగిని నగరంపై రష్యా బలగాలు దాడులకు తెగబబడ్డాయని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. దీంతో సహాయ కార్యక్రమాలను కొన్ని గంటలపాటు నిలిపివేయాల్సి వచ్చిందని అధ్యక్షుడు జెలెన్‌స్కీ వచ్చి వెళ్లాక ఈ దాడులు జరిగాయని వివరించారు. దాడుల కారణంగా ఎనిమిది మంది గాయపడినట్లు తెలిపారు. పోలండ్ తీసుకొచ్చిన వివాదాస్పద చట్టానికి సంబంధించి ఐరోపా సమాఖ్య చట్టపరమైన చర్యలను ప్రారంభించింది. రష్యా ప్రభావాన్ని ఎదుర్కొనేందుకే ఈ చట్టం అంటూ పోలండ్‌లోని జాతీయవాద ప్రభుత్వం చెబుతుండగా విపక్షాలను పీడించేందుకు ఉద్దేశించిందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై స్పందించిన ఈయు కొత్త చట్టం ప్రజాస్వామ్య ప్రక్రియలో అనవసర జోక్యాలకు ఆస్కారం ఇస్తుంది. ప్రజాస్వామ్య సూత్రాలను, సమర్థమైన న్యాయ రక్షణ హక్కులను ఉల్లంఘిస్తుంది అని విమర్శించింది. ఈ మేరకు పోలండ్‌కు ఆ తర్వాత ఇయు నిబంధనల ప్రకారం వ్యవహరించినట్లు తేలితే భారీ జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయి. క్రిమియా స్వాధీన ప్రక్రియపై తమపై ఉక్రెయిన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేయాలని అంతర్జాతీయ న్యాయస్థానానికి రష్యా సూచించింది. ఆ ఆరోపణలకు ఎలాంటి చట్టబద్ధత లేదని, కనీసం ఆరోపణలకు బలం చేకూర్చే ఆధారాలు వారి వద్ద లేవని నెదర్లాండ్స్‌లో రష్యా రాయబారి ఐసిజెకు వెల్లడించారు. మరోవైపు ఐసిజెలో విచారణ ప్రారంభం కాగానే రష్యా తన దుష్ప్రచారాన్ని ప్రారంభించిందని ఉక్రెయిన్ ప్రతినిధులు వాదించారు. ఈ కేసులో వాదనలు మరో వారంలో ముగియనుండగా తీర్పు వెలువడడానికి మరికొన్ని నెలలు పట్టనుంది.



# బాలేశ్వర్‌లో మృతదేహాలను పెట్టిన స్కూల్ కూల్చివేత

**బాలేశ్వర్, జూన్ 9:** ఒడిశాలో మూడు రైళ్లు ఢీకొని వందల మంది ప్రాణాలు కోల్పోయిన ఘోర ప్రమాదం బాలేశ్వర్ ప్రజలకు ఇంకా కళ్లముందే కదలాడుతోంది. ఆ ప్రమాదానికి సంబంధించిన వార్తలు వింటేనే వారు ఆందోళనకు గురవుతున్నారు. ఇక ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి మృతదేహాలను బహానగా ప్రభుత్వ పాఠశాలలో భద్రపర్చారు. దీంతో ఇప్పుడు ఆ స్కూల్‌కు వెళ్లేందుకు విద్యార్థులు భయపడుతున్నారు. ఈ క్రమంలోనే అధికారులు ఆ పాఠశాల భవనాన్ని తాజాగా కూల్చేశారు. జూన్ 2న బాలేశ్వర్‌లోని బహానగా రైల్వే స్టేషన్ సమీపంలో మూడు రైళ్లు ఢీకొన్న ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదం గురించి తెలియగానే బహానగా వాసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రయాణికులను కాపాడేందుకు ప్రయ త్నించారు. ఈ ఘటనలో 288 మంది దుర్మరణం చెందగా, ఈ మృతదేహాలను తొలుత బహానగా హైస్కూల్‌కు తరలించారు. ఈ పాఠశాలను తాత్కాలిక శవాగారంగా మార్చారు. అనంతరం మృతదేహాలను ఇక్కడి నుంచి భువనేశ్వర్ ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత స్కూల్‌ను శుభ్రం చేశారు. అయితే అనేక మృతదేహాలను ఒకే చోట చూసిన స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో ఆ ప్రదేశానికి వచ్చేందుకు జంకుతున్నారు. ఈ స్కూల్‌ను జూన్ 16న తిరిగి తెరవనున్నారు. అయితే పాఠశాలకు వచ్చేందుకు విద్యార్థులు ధైర్యం చేయట్లేదని, వారి తల్లిదండ్రులు చిన్నారులను పంపించేందుకు నిరాకరిస్తున్నారని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రమీలా స్వేన్ తెలిపారు. మరోవైపు 65 యేళ్ల క్రితం నిర్మించిన ఈ పాఠశాల భవనం కూడా దెబ్బతిందని ఆమె అన్నారు. దీంతో ఈ స్కూల్ భవనాన్ని కూల్చాలని పాఠశాల యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ నేపథ్యంలోనే బాలాసోర్ జిల్లా కలెక్టర్ దత్తాత్రేయ శిందే గురువారం స్కూల్‌కు వెళ్లి పరిశీలించారు. అనంతరం కూల్చివేతకు అనుమతులు మంజూరు చేశారు. దీంతో ఈ భవనాన్ని శుక్రవారం కూల్చివేశారు. ఈ ప్రదేశంలోనే మరో కొత్త భవనాన్ని నిర్మిస్తామని, అప్పుడు విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా వస్తారని స్కూల్ యాజమాన్యం తెలిపింది.



# రాహుల్ గాంధీని టార్గెట్ చేసిన స్మృతి ఇరానీ

**న్యూఢిల్లీ, జూన్ 9:** ఇటీవల కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ యుఎస్ పర్యటనలో భాగంగా నిర్వహించిన మొహబ్బత్ కీ దుకాన్ కార్యక్రమంలో ప్రస్తుత ముస్లింల పరిస్థితి 80వ దశ కంలో దళి తులను పోలి ఉందని చేసిన వ్యాఖ్యలతో మొదలు, అదేపనిగా బిజెపి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ పర్యటనను కొనసాగిస్తున్నారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ ‘‘నీ ప్రేమంతా రాజకీయాలు చేయడం మీదే ఉంది తప్ప దేశం మీద కొంచెమైనా లేదు..ఇదేం ప్రేమ’ అంటూ ఎద్దేవా చేశారు కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ. ఆమె మాట్లాడుతూ, ప్రేమతత్త్వం గురించి మాట్లాడేటప్పుడు అందులో సిక్కుల హత్యల గురించి మాట్లాడారా? ప్రేమ గురించి మాట్లాడేటప్పుడు మీ హయాంలో జరిగిన రాజస్థాన్ మహిళల కిడ్నాపుల గురించి మాట్లాడారా? హిందువుల జీవన విధానం అస్తవ్యస్తం చేయడం కూడా మీ ప్రేమలో భాగమేనా? దాని గురించి మాట్లాడరేం? భారత దేశం ఎదుగుదలను సహించలేని వారితో చేతులు కలపడం, మన ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా బయటవారి మద్దతు కోరడం ఇవన్నీ మీ ప్రేమలో భాగమేనా?

నీ దేశంపై కాకుండా కేవలం నీ రాజకీయ ప్రయోజనాల కోసం ఒలకబోసే ప్రేమ..ఇదేమీ ప్రేమ? అంటూ ప్రశ్నించారు. పది రోజుల యుఎస్ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బిజెపి, ఆర్ఎస్ఎస్‌లను టార్గెట్ చేస్తూ అనేక ప్రశ్నలు లేవనెత్తారు.



# అక్రమ బొగ్గు గని కూలి ముగ్గురి మృతి

## శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులు

**రాంచీ, జూన్9:** ఝార్ఖండ్‌లోని ధన్‌బాద్‌లో అక్రమంగా నిర్వహిస్తున్న బొగ్గుగనిలో ప్రమాదం చోటుచేసుకుంది. బొగ్గు గనిలో అక్రమంగా తవ్వకాలు కొనసాగుతుండగా ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ఘటనలో కనీసం ముగ్గురు మృతిచెందగా అనేక మంది శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని అదికారులు వెల్లడించారు. భారత్ కోకింగ్‌కోల్ లిమిటెడ్‌లోని భౌరా కాలరీ ప్రాంతంలో చోటుచేసుకోగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై సింద్రీ డిఎస్పీ అభిషేక్ కుమా మాట్లాడుతూ సహాయక చర్యలు పూర్తయిన తర్వాతే ఎంతమంది మృతిచెందారు? గాయపడిన వారెందరు అనే వివరాలను చెప్పగలమన్నారు. గనిలోకి అక్రమంగా మైనింగ్ చేపడుతున్నప్పుడు స్థానిక గ్రామస్తులు అనేక మంది పనుల్లో ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ప్రమాదం అనంతరం స్థానికుల సహాయంతో ముగ్గురిని శిథిలాల నుంచి బయటకు తీసుకొచ్చామని, ఆ తర్వాత వారిని ఆసుపత్రికి తరలించగా వారు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించినట్లు తెలిపారు. భౌరా పోలీసులు ఆధ్వర్యంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.



# ముగిసిన టీమిండియా తొలి ఇన్నింగ్స్



## 296 పరుగులకు ఆలౌట్

**లండన్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్ పోరాటం ముగిసింది. ఐదు వికెట్ల నష్టానికి 151 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో మూడోరోజు ఆటను కొనసాగించిన టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 296 పరుగులకే కుప్పకూలింది. అజింక్యా రహానె 129 బంతుల్లో 11 ఫోర్లు సిక్స్‌తో 89 పరుగులుచేసాడు. శార్దూల్ ఠాకూర్ 109 బంతుల్లో ఆరుఫోర్లతో 51పరుగులుచేసిఅర్ధసెంచరీలతో జట్టును ఆదుకోగా రవీంద్రజడేజా 51 బంతుల్లో ఏడుఫోర్లు, సిక్స్‌తో 48 విలువైన పరుగులుచేసాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో ప్యాట్‌కమిన్స్ మూడు వికెట్లు తీయగా మిచెల్‌స్టార్క్, స్కాట్ బోలాండ్, కామెరూన్‌గ్రీన్ రెండేసి వికెట్లుతీసాడు. నాథన్ లయన్ ఒక వికెట్‌తీసాడు. మూడో రోజు ఆట రెండో బంతికే ఓవర్‌నైట్ బ్యాటర్‌కెఎస్‌భరత్ ఐదు పరుగుకే ఔట్ అయ్యాడు. బోలాండ్ వేసిన బంతికి భరత్‌క్రీజులో నిలబడలేక క్లీన్‌బౌల్డ్ అయ్యాడు.

అనంతరం క్రీజులోకి వచ్చిన శార్దూల్‌ఠాకూర్‌తోకలిసి అజింక్యా రహానె ఇన్నింగ్స్ ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో ఆతను 92 బంతుల్లో అర్ధసెంచరీపూర్తిచేసు కున్నాడు. రో ఎండ్‌లో శార్దూల్‌ఠాకూర్ కూడా అద్భుతంగా బ్యాటింగ్ చేయడంతో టీమిండియా 260/6 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కువెళ్లింది. రెండో సెషన్‌ప్రారంభంలోనే రహానెను కామెరూన్‌గ్రీన్ స్టన్నింగ్ క్యాచ్‌సాయంతో కమిన్స్ పెవిలియన్‌కు చేర్చాడు. దాంతో ఏడో వికెట్‌కు నమోదయిన 109 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత క్రీజులోకి వచ్చిన ఉమేస్ యాదవ్‌ను ఐదు పరుగులతోనే కమిన్స్ బౌల్డ్‌చేయగా మహ్మద్ షమీ సాయంతో శార్దూల్‌ఠాకూర్ 108 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తిచేసుకున్నాడు.



## టీమిండియా ఆపద్బాంధవుడు రహానె

**లండన్:** టీమిండియా స్టార్ అజింక్యా రహానె టెస్టు పునరాగమనం ఘనంగా చాటాడు. సుమారు 512 రోజుల తర్వాత నేరుగా డబ్ల్యుటిసి ఫైనల్‌ద్వారా టెస్టు ఆడుతున్న రహానె అద్భుత ఇన్నింగ్స్‌తో మెరిసాడు. ఆస్ట్రేలియాతో డబ్ల్యుటిసి ఫైనల్‌లో టీమిండియా కష్టకాలం ఎదుర్కొంటున్న సమయంలో రహానె ఆపద్బాందవుడి పాత్రపోషిస్తూ సూపర్‌ఫిఫ్టీతో మెరిసాడు. ఆసీస్ పేసర్ల ధాటికి బ్యాటింగ్‌చేయడానికి ప్రతికూలంగా ఉన్న పరిస్థితుల్లో రహానె 92 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్‌సాధించాడు. రహానె టెస్టు కెరీర్‌లో ఇది 26వ అర్ధశతకం. ఈక్రమంలోనే అజింక్యా రహానె టీమిండియా తరపున డబ్ల్యుటిసి ఫైనల్‌లో అర్ధసెంచరీ నమోదుచేసిన తొలి ఆటగాడిగానిలిచాడు. 2021లో టీమిండియా కివీస్‌తో తొలి డబ్ల్యుటిసి ఫైనల్ ఆడినప్పటికీ ఆ మ్యాచ్‌లో ఒక్కభారత్ బ్యాటర్‌కూడా అర్ధసెంచరీ అందుకోలేకపోయాడు. అప్పటి మ్యాచ్‌లోనూ రహానె 49 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలవడం విశేషం. తాజాగా ఆసీస్‌తో జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్‌లోనూ టీమిండియా బ్యాటింగ్ లైనప్ కుదేలయినా రహానె ఒక్కడే ఒంటరిపోరాటంచేస్తూ టీమిండియాకు రక్షణగా నిలిచాడు. ఐపిఎల్‌లో సిఎస్కేతరపున మంచి ప్రదర్శనతో ఆకట్టుకున్న రహానె అదే ఫామ్‌ను ఇక్కడా కంటిన్యూచేస్తున్నాడు. టి20ల్లో తన వేగవంతమైన ఆటతో అలరించిన రహానె టెస్టులకు వచ్చేసరికి తనలోని టెస్టు స్పెషలిస్టును బైటికి తీసాడు. అలాగే టెస్ట్ మ్యాచ్‌ల్లో ఐదువేల పరుగులుతీసిన క్రికెటర్‌గా అజింక్యా రికార్డుసాధించాడు. తన కెరీర్‌లో 83వ టెస్టు ఆడుతున్న రహానె 49.70 సగటుతో 5020 పరుగులుచేసాడు. ఈ ఘనతసాధించిన 13వ భారత క్రికెటర్ అజింక్య రహానె.టెస్టుల్లో 12 సెంచరీలు చేయగా సెంచరీచేసిన ఏ టెస్టులోనూ భారత్ ఓడిపోలేదని తెలుస్తోంది.

## ఫ్రెంచ్ ఓపెన్‌లో ఫైనల్‌కు ముకోవా



పారిస్: చెక్‌రిపబ్లిక్‌కు చెందిన అన్‌సీడెడ్ క్రీడాకారిణి కరోలినా ముకోవా ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో ఫైనల్‌లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్ తొలతి సెమీఫైనల్‌లో ప్రపంచ 43వ ర్యాంకర్ ముకోవా 7-6(7-5),6-7(5/7),7-5 స్కోరుతో ప్రపంచ రెండో ర్యాంకర్ రెండో సీడ్ బెలారస్ క్రీడాకారిని సబలెంకాపై సంచలన విజయం సాధించింది. తన కెరీర్‌లో 17వ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆడుతునన 26 ఏళ్ల ముకోవా తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఫైనల్ బెర్త్‌ను ఖరారుచేసుకుంది. సబలెంకాతో మూడు గంటల 13 నిమిషాలపాటు సెమీఫైనల్ పోరులో నిర్ణాయక మూడోసెట్‌లో ముకోవా 2-5 స్కోరువద్ద తన సీరిస్‌లో 30-40 పాయింట్లవద్ద ఓటమి ముంగిట నిలతిచింది. ఈ కీలక తరుణంలో ముకోవా ఫోర్‌హ్యాండ్ విన్నర్‌తో 40-40తో సమం చేసింది. అనంతరం సబలెంకా రెండు అనవసర తప్పిదాలుచేయడంతోముకోవా తన సర్వీస్‌ను నిలబెట్టుకుంది. అనంతరం సబలెంకా తన సర్వీస్‌ను బ్రేక్‌చేసింది. ముకోవా తన సర్వీస్‌ను కాపాడుకు 5-5 స్కోరుతో సమంచేసింది. 11వ గేమ్‌లో సబలెంకా సర్వీస్‌ను మళ్లీబ్రేక్‌చేసిన ముకోవా 12వ గేమ్‌లో తన సర్వీస్‌ను నిలబెట్టుకుని సెట్‌తోపాటు చిరస్మరణీయ విజయం దక్కించుకుంది. రెండో సెమీఫైనల్‌లో డిఫెండింగ్ చాంపియన్ టాప్‌సీడ్ ఇగా స్వియాటెక్‌తో, 14వ సీడ్‌బీత్రిజ్ హదాద్‌మయా బ్రెజిల్‌క్రీడాకాటిణిపై గెలిచి మూడోసారి ఫైనల్‌లోకి ప్రవేశించింది. 2020, 2022లలో విజేతగా నిలిచిన స్వియాటెక్ శనివారం జరిగే ఫైనల్‌లోముకోవాతో తలపడుతుంది.




## ఇంటివాడైన యువపేసర్ ప్రసిద్‌కృష్ణ

**బెంగళూరు:** టీమిండియా యువపేసర్ ప్రసిద్‌కృష్ణ ఇంటివాడయ్యాడు. ఇరుకుటుంబాల సభ్యులు, పరిమితఅతిథుల మధ్య దక్షిణాది సాంప్రదాయం ప్రకారం వివాహంచేసుకున్నాడు. తన స్నేహితురాలు రచనాకృష్ణను ప్రసిద్ వివాహంచేసుకున్నాడు. ఇటీవలే హల్దీ వేడుకను ఈ జంట ఘనంగా జరుపుకుంది. ప్రసిద్ భార్య పేరు రచనాకృష్ణ. ఈమె సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్‌మేనేజర్‌గా అమెరికాలోపనిచేస్తున్నట్లు సమాచారం. ఈ వివాహ వేడుకకు పలువురు భారత క్రికెటర్లు హాజరయ్యారు. జస్ప్రీత్‌బుమ్రా, శ్రేయస్ అయ్యర్, మయాంక్ అగర్వాల్, కృష్ణప్పగౌతమ్‌సహా పలువురు ఆటగాళ్లు ప్రసిద్‌పెళ్లికి హాజరయ్యారు. కర్ణాటకకు చెందిన 27 ఏళ్ల ప్రసిద్‌కృష్ణ. 2021లో టీమిండియా తరపున వన్డేల్లో అరంగేట్రంచేసాడు. ఇప్పటివరకూ 14 మ్యాచ్‌లు ఆడి 5.32 సగటుతో 25 వికెట్లు తీసాడు. దేశవాళీ సీజన్లఓ అద్భుత ప్రదర్శన చూపించిన ఈపేసర్ ఐపిఎల్‌లోనూ రాణించాడు. 2018లో కోల్‌కత్తానైట్‌రైడర్స్ తరపున లీగ్‌లోకి అడుగుపెట్టాడు. ముంబయి ఇండియన్స్‌తోజరిగిన ఆ మ్యాచ్‌లో నాలుగుఓవర్లువేసి వికెట్‌లు ఏమీ తీయకుండా 39 పరుగులు ఇచ్చాడు. ఐపిఎల్‌లోప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఐపిఎల్ 2023 సీజన్‌కు గాయం కారణంగా దూరం అయ్యాడు. ఐపిఎల్‌లోమొత్తంగా 51 మ్యాచ్‌లాడిన ప్రసిద్ 49 వికెట్లు తీసాడు.

## ఐసిసి టోర్నీల్లో భారత్‌కు లోపించిన ధైర్యం: హార్బజన్‌సింగ్

**లండన్:** టీమిండియాలో ఐసిసి టోర్నీలను సాధించే ధైర్యం లోపించిందని టర్బోనేటర్ హార్భజన్‌సింగ్ అన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్స్‌కు నలుగురుపేసర్లతో బరిలోకి దిగడం కొంచెం ఎక్కువచేసినట్లయిందన్నాడు. నైపుణ్యం లేకపోవడం అనేప్రశ్నేలేదు. ఎన్నికీలక మ్యాచ్‌లు ఆడితే అంతగా మెరుగవుతారు. ఈ పెద్దమ్యాచ్‌ల్లో మరింత స్వేచ్ఛగా ఆడాలని భావిస్తున్నా. భారత్‌జట్టు ఒత్తిడికి గురైందని, పలితం కోసం ఆలోచించకుండా మన ఆటగాళ్లు స్వేచ్ఛగా ఆడాలని సూచించాడు. ప్రస్తుతం హార్భజన్ డబ్ల్యుటిసి ఫైనల్స్‌లో వాఖ్యాతగా ఉన్నాడు. 2013 తర్వాత ఐసిసిట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌ల్లో విజయం అందుకోలేకపోతున్న భారత్ ఈమ్యాచ్‌లో మొదటినుంచే రక్షణలో పడింది. అత్యంత నాణ్యమైన పేసర్లధాటికి భారత్ టాపార్డర్ కుప్పకూలడంతో మ్యాచ్‌పై ఆసీస్‌కు బలమైన పట్టు లభించింది. ఆస్ట్రేలియాకు 469 పరుగులభారీ స్కోరు ఇచ్చిన భారత్ అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో రెండోరోజు ఆట చివరికి 151/5తోనే నిలిచింది. టాపార్డర్ వైఫల్యంతో ఒకదశలో పీకల్లోతు కష్టాల్లోపట్ట జట్టును జడేజా రహానె,శార్దూల్ ఠాకూర్‌లు ఆదుకున్నారు.

## లబుషేన్ మత్తు వదిలించిన సిరాజ్



**లండన్:** టీమిండియా, ఆస్ట్రేలియా జట్లమధ్య జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్‌లో లబుషేన్‌కు నిద్రమత్తు వదిలించాడు మన పేసర్ మహ్మద్‌సిరాజ్. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్‌కు 173 పరుగులు ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లోనే ఫీల్డింగ్‌చేసి అలిసిపోయిన లబుషేన్ డ్రెస్సింగ్‌రూమ్‌లో కునుకు తీసాడు. కూర్చున్న కుర్చీలోనే రిలాక్స్ అయ్యాడు. కళ్లుమూసుకు పోతుండటంతో చిన్నకునుకు తీసాడు. కానీ సిరాజ్ లబుషేన్ మత్తును వదిలించాడు. మైదానంలో సిరాజ్ డేవిడ్ వార్నర్‌ను ఔట్‌చేసాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్ సిరాజ్ వేసాడు. ఆ ఓవర్‌మూడో బంతిని వార్నర్ ఫ్లిక్‌చేసే క్రమంలో బ్యాట్ ఎడ్జ్ తాకి కీపర్‌భరత్‌చేతుల్లోపడింది. నిద్రకళ్లతోనే చూసిన లబుషేన్ వార్నర్ ఔట్ అయ్యాడని తెలియ గానే ఉలిక్కిపడి లేచాడు. మంచిగా రెస్టుతీసుకుందామనుకుంటే సిరాజ్ మొత్తం మత్తు వదిలించాడు. వార్నర్ తర్వాత క్రీజులోకి వచ్చిన లబుషేన్ నిద్రమత్తును సిరాజ్ తన బౌలింగ్‌తో పూర్తిగా వదిలించాడు. అదే ఓవర్‌లో ఐదో బంతిని సిరాజ్ బౌన్సర్ వేసాడు. లబుషేన్ ఫ్రంట్‌ఫుట్ వచ్చి షాట్ ఆడే క్రమంలో విఫలం అయ్యాడు. అంతే బంతి వేగంగావచ్చి వేలుకు బలంగాతాకింది. ఆదెబ్బకు బ్యాట్ వదిలేసి లబుషేన్ నొప్పితో విలవిల్లాడాడు. కొన్ని సెకన్లముందు ఉన్న నిద్రమత్తును సిరాజ్‌పూర్తిగా వదిలించాడని నెటిజన్లు జోకులు పేల్చారు.


# టాప్ ఎగ్జిక్యూటివ్‌ల జీతాల పెంపు

**ముంబై, జూన్ 9:** దేశంలోని టాప్ ఐటి సేవల కంపెనీల్లో పనిచేస్తున్న అనేక మంది ఉద్యోగులు జీతాల పెంపు కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో దిగ్గజ సంస్థ టిసిఎస్ కంపెనీలోని టాప్ ఎగ్జిక్యూటివ్‌ల కోసం జీతం స్కేల్ వివరాలను స్టాక్ మార్కెట్ ఫైలింగ్స్‌లో వెల్లడించింది. ఒకపక్క ఐటి కంపెనీలకు కీలకమైన అమెరికా, యూరప్ మార్కెట్లలోని ఆర్థిక పరిస్థితులు దిగజారుతున్న తరుణంలో ఈ సంవత్సరం జీతాల పెంపులు సాధారణం కంటే తక్కువగా ఉండొచ్చని పరిశ్రమ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే మరోపక్క కంపెనీలో పెద్ద స్థానాల్లో పనిచేసే ఉద్యోగులకు మాత్రం టిసిఎస్ యాజమాన్యం వేతనాలను భారీగా పెంచిందని వెల్లడైంది. ఇన్ఫోసిస్ ఇటీవల విడుదల చేసిన వార్షిక నివేదికలో ఇన్ఫోసిస్ సిఇఒ సలీల్ పారిఖ్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో తన వార్షిక వేతనాన్ని 21శాతం తగ్గించి రూ.56.4 కోట్లకు తగ్గించారు. 2022 ఆర్థిక సంవత్సరంలో సలీల్ పారిఖ్ 71 కోట్ల రూపాయల వేతనం పొందడం విశేషం. ఇటీవల టిసిఎస్ మాజీ సిఇఒ రాజేష్ గోపీనాథన్ మార్చి మధ్యలో తన రాజీనామాను ప్రకటించారు. ఆయన స్థానంలో కె కార్తివాసన్ జూన్ 1 నుంచి బాధ్యతలు చేపట్టారు. అయితే గత సిఇఒ రాజేష్ గోపీనాథన్ 2023 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.30 కోట్ల వేతనాన్ని అందుకున్నారు. ఇది అంతకు ముందు యేడాది జీతం రూ.25.76 కోట్లతో పోలిస్తే దాదాపు 13 శాతం అధికం. గోపీనాథన్ జీతం రూ.1.73 కోట్లు, అలవెన్సులు ఇతరాలు రూ.2.43 కోట్లు, కమీషన్ రూపంలో దాదాపు రూ.25 కోట్లను అందుకున్నారు. వీటన్నింటితో కలిపి వార్షిక వేతనం రూ.30 కోట్ల ప్యాకేజీని పొందారు. అలాగే టిసిఎస్‌కు ఎన్ గణపతి సుబ్రమణ్యం 2023లో రూ.24 కోట్లను జీతంగా పొందుతున్నారు. ఇది గతంలో ఆయన పొందిన వేతనం కంటే ఎక్కువ కాగా దీనిని దాదాపు 19.50 కోట్లను కమిషన్ రూపంలో అందుకుంటున్నారు. 2017లో రాజేష్ గోపీనాథన్ వేతనం కేవలం రూ.13.37కోట్లు మాత్రమే. చివరిగా ఆయన 120 శాతం అధిక వేతనాన్ని పొందారు.




## నిధుల కోసం ఎస్‌బిఐ మెగా వేట..

**న్యూఢిల్లీ, జూన్ 9:** గత యేడాదిగా రిజర్వ్ బ్యాంకు దేశంలో వడ్డీ రేట్లను పెంచడం బ్యాంకులకు కొంత మేర ఇబ్బందులను కలిగిస్తోంది. ఈ చర్య వారి వద్ద ఉండే లిక్విడిటీని దెబ్బతీసింది. ఈ క్రమంలో అనేక బ్యాంకులు తమ మూలధన అవసరాల కోసం నిధుల వేటలోపడ్డాయి. అప్రమత్తమైన దేశీయ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంకు తన అవసరాల కోసం నిధుల సమీకరణకు ప్లాన్ చేస్తోంది. ఈ క్రమంలో 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ ప్లేస్‌మెంట్ పద్ధతిలో డెట్ ఇన్‌స్ట్రుమెంట్ల జారీ ద్వారా రూ.50వేల కోట్ల వరకు నిధుల సమీకరించాలని నిర్ణయించింది. తాజాగా బ్యాంకు బోర్డ్ కూడా ఇందుకు ఆమోదం తెలిపింది. అయితే ఇవి భారత ప్రభుత్వ ఆమోదానికి లోబడి ఉంటుందని స్టాక్ ఎక్చేంజీకి అందించిన వివరాల్లో వెల్లడించింది. శుక్రవారం ఎస్‌బిఐ స్టాక్ ఎన్‌ఎస్‌ఇలో 1.69 శాతం తగ్గి రూ.578.55 వద్ద ట్రేడవుతోంది. గత నెలలో దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ రుణదాత అయిన ఎస్‌బిఐ తన విదేశీ వ్యాపార వృద్ధికి నిధులు సమకూర్చడానికి 10 బిలియన్ డాలర్ల గ్లోబల్ మీడియం నోట్ ప్రోగ్రామ్ కింద 750 మిలియన్ డాలర్లను సేకరించింది. గ్లోబల్ ఇన్వెస్టర్ల నుంచి గాంధీనగర్ లోని ఐఎన్ఎక్స్ గ్లోబల్ సెక్యూరిటీస్ మార్కెట్ (జిఎస్ఎం), జిఐఎఫ్‌టి ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (ఐఎఫ్ఎస్‌సి) వద్ద ఈ ఫండ్ సేకరించబడింది. ఆఫ్‌షోర్ వ్యాపార వృద్ధికి నిధులు సమకూర్చడానికి ఎస్‌బిఐ తన లండన్ బ్రాంచ్ ద్వారా బాండ్‌లను జారీ చేసింది. ఇది ఇండియాలోని అతిపెద్ద బ్యాంకుపై బలమైన పెట్టుబడిదారుల విశ్వాసాన్ని ప్రదర్శించింది. ఇది ఈ యేడాది చేపట్టే విదేశీ కరెన్సీ బాండ్ జారీకి బలమైన పైప్‌లైన్‌కు మార్గం సుగమం చేస్తుందని బ్యాంకు భావిస్తోంది.




## విడుదలకు రెడీ అవుతున్న మారుతి 'ఎంపివి'

**ముంబై, జూన్ 9:** రోజు రోజుకి దేశీయ మార్కెట్లో విడుదలవుతున్న కొత్త వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇటీవల జిమ్నీ ఆఫ్-రోడర్ విడుదల చేసిన మారుతి సుజుకి వచ్చే నెలలో మరో ఎంపివి విడుదల చేయడానికి సన్నద్ధమవుతోంది. మారుతి సుజుకి 2023 జులై 5న విడుదల చేయనున్న సరికొత్త ఎంపివి పేరు 'ఎంగేజ్'. ఇది ఇప్పటికే ప్రజాదరణ పొందుతున్న టయోటా ఇన్నోవా హైక్రాస్ మాదిరిగానే తప్పకుండా మంచి అమ్మకాలు పొందే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇది జులై చివరి నాటికి నెక్సా డీలర్‌షిప్‌ల ద్వారా అమ్మకానికి రానున్నట్లు తెలిసింది. మారుతి సుజుకి విడుదల చేయనున్న ఎంగేజ్ భిన్నమైన డిజైన్ కలిగి చూడగానే ఆకర్షించే విధంగా ఉంటుంది. ఈ ఎంపివి ముందు భాగంలో హనీ కూంబ్ మెష్ గ్రిల్, గ్రిల్ మధ్యలో క్రోమ్ బార్‌లు, ఇరువైపులా హెడ్‌ల్యాంప్‌లు ఉండనున్నాయి. ఫ్రంట్ బంపర్ ట్వీక్‌చేసిన విధంగా కనిపిస్తుంది. స్కిడ్ ప్లేట్ మాదిరిగా కనిపించేలా చేయడానికి ఫాక్స్ బ్రష్డ్ అల్యూమినియం ఫినిషింగ్ పొందుతుంది. కంపెనీ దీనికి సంబంధించిన చాలా వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. మారుతి సుజుకి కొత్త ఎంపివి టిఎన్‌జిఎ-సి ఆర్కిటెక్చర్ ఆధారంగా తయారవుతుంది. కావున ఇన్నోవా హైక్రాస్‌లో కనిపించే నాచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ అండ్ స్ట్రాంగ్-హైబ్రిడ్ పెట్రోల్ ఇంజిన్‌లు ఇందులో ఉండే అవకాశం ఉంటుంది. పెర్ఫామెన్స్ కూడా ఉత్తమంగా ఉంటుందని భావిస్తున్నాం.



# యూరోజోన్‌లో మాంద్యం..

## వాణిజ్యం

**యూరోజోన్, జూన్ 9:** మొన్నటి వరకు అమెరికా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను వణికించగా, ఇప్పుడు ఐరోపా వల్ల ఆందోళనలు మొదలయ్యాయి. తాజాగా యూరోపియన్ జోన్‌లోని 20 దేశాలు మాంద్యంలోకి జారుకున్నాయి. ఐరోపా ఆర్థిక వ్యవస్థ జనవరి నుంచి మార్చి మధ్యకాలంలో దాదాపు 0.1శాతం క్షీణించటం ఇప్పుడు ప్రపంచ దేశాలను కుదిపేస్తోంది. ఇదే సమయంలో అక్కడ ద్రవ్యోల్బణం కారణంగా పెరుగుతున్న ధరలతో ప్రజలు తన డబ్బు ఖర్చు చేయడాన్ని తగ్గించారని తెలుస్తోంది. ఇది రానున్న కాలంలో మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. వరుసగా రెండో త్రైమాసికంలో ఆర్థిక తిరోగమనం ఇబ్బందులను సూచిస్తోందని వారు అంటున్నారు. ప్రధానంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ప్రపంచ బ్యాంకింగ్ సంక్షోభం, భారీగా పెరిగిన ద్రవ్యోల్బణం, పెరిగిన ఇంధన వ్యయాలు వంటి అంశాలు యూరోపియన్ దేశాలకు అతిపెద్ద సవాళ్లను తెచ్చిపెట్టాయి. ఇవి వారి ఆర్థిక వ్యవస్థను భారీగా దెబ్బతీస్తున్నాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, యూరోపియన్ దేశ్శాల మాంద్యం ప్రభావం భారత్‌పై కూడా ఉండడం. యూరోజోన్‌లో డిమాండ్ తగ్గితే దేశ ఎగుమతులు కూడా తగ్గుతాయి. దీని ప్రభావం ఉపాధి కల్పనపై కూడా కనిపిస్తుంది.



యూరోపియన్ మాంద్యం వల్ల దేశంలోని కాన్పూర్ లెదర్ ఉత్పత్తులకు డిమాండ్ రెండు నెలలుగా దాదాపు 25శాతం పడిపోయింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.7వేల కోట్ల విలువైన లెదర్ ఎగుమతులు జరిగాయి. ఇదే క్రమంలో ఇంజినీరింగ్, ప్లాస్టిక్, టెక్స్‌టైల్, రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు కూడా 20శాతం మేర క్షీణించాయి. అలాగే మీరట్ నుంచి ఎగుమతయ్యే చేనేత, హస్తకళ మరియు క్రీడా వస్తువుల ఎగుమతులు 25-30శాతం మేర ప్రభావితమ య్యాయి. అలాగే సహరాన్ పూర్ చెక్క బొమ్మల వ్యాపారం 25శాతం, మొరాబాద్ హస్తకళల వ్యాపారం 30 శాతం, అగ్రా రాతి హస్తకళల వ్యాపారం 30శాతం, జార్ఖండ్ నుంచి జరిగే వస్త్ర పరిశ్రమ ఉత్పత్తుల ఎగుమతి 5-8శాతం మేర ప్రభావితం అయ్యాయి. వీటన్నింటితో పాటు ప్రధానంగా భారత ఐటి పరిశ్రమ ఎక్కువ శాతం ఎగుమతులను యూరోపియన్ మార్కెట్లకు అందిస్తుంది. ఐటి ఎగుమతుల్లో 90శాతం అమెరికా, యూరప్ దేశాలకు ఉన్నందున ఇప్పుడు అక్కడి ఆర్థిక వ్యవస్థలు దిగజారడం ఇక్కడి వారిని ఆందోళనలకు గురిచేస్తోంది. ఇప్పటికే గడ్డుకాలం ఎదుర్కొంటున్న టెక్కీలు రానున్న కాలంలో మరిన్ని ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుందని అంచనాలు చెబుతున్నాయి.

## వారాంతంలో స్టాక్ సూచీలకు నష్టాలే

**ముంబై, జూన్ 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మధ్య మార్కెట్లు లాభాలతో ప్రారంభమయ్యాయి. కానీ కాసేపటికే ఊగిసలాట ధోరణిలోకి జారుకున్నాయి. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు ఎక్కువవడంతో పూర్తిగా నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 223.01 పాయింట్లు క్షీణించి 62,625.63 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 71.15 పాయింట్లు నష్టపోయి 18,563.40 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్‌సిమెంట్స్, టాటామోటార్స్, ఎన్‌టిపిసి, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. టాటాస్టీల్, ఎస్‌బిఐ, హిందుస్థాన్‌యూనిలీవర్, ఇన్ఫోసిస్,ఐటిసి, ఏసియన్‌పెయింట్స్, టిసిఎస్, కోటాక్‌మహీంద్రాబ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు క్షీణించాయి. తమిళనాడులో కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించినట్లు గ్రీన్‌ల్యామ్ ప్రకటించింది. పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకుంటే ఇక్కడ యేటా రూ.400కోట్ల ఆదాయం సమకూరుతుందని పేర్కొంది. కంపెనీ షేరు శుక్రవారం 20శాతం పెరిగి రూ.482.45 వద్ద నిలిచింది.



## రిటర్న్ టు ఆఫీస్.. గూగుల్ వార్నింగ్

**న్యూఢిల్లీ, జూన్ 9:** వారానికి మూడు రోజులు ఆఫీసులకు వచ్చి తీరాల్సిందే అంటూ సెర్చింజన్ దిగ్గజం గూగుల్ ఉద్యోగులకు ఆదేశాలు జారీచేసిన విషయం విదితమే. అయితే ఈ ఆదేశాల పట్ల ఉద్యోగులు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఉద్యోగులు ఒక ప్రకటన విడుదల చేశారు. రాత్రికి రాత్రే ఉద్యోగుల పనితీరు వృత్తి నైపుణ్యాన్ని అవమానపరిచేలా అస్పష్టమైన అటెండెన్స్ ట్రాకింగ్ పద్ధతులకు అనుకూలంగా మారిపోవడం విచారకరం అంటూ గూగుల్ ఉద్యోగి క్రిస్ ష్మిత్ పేర్కొన్నారు. గూగుల్ మాతృ సంస్థ అల్ఫాబెట్‌కు చెందిన కొంతమంది కాంట్రాక్ట్, ప్రత్యక్ష ఉద్యోగుల తరపున ఆయన ఈ ప్రకటన జారీచేశారు. వారానికి కనీసం మూడు రోజులు ఆఫీసులో భౌతికంగా హాజరయ్యేలా మార్చిలో గూగుల్ తన హైబ్రిడ్ వర్క్ పాలసీకి అప్‌డేట్ చేసింది. తాజాగా వారానికి మూడు రోజులు ఆఫీస్‌కు రాకుంటే చర్యలు తప్పవని గూగుల్ ఇటీవల ఉద్యోగులకు హెచ్చరించింది. అంతే కాకుండా రిటన్ టూ ఆఫీస్ పాలసీకి విరుద్ధంగా వ్యవహరించే ఉద్యోగులకు పేలవమైన పెర్ఫామెన్స్ రివ్యూ ఇవ్వనున్నామని, హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను అనుసరించని ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవని అల్టిమేటం జారీ చేసింది.




**ముంబై, జూన్ 9:** రూ.2వేల నోట్లపై ఆర్‌బిఐ మరోసారి కీలక ప్రకటన చేసింది. 50 శాతం రూ.2వేల నోట్లు వెనక్కి వచ్చాయని తెలిపింది. 85శాతం డిపాజిట్ల రూపంలో, 15 శాతం క్యాష్ బదలీ రూపంలో వెనక్కి వచ్చాయని పేర్కొంది. మార్పిడికి గడువు పెంచే అవకాశాలు లేవని మరోసారి స్పష్టం చేసింది.

## 2వేల నోట్ల మార్పిడికి గడువు పెంచలేం..

కేవలం ఎన్‌ఆర్‌ఐలకు మాత్రమే వెసులుబాటు కల్పించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా రెండు వేల రూపాయల నోట్లను మార్కెట్ చలామణీ నుంచి ఉపసంహారించుకుంటున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించాక, పింక్ నోట్ డిపాజిట్లు బ్యాంకులను ముంచెత్తాయి. మార్చుకోవడానికి ఈ యేడాది సెప్టెంబరు 30వ తేదీ వరకు ఆర్‌బిఐ గడువు ఇచ్చింది. అయితే ఇటీవల గడువు పెంచే అవకాశాలు ఉన్నాయని పలు మీడియా ఛానళ్లలో వార్తలు ప్రచురితం అవుతుండడంతో ఆర్‌బిఐ స్పందించి ఎట్టి పరిస్థితుల్లో గడువు పెంచే అవకాశం లేదని తేల్చి చెప్పింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.